ఆంధ్ర సచిత్ర వారపత్రిక

5-11, డిసెంబర్, '86
రు. 2-75

సంగమేశ్వరం



కొత్త సీరియల్
ఆరోహణ
శైలకుమార్

మేకా ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: మొర్నే నిమ్యూన్షన్, గాంధీనగర్ విజయవాడ-520 003.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: ట్రస్ట్‌హౌస్ రోడ్డు నెం. 11 బంజారాహిల్స్, హైద్రాబాద్-500 034.

మొదటి సంవత్సరములోనే 50% లాభాన్ని (ప్రోరేటా బేసిస్‌లో) ఇచ్చిన కంపెనీ

డిసెంబర్ 10, 1986న 6లక్షల ఈక్విటీషేర్లు

ప్రతి ఒక్కషేరు రు.10లో భారతీయులకు మరియు ఇతరదేశములలో నివసించు

భారతీయులకు విడుదల

ఇష్యూ మేనేజర్లు

ఆంధ్రా బ్యాంకు —
మర్చంట్ బ్యాంకింగ్ డివిజన్
సెంట్రల్ ఆఫీస్ సుల్తాన్ బజార్,
హైద్రాబాద్-500 195.

కెనరాబ్యాంక్ —
మర్చంట్ బ్యాంకింగ్ బ్యూరో
సర్కిల్ ఆఫీస్ ఓల్డు M. L. A. క్వార్టర్స్
హైదరగూడా హైద్రాబాద్-500 029.

దరఖాస్తుపెట్టే సమయంలో మీరు చెల్లించవలసినది కేవలం షేరు ఒక్కింటికి రు 2-50 పై మాత్రమే మిగతాది కేటాయింపుజరిగిన తరువాత చెల్లించాలి. కనీసం దరఖాస్తు 100 షేర్లకు పెట్టవలెను

దరఖాస్తుఫారములు ఈదిగువ బ్రాంచీలలో దొరుకుతాయి.

ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలు —

సుల్తాన్ బజార్	హైద్రాబాద్	సీతమ్మసందు	రాజమండ్రి
మెయిన్ రోడ్	అమలాపురం	మెయిన్ బ్రాంచి	రామచంద్రపురం
అంబేద్కర్ చౌక్	ఆదిలాబాద్	ఆర్. పి. రోడ్	సికింద్రాబాద్
మెయిన్ బ్రాంచి	భీమవరం	మెయిన్ బ్రాంచి	శ్రీకాకుళం
మున్సిపల్ ఆఫీస్ రోడ్	చీరాల	మెయిన్ బ్రాంచి	తణుకు
క్లాక్ టవర్ దగ్గర	చిలకలూరిపేట	మెయిన్ బ్రాంచి	తెనాలి
పవర్ పేట	ఏలూరు	గాంధీరోడ్	తిరుపతి
జి. టి. రోడ్	గుంటూరు	మెయిన్ రోడ్	విశాఖపట్నం
గోపాలరావుపేట	గుడివాడ	గాంధీనగర్	విజయవాడ
తిలక్ రోడ్	కాకినాడ	ఆర్. ఆర్. స్ట్రీట్	విజయవాడ
గాంధిచౌక్	ఖమ్మం	ఏలూరురోడ్	విజయవాడ
ఆర్. టి రోడ్	మచిలీపట్నం	మెయిన్ రోడ్డు	విజయనగరం
ట్రంక్ రోడ్	నెల్లూరు	స్టేషన్ రోడ్డు	వరంగల్
గోడౌన్ రోడ్	నిజామాబాద్		
యం. జి. రోడ్	నల్గొండ		
మెయిన్ బ్రాంచి	పాలకొల్లు		

కెనరాబ్యాంక్ బ్రాంచీలు

అబిడ్ రోడ్డు	హైద్రాబాద్
వెంకటేశ్వరపురం	విజయవాడ
కొజిందు లైట్స్	మద్రాస్
సూర్యాభాగ్	వైజాగ్

వైశ్యాబ్యాంకు బ్రాంచీలు

మెయిన్ బ్రాంచి	అనంతపూర్
అమీర్ పేట	హైద్రాబాద్
మెయిన్ బ్రాంచి	కరీంనగర్
మెయిన్ బ్రాంచి	మహబూబ్ నగర్
మెయిన్ బ్రాంచి	ఒంగోలు
మెయిన్ బ్రాంచి	ప్రొద్దుటూరు
గవర్నరుపేట	విజయవాడ

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)

5-11 డిసెంబర్, 1986
శ్రీ అక్షయ నామ సం మార్గశిర శు చవితి
సంపుటము 79 : సంచిక 14


ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
కార్యనిర్వాహక (వర్కింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రూ. 2.75
పోస్టులో 6నెలల చందా	రు 78.00
పోస్టులో 12నెలల చందా	రు. 156.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి - అశ్విని
(ఫోటో కాజాస్)



కథలు

నవంబరు 7-13వ తేది సంచిక ఆంధ్ర సచిత్ర వారపత్రిక యందు ప్రచురిత మైన పోస్టాఫీస్ కథ" మమ్ము కడుపుబ్బ నవ్వించింది

పోస్టాఫీసులయందు -కథలో లాగ ఇలాంటి అనుభవాల నెన్నింటినో చవిచూశాము

-కె. వి నాగేశ్వరరావు, కె సరస్వతి, నార్సు రాజుపాలెం

* * *

రాధ ముఖచిత్రంతో వెలువడిన 7-13, నవంబర్ 1986 సంచిక శోభాయమానంగా వుంది 'పోస్టాఫీస్ కథ' చదివి నవ్వలేక చచ్చామనుకోండి అలాగే విచిత్ర యధార్థగాథలు శీర్షికన 'ఫ్లయింగ్ సాసర్స్' గురించి చాలా చక్కని విషయాలు తెలియ చేసారు

-మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

న్యూఢిల్లీ లేఖ

వారం వారం న్యూఢిల్లీ లేఖ శీర్షిక కొసం ఆంధ్ర సచిత్ర వారపత్రిక కొఱకు ఎదురు చూస్తుంటాము డా. జయదుబాషి వ్యాసపరంపరలు మమ్ములను ఉత్తేజ పరుస్తున్నాయి మన దేశము ఎక్కడ, ఏ విధంగా అన్యాయానికి గురౌతోందో, ఏ విధంగా మన సంస్కృతి పై ఒక పద్ధతి ప్రకారం దెబ్బ తీయ బడుచున్నదో ఈ వ్యాసాల వలన తెలియుచున్నది

-అల్లూరి గంగరాజు, బి కొండేపాడు

ముఖచిత్రం

14-20, నవంబర్ 1986న, సుమధుర దరహాసిని సుహాసిని ముఖచిత్రంతో విడుదలైన ఆంధ్రసచిత్ర వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది మా అబిమాన నటి ముఖచిత్రం- వేసినందుకు మీకు మా థాంక్సు

- బాసంశెట్టి లక్ష్మీకేశవనాయుడు, తాడేపల్లిగూడెం

* * *

నవంబర్ 14-20, 1986 నటి సుహాసిని ముఖచిత్రంతో వెలువడిన సచిత్ర వారపత్రిక ఎంతో ఆకర్షణీయంగా వుంది

గుడ్ల శాంతారామ్, పొందూరు

* * *

14-20 నవంబర్, '86 సంచిక అందాల నటి సుహాసిని ముఖచిత్రము చాలా బాగుంది

- టి శ్రీనివాసరావు, ఆర్ చంద్రంపాలెం

సీరియల్స్

14-20 నవంబరు 1986 నటి సుహాసిని ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక ఎంతో ఆకర్షణీయంగా వున్నది కొత్తగా ప్రారంభించిన సీరియల్ ఒకటి ఒకటి మూడు ఎంతో ఆసక్తికరముగా ఉన్నది

- గంధం నాగరాజు ఇతరులు, ఉప్పులూరు

* * *

తేజోవతిగారి కొత్త సీరియల్ 'ఒకటి ఒకటి మూడు చాలా ఆసక్తిదాయకంగా ఉంది

- పి విజయరామారావు, కోటబొమ్మాళి

* * *

నిశ్శబ్ద సంగీతం సీరియల్ ముగింపు చాల బాగుంది పావని సీరియల్ మాకు నచ్చింది

- సి కళావతి, పుంగనూరు

* * *

అందాలతార సుహాసిని ముఖచిత్రంగల నవంబరు 14-20,'86 సంచికలో పూర్తి అయిన పావని సీరియల్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నది

- టి సావిత్రి, ఓబనపల్లి

* * *

ఒకటి ఒకటి మూడు సీరియల్ మొదటిలోనే మిమ్మల్ని సస్పెన్స్‌లో ముంచింది పావని, ఒడిలో చెలి మోహనరాగం కూడా రసవత్తరంగా సాగుతున్నవి

- కట్టా భద్రాచార్యులు, ముమ్మిడివరం

వ్యాసాలు

ముఖచిత్రం సుహాసిని చూడ ముచ్చటగా వుంది పత్రికలో ప్రత్యేకంగా చెప్పుకో తగినది 'బంగారు బాలిక పి టి ఉష దైవభక్తి వ్యాసము చిన్నదైనా చదువ తగినదిగా వుంది

అఖిల భారత క్రీడాకారిణి ఉష మన రాష్ట్రానికి చెందకపోయినా ఆమె అత్యుత్తమమైన స్థానాన్ని ఆక్రమించి మన దేశ గౌరవాన్ని నిలపెట్టిన వనితామణి. ఆ గురువాయ్యూర్ స్వామి చల్లగా దీవించి పది కాలాలపాటు ఉష యింకా పైపైకి ఎదిగి భారతదేశ గౌరవ ప్రతిష్ఠతను, ఆమెను కాపాడ వలెనని కోరుకోవడం మన ధర్మంగా బావిద్దాము

ఆమెలో నెలకొన్న ఆ దైవభక్తియే ఆమె ఘనమైన విజయాలకు తార్కాణం ఆమెను దైవం నూరేళ్ళు వెందు ఆయురారోగ్యాలతో దీవించి కాపాడుగాక

- షేక్ మస్తాను, గాలిపటి ముమ్మలనేనివారిపాలెం, రేపల్లె

శీర్షికలు


'సుమధుర దరహాసిని' సుహాసిని ముఖచిత్రంతో వెలువడిన 14-20 ఆంధ్రసచిత్ర వారపత్రిక ఎంతో మనోహరంగా ఉంది దీనిలోని ధర్మపథం" చాలా బాగుంది, అలాగే "ప్రశ్నావళి శీర్షిక కూడా మంచి ఇంట్రెస్టింగ్‌గా ఉండి చదివింప జేస్తుంది

- కె వి సాయిరామారెడ్డి, పిట్టల వేమవరం

* * *

14-20 నవంబర్ 1986 సంచికలో 'కాన్సర్‌ను నయం చేయడం అతి సులభం'- విజ్ఞాన దాయకంగానే కాక, ప్రతి యొక్కరు తెలుసుకో తగ్గదిగా నున్నది ఈ వారం న్యూఢిల్లీ లేఖ - ఒక ప్రత్యేకత.

-యన్ కనకారావు, పర్లాకిమిడి □


తప్పక చూడండి!
మామా కోడలు సవాల్


లక్ష్మీపద్మావతి ఫిలిమ్స్
నిర్మాతలు: జాగర్లమూడి అనిల్‌కుమార్-జాగర్లమూడి తిరుపతిరాయుడు


కనపడకుండా పోతున్న ప్రభుత్వం!

కారల్ మార్క్స్ రాజీవ్‌గాంధీకి ఋణపడి ఉండాలి. మార్క్స్ చెప్పింది నిజమని ఆయన పదవిలోకి వచ్చిన రెండేళ్ళలోనే నిరూపించారు. చివరికి రష్యా కూడా చెయ్యలేని దానిని ఆయన చేసారు. రాజీవ్ హయాంలో ప్రభుత్వం అనేది ఎంతగా కనుమరుగైపోయిందంటే అసలు ప్రభుత్వం అన్నది ఉందేదా అన్న అనుమానం కలగటం మనకి త్వరలోనే ప్రారంభం కావచ్చు.


అసలు భారత ప్రభుత్వం అంటూ ఒకటి లేదన్న విషయాన్ని ఇప్పటికే మనం గ్రహించాము. ఇటీవల పంజాబ్ వెళ్ళి వచ్చిన వాళ్ళు అసలక్కడ పంజాబ్ ప్రభుత్వం అన్నది ఏదీ లేదని అంటున్నారు. కానీ నాలుగేళ్ళ కిందటే భింద్రన్‌వాలె, ఆయన అనుచరులు దానిని దారి మళ్ళించినప్పటి నుంచే అసలు అక్కడ ఏ ప్రభుత్వమూ లేదు, సుర్జీత్‌సింగ్ బర్నాలా వంటి వారు దారి మళ్ళించబడిన దానిలో ఉన్న ప్రయాణికులు మాత్రమే. అర్జున్‌సింగ్ కూడా అంతే. ఆయన ఆ రాష్ట్రానికి గవర్నర్‌గా ఉండి గుర్తు పట్టటానికి వీలు లేనంతగా దానిని ఆయన నాశనం చేసారు. రాజీవ్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కూడా ప్రయాణికులే. వాళ్ళు ఇవాళ ఇక్కడ ఉండి రేపు ఎగిరి పోయే పక్షుల వంటి వారు. అనేక సార్లు మంత్రివర్గంలో మార్పులకి కారణం అదే.

రాజీవ్ ప్రభుత్వం అధికార వర్గం చేత నడప బడుతూ ఉన్నది. ప్రభుత్వం అంటే అందులోని అధికారులు మాత్రమె కాదు అంతకంటె ఎక్కువ అయినటువంటిది. కొంత వరకూ మీరు పన్నులు వసూలు చెయ్యవచ్చు, ఉత్తరాల బట్వాడా సరిగా, జరిగేట్లు చూడవచ్చు. రైళ్ళు సమయానికి నడిచేలా చూడవచ్చు. కాని ఇవన్నీ ఆయా శాఖల అంతరంగిక వ్యవహారాలే కానీ మంత్రులు తలలు బాదుకోవలసినటువంటి సమస్యలు కావు. కానీ మన మంత్రులు చేస్తున్న పని అదే. ఉదాహరణకి మన మిత్రుడు విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌నే తీసుకోండి. ఆయన, లేదా ఆయన మిత్రులు జనతా పార్టీకి జయప్రకాష్ నారాయణ ఎలాంటి వారో కాంగ్రెసు (ఐ)కి ఆయన అలాంటి వారని అంటున్నారు. ఆయన చేసేది ఏమిటి? ఆయన క్రింది అధికారులు గతంలో కన్నా ఎక్కువ మొత్తంలో పన్నులు వసూలు చేసారని అందుకు తమకి బంగారు పతకం ఇవ్వాలని ఆయన అనుకుంటున్నట్లు కనిపిస్తున్నది. పన్నుల వసూలే తమ ప్రధాన కర్తవ్యం కాదన్న విషయాన్ని ఆయన గ్రహించ లేకపోతున్నారు. ఆర్థికాభివృద్ధిని పెంచటం అన్నదే ఆయన చెయ్యవలసిన అతి ముఖ్యమైన పని. ఏళ్ళ తరబడిగా అది దిగనాసిల్లిపోతూ చివరికి ఇప్పుడు నాగరిక దేశాలు తక్కువగా చూసే స్థాయికి దిగిపోయింది. ఆయన ఒక వ్యాపార సంస్థపై దాడి చేసి పది కోట్లు వసూలు చెయ్యవచ్చు. అలాగే పది వాణిజ్య సంస్థలపై దాడులు జరిపించి వంద కోట్లు వసూలు చెయ్యవచ్చు. కానీ అభివృద్ధి అంటే అది కాదు. దానిని సాధించటానికి దూరదృష్టి అవసరం. దీర్ఘకాలిక ప్రయోజనాలని దృష్టిలో ఉంచుకుని పని చేసే ముందుచూపు ఉండాలి. అంతే కానీ దాడులు, పోలీసు కోర్టులు కాదు.

అసలు వచ్చిన చిక్కు ఏమిటంటే కొన్ని రకాల పరిస్థితుల నిర్వహణకి అవసరమైన సాంకేతిక అర్హతలు కొన్నిటిపై తప్ప మరి దేని మీదా నమ్మకం



న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి


లేనటువంటి యాజమాన్య సంబంధమైనటువంటి తరానికి చెందినటువంటి వారు రాజీవ్‌గాంధీ. అలాంటి వారికి భావావేశం వంటివి ఏమీ ఉండవు. తాత్కాలికంగా పనులు జరిపించటం తప్ప అంతకన్నా ముఖ్యమైనటువంటి దృఢమైన విశ్వాసాలనేటువంటివి ఏవీ వారికి ఉండవు. భావావేశం ఉన్నటు వంటి సహచరులు ఉంటే తప్ప బలమైనటువంటిది కాకపోయినా అసలు ప్రభుత్వ మనేదాన్ని నడపటం సాధ్యం కాదు. శ్రీమతి థాచర్‌ని, లేదా అమెరికా అధ్యక్షుడు రీగన్‌ని చూడండి. వారు సిరియాకి చెందిన అసాద్, సోవియట్ రష్యాకి చెందిన గోర్బచేవ్‌ల లాగా అంత స్నేహపాత్రులు కాకపోవచ్చు. వారితో మీరు ఏకీభవించకపోవచ్చు కానీ వారిద్దరూ భావావేశంతో కూడుకున్న విశ్వాసాలు కల వారనటంలో ఎటువంటి సందేహం లేదు. థాచర్‌కి మత సంబంధమైనటువంటి విశ్వాసాలు ఉన్నాయనే చెప్పవచ్చు. వాళ్ళ వాళ్ళ దేశాలకి వారు బలమైన ప్రభుత్వాలని అందించ గలిగారు. అవి ఎంత దృఢమైనవంటే అమెరికా అధ్యక్షుడు రీగన్ తిరిగి ఎన్నికలలో పోటీ చెయ్యటానికి ప్రస్తుత చట్టాలని బట్టి అవకాశం లేదు కానీ, అలా వీలైతే తిరిగి మూడవసారి కూడా ఆయనే అధ్యక్షుడిగా ఎన్నిక అవుతారనటంలో ఎంత మాత్రం సందేహం లేదు. గతంలో ఫ్రాంక్లిన్ రూస్‌వెల్ట్ మాత్రమే అలాంటి అద్భుతాన్ని చెయ్యగలిగారు.

ఏదో ఒక రకంగా తిమ్మిని బమ్మి చేసి అధికారంలో ఉండగలగటం తప్ప అర్జున్‌సింగ్, శివశంకర్ వంటి వారు నమ్మేది ఏమిటి? అటువంటి వారిని నడిపిస్తున్నది ఏమిటి? మనకి తెలియదు కానీ ఊహించవచ్చు. అవాకులు, చవాకులు తప్ప అర్థవంతం అయిన ఒక్క ఉపన్యాసం కానీ, వ్యాసం కానీ ఈ విలువైన వ్యక్తులది ఇంత వరకూ నాకు తటస్థ పడలేదు. అయినా వీరు రాజీవ్‌గాంధీ ప్రధాన సలహాదారులు. శ్రీమతి గాంధీకి ఆర్. కె. ధావన్ వంటి వారి లాగా. అయితే శ్రీమతి గాంధీ కొలువులో పి. ఎన్. హక్సర్ వంటి వారు కూడా ఉండేవారు. అలాంటి వారి వల్ల ఆమె కొలువుకి మేధాపరమైన ఒక స్థాయి

అంటూ ఉండేది. నేను పి ఎన్. హక్సర్ అభిమానిని కాదు, ఆయన అభిప్రాయాలు నాకు నచ్చకపోవచ్చు. 1969 లో ఆయన నిర్వహించిన పాత్ర వల్ల కాంగ్రెసు చీలిపోయి ఒకప్పుడు గొప్ప పార్టీ అయిన అది నిర్దాక్షిణ్యం, అధికార దాహం కల వ్యక్తి అజమాయిషీ కిందికి వచ్చింది. అయినా ఆ రోజులలో కొన్ని భావావేశాలు అన్నవి ఒక దిశగా నడిపించేందుకు సహాయపడేవి ఇప్పుడు అలాంటి భావావేశాలు లేవు, ఒక దిశా లేదు


దేశాలనేవి నడపబడేది ఆలోచనల వల్లనే కానీ వ్యక్తుల వల్ల కాదు. సోవియట్ యూనియన్ లెనిన్ సృష్టి కాదు కమ్యూనిజం దానిని సృష్టించింది వ్యక్తిగతమైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం అనే భావావేశపు విశ్వాసాల పునాది పైనే అమెరికా సంయుక్త రాష్ట్రాల నిర్మాణం జరిగింది మన స్వతంత్ర భారత నిర్మాణ ప్రారంభ దశలో అలాంటి విశ్వాసాలే ఉండేవి కానీ నెహ్రూ హయాంలో అవి ఇగిరి పోయినట్లు అనిపిస్తుంది నెహ్రూ ఆలోచనలన్నీ పాశ్చాత్య దేశాల నుంచి ఎరువు తెచ్చినవే. పాశ్చాత్య దేశాలనే ఆయన అనుకరించే వారు. ఆయన జీవించినంత కాలం అవి ఉన్నాయి. ఆయన మరణానంతరం శ్రీమతి గాంధీ ఆదర్శాలన్న వాటిని తలక్రిందులు చేసారు వ్యక్తులని వారి విశ్వాసాలని బట్టి కాకుండా ఆమెకి వారు అందించే మద్దతుని బట్టి నిర్ణయించటం జరిగేది. లలిత్ నారాయణ్ మిశ్రా, డి పి ధార్ వంటి వారు ఆమె కొలువులో ఉన్నత స్థాయికి ఎదిగి దానిని అప్రతిష్ట పాలు చేసి కలుషితం చేసి వేసారు

బహుశ ఇది రాజీవ్‌గాంధీ తప్పు కాకపోవచ్చు ఎందుకంటే అసలు ఆయన మనస్సు అలాంటి భావావేశాలు లేదా ఆలోచనలకి దూరంగా ఉంటుంది ఒక మెకానికల్ ఇంజనీరు (తప్పిన), విమాన చోదకుడు అయిన ఆయన పెరిగిన వాతావరణం అలాంటిది. దురదృష్టవశాత్తూ ఆయన మంత్రివర్గ సహచరులు కూడా అలాంటి వారే వాళ్ళకి తుచ్ఛమైన తాత్కాలిక ప్రయోజనాలే తప్ప దూరదృష్టి లేదు ఇక్కడ కాస్త, అక్కడ కొంత డబ్బు, అర్థరహితమైన ఒప్పందాలు, సమావేశాలపై వ్యామోహం, ఉత్సవాలని నిర్వహించటం – ముఖ్యంగా విదేశాలలో – తప్ప వాళ్ళేమీ చెయ్యలేరు. అటువంటివి తాత్కాలికంగా ఆకర్షించవచ్చు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరం అలాగే ఉన్నది. కానీ అవి కొంత కాలం తర్వాత ఆకర్షణని కోల్పోతాయి. తిరిగి వాటినే మళ్ళీ మళ్ళీ చేస్తే వెగటు పుట్టిస్తాయి ఆ కుటుంబాన్ని గురించి చెప్పబడే కొన్ని ప్రచురించటానికి వీలు లేనటువంటివి. రెండేళ్ల కిందట ఇలా లేదు. ఒక సంవత్సరం కిందట కూడా ఇలా లేదు కానీ కొన్ని సందేహాలు రావటం అన్నది అప్పుడే ప్రారంభం అయింది. మార్క్స్ అనుకున్న రీతిలో వారు అనుకోకపోవచ్చు కానీ ప్రస్తుతం ప్రభుత్వంలోని వారు కూడా అసలు ప్రభుత్వం అనేది లేదనే అంటున్నారు □


కొత్త సీరియల్ ప్రారంభం
ఆరోహణ
శైలకుమార్
ఉదయం ఎనిమిది గంటలు.

గోల్డెన్ బీచి అంతా హడావుడిగా వుంది.
సౌందర్యా మూవీస్ వాళ్ళ పాట షూటింగు జరుగుతోంది అక్కడ.
తీయబోయే షాటుకు అనుగుణంగా రిఫ్లెక్టర్లు సర్దుతున్నారు.

అందరికీ కాఫీలు, సిగరెట్లు అందిస్తున్నాడు ఒకబాయ్.



ఆరోహణ

ఇసుకలో పాతిన రంగు రంగుల విశాలమైన గొడుగు క్రింద కూర్చుని కెమెరామెన్‌కు షాటు వివరిస్తున్నాడు దర్శకుడు కిరీటి వారికి ప్రక్కనే వున్న మరో గొడుగు క్రింద కూర్చుని మాట్లాడుకుంటున్నారు నాయకీ నాయకులు మాట్లాడుతూనే అద్దంలో ముఖాన్ని చూసుకుంటూ మేకప్ టచ్ అప్ చేసుకొంటోంది హీరోయిన్ అరుణ మరో ప్రక్క పాట చరణాన్ని మళ్ళీ మళ్ళీ వినిపించే 'నాగరా' సర్దుకుంటున్నాడు మరో వ్యక్తి.

చరణానికి సంబంధించిన డ్యాన్సు మూమెంటును అసిస్టెంటుతో కంపోజు చేస్తున్నాడు డ్యాన్సు డైరెక్టరు

కెమెరా ఫిక్సయింది రిఫ్లెక్టర్లు సర్దుకున్నాయి కెమెరానుంచి డ్యాన్సు డైరెక్టరుని, అతని అసిస్టెంటును చూచి షాటు సర్దుతున్నాడు కెమరామెన్.

సిగరెట్ వెలిగించుకుని కుర్చీలోంచి లేచి హీరో హీరోయిన్ల దగ్గరకి వచ్చాడు కిరీటి అతన్ని చూసి వాళ్ళూ పైకి లేచారు

"పాట విన్నారుగా" అడిగాడు కిరీటి.

"ఆఁ" అన్నారు నవ్వుతూ ఇద్దరూ

"ఒకసారి పాట వెయ్యమను" గట్టిగా చెప్పాడు కిరీటి దూరంగావున్న అసిస్టెంటును చూస్తూ, మెడలో తగిలించుకున్న విజిల్ ఊదుతూ 'నాగరా' వైపు చూసి చెయ్యి ఊపాడు అసిస్టెంటు డైరెక్టరు. పాట మొదలైంది.

"అలనై నీ పదములు ముద్దిడుకోనా

వెన్నెలనై నీ కన్నుల పున్నమికానా" శ్రావ్యంగా వినిపిస్తోంది పాట స్త్రీ గొంతుతో. చరణానికి అనుగుణంగా డ్యాన్సు చేసి చూపించారు డ్యాన్సు డైరెక్టరు అసిస్టెంటు

'అరుణా హీరో ఇక్కడ నిలబడి వుంటాడు. నీవు అక్కడి నుంచి కదలి హీరో దగ్గరకి వస్తావు. హీరో కళ్ళల్లో కళ్ళుపెట్టి అనురాగంతో చూస్తూ కౌగిలించుకుంటావు" షాటు వివరించాడు కిరీటి.

"ఓ కె" అన్నట్లు నవ్వింది అరుణ.

"నీ కన్నుల పున్నమి కానా అనేంత వరకే ఈ షాటు. తరువాత హీరో సమాధానం ట్రాలీ మీద తీద్దాం. మరి రిహార్సలు చూద్దామా" అడిగాడు కిరీటి.

డాన్సు డైరెక్టరు అతని అసిస్టెంటు వున్న స్థానాలలోకి హీరో హీరోయిన్లు వచ్చారు పాట మళ్ళీ మొదలైంది. దానికి అనుగుణంగా నాట్యం చేస్తూ వచ్చి హీరోను కౌగలించుకుంది అరుణ

"గుడ్ ఇంకోసారి ఫైనల్ మానిటర్" చెప్పాడు కిరీటి అరుణ వంక చూస్తూ

మళ్ళీ పాట మొదలైంది నటించి చూపించింది అరుణ.

"ఓ కె. టేక్ చేద్దాం" అన్నాడు కిరీటి,

గొడుగు క్రిందకు వచ్చి నిలబడి మేకప్ టచ్ అప్ చేసుకున్నారు హీరో హీరోయిన్లు. గాలికి హీరోయిన్ జుట్టు చిక్కుపడకుండా దువ్వాడు మేకప్ మాన్ సాధారణంగా షూటింగు చూడటానికి వచ్చిన వాళ్ళు అన్ని సార్లు హీరోయిన్ తల దువ్వించు కోవటాన్ని చూసి వాళ్ళకు గర్వం అనుకుంటారు. కాని అలా దువ్వక పోతే చిత్రీకరణలో ఇబ్బంది అవుతుందని వాళ్ళకు తెలీదు

"టేక్" అరిచాడు కిరీటి.

రిఫ్లెక్టర్లు ఎండను హీరో హీరోయిన్ల మొహాలకు కొడుతున్నాయి

"స్టార్ట్" కిరీటి

"రన్నింగ్" కెమెరా ఆన్ చేస్తూ అన్నాడు కెమెరామెన్

'క్లాపిన్"

క్లాప్ బోర్డు కెమెరా ముందుకు వచ్చి వెళ్ళిపోయింది

"యాక్షన్" అరిచాడు కిరీటి.

పాటకు అనుగుణంగా అరుణ డ్యాన్సు చేస్తూ వచ్చి హీరోను కౌగిలించుకుంది

"కట్' అన్నాడు కిరీటి

రిలాక్స్‌డ్‌గా వచ్చి కూర్చున్నారు హీరో హీరోయిన్లు

హీరో సమాధానపు పాట చరణం 'నాగరా' నుండి విని పిస్తోంది

'వెన్నెల అలపై కన్నుల నెలపై

కదలి అంత కోరికతో కలిసిపో"

"దీన్ని ట్రాలీమీద తీద్దాం. మీ ఇద్దరూ అలాగే కౌగిలిలో వుంటారు నీ గడ్డం పట్టి ముఖాన్ని పైకెత్తి దగ్గరకు తీసుకుంటూ హీరో పాడతాడు ట్రాలీ మీద మీ ఇద్దరూ వుండటం వల్ల సముద్రంపై తేలుతున్నట్లు వస్తుంది షాటు చాలా బావుంటుంది" వివరిస్తూ చెప్పాడు కిరీటి

ట్రాలీ కోసం అలల దగ్గరగా ఇసుకలో పట్టాలు వేసి దానిపై ట్రాలీ నుంచి సర్దుతున్నారు బాయ్స్

"ఈ పాటతో మన షూటింగ్ పార్టు అయిపోతుంది. ఇక డబ్బింగు ఎడిటింగు, రీరికార్డింగు అయి పోతే మనం అనుకున్న డేటుకే రిలీజు చెయ్యొచ్చు' అన్నాడు కిరీటి ప్రక్కన కూర్చుని వున్న నిర్మాతతో

"అమా సార్ మీరు వర్క్‌లో రొంబ స్పీడు' అన్నాడు తెలుగు సినిమా తీస్తున్న తమిళ నిర్మాత.

అంతలో అక్కడికి ఒక కారు వచ్చి ఆగింది కారు లోంచి నవ్వుతూ దిగాడు చక్రవర్తి. తెల్లని పైజామా, లాల్చీ, కాళ్ళకు ఆకు చెప్పులు, చక్కగా దువ్విన వంకీల జుత్తు, విశాలమైన నుదురు, కొన దేలిన ముక్కు చూడగానే అందగాడనిపిస్తాడు ఎవరికైనా చక్రవర్తి.

"రండి కవిగారూ మీ పాటే తీస్తున్నాం" అంటూ కుర్చీలోంచి లేచాడు కిరీటి కిరీటి ప్రక్కనే వచ్చి కూర్చుని సిగరెట్ వెలిగించాడు చక్రవర్తి.

"నమస్తే" అంది ఒయ్యారమంతా ఒలుక బోస్తూ వాలు చూపు చూస్తూ అరుణ.

"నమస్తే ఎలా వుంది ఫీల్డు" అడిగాడు చక్రవర్తి.

"మీకు తెలీని దేముంది" అంటూ అతనికి దగ్గరగా కూర్చుంది అరుణ. సినీ సాహిత్య ప్రపంచంలో నిరంకుశ చక్రవర్తిగా దాదాపు ఏడు సంవత్సరాల నుంచి వెలిగిపోతున్న చక్రవర్తి మాటకు ఆ రంగంలో ఎంత విలువ వుందో అరుణకు బాగా తెలుసు ఎందరో అతని పాత్రల ద్వారా తారాపథానికి వెళ్ళారు క్రొత్తగా ఈ సినిమాలో హీరోయిన్ అయిన అరుణ అతని దయకు ప్రాకులాడు తోంది

నాగరా మీద పాట వినిపించింది షాటుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి.

"ఫిల్టర్‌తో ఎండలో తీసి వెన్నెల్లా చూపించి జనాన్ని మోసం చేస్తున్నారయ్యా మీరు" నవ్వుతూ కిరీటితో అన్నాడు చక్రవర్తి

"సినిమా అంటే అంతేగదండీ"

"షాట్ రడీ సార్" అంటూ వచ్చాడు అసిస్టెంటు డైరెక్టరు

"వస్తున్నా" లేచాడు కిరీటి

షాటు తీయటం పూర్తయింది

తరువాత షాటుకు లొకేషన్ కాస్త దూరంగా వున్న సరుగుడు చెట్ల మధ్య కావటంతో సామానంతా అక్కడికి మారుస్తున్నారు.

కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ వచ్చి చక్రవర్తి ప్రక్కన కూర్చున్నాడు

రాష్ట్రావతరణ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలుగు విశ్వ విద్యాలయం తరఫున ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రముఖ చిత్రకారుడు శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మను సత్కరిస్తున్న దృశ్యం



ఆరోహణ

కిరీట వారొతొ ఎద్దో మాట్లాడుతూ నతలొ నిలబడింది అరుణ

కిరీటి అని పేరు పెట్టుకున్నందుకు అటు తమిళ ఇటు తెలుగు సినిమాలు రెండూ డైరక్టు చేస్తున్నావయ్యా సవ్య సాచిలా అన్నాడు చక్రవర్తి

సినిమా పరిబాషలో చెప్పాలంటే నా టైము బావుందండీ అంతే అన్నాడు కిరీటి బరువుగా నిజాన్ని గ్రహించిన వాడిలా

అదేమిటి కిరీటీ దీని వెనుక నీ కృషి పట్టుదల మాకంతా తెలీవా వాటి వల్లే నువ్విరాళ టాప్‌లో వున్నావు

నా కంటే ఎక్కువ కృషి చేస్తున్న వాళ్ళెందరో పాండీ బజార్లో వున్నారండీ ఇది నా టైము అంతే మీకు తెలీని దేముంది సీరియస్‌గా అన్నాడు కిరీటి అతని మాటల్లోని నిజాయితి చక్రవర్తి హృదయాన్ని తాకింది అందుకే అందరికన్నా ఎక్కువగా కిరీటిని అభిమానిస్తాడు చక్రవర్తి చక్రవర్తి లోని నిష్కాపట్యం కిరీటికీ తెలుసు

ఔను కవిగారూ మీరింకా ఇక్కడే వున్నారేమిటి తిరుపతి వెళ్ళకుండా అడిగాడు ఏదో గుర్తొచ్చి కిరీటి

వెళ్ళాలి కిరీటీ ఉదయమే వెళ్దామనుకున్నాను కానీ వినోదా వాళ్ళ మ్యూజిక్ సిట్టింగుకు వెళ్ళాల్సి వచ్చింది ఇప్పుడు అపని మీదే నీ దగ్గరకు వచ్చాను

చెప్పండి

ఏం లేదు కిరీటీ నా కారు రిపేరులో వుంది తిరుపతి వెళ్ళటానికి నీకారు కావాలి బిడియంగా అడిగాడు కిరీటి

చంపారు కవిగారూ ఇంతేనా దీని కోసం మీరు స్వయంగా రావాలా ఫోన్ చేస్తే పంపే వాడిని కదా అని డ్రైవరును పిలిచి విషయం చెప్పాడు కిరీటి

మరో సిగరెట్ వెలిగించి గుండెల నిండా పీల్చాడు చక్రవర్తి హీరో, అరుణ కూడ వాళ్ళ దగ్గరకు వచ్చి కూర్చున్నారు

కవిగారూ ఓ చిన్న సందేహం మీరేమీ అనుకోనంటే ఎలా అడగాలో తెలీక అన్నాడు కిరీటి

ఏమిటీ అన్నాడు నవ్వుతూ చక్రవర్తి

ఎందరో పెద్దలు ఎన్నో సార్లు సన్మానాలు చేస్తానన్నా అంగికరించని మీరు దీనికి ఎందుకు అంగికరించారు

ఒక్క క్షణం కిరీటి మొహం లోకి చూశాడు చక్రవర్తి

సన్మానాని కన్నా ముఖ్యం ఆవూరు వెళ్ళటం కిరీటీ నా యౌవనం కవిత్వం రూపు దిద్దు కొన్నాయక్కడ

కష్టాలు కన్నీళ్ళు ఆకలి ఆశలు అవమానాలు ఎన్నో చూశానక్కడ-ఆ ఆకాశపు నీలిమకూ నాకూ ఏదో విడదీయలేని అనుబంధం వుంది కవిత్వాన్ని జీవితాన్ని నేను నేర్చు కోవటం ప్రారంభించింది అక్కడే చెప్పాడు చక్రవర్తి తదేకంగా సముద్రాన్ని చూస్తూ ఏదో స్వప్నం నుంచి మాట్లాడుతున్నట్లు

మీది తిరుపతా కవిగారూ అడిగింది అరుణ

ఔనన్నట్లు తల ఊపాడు చక్రవర్తి

మీరు ఒప్పు కోవటం లేదు గాని లేకపోతే మీ సన్మానానికి మొత్తం చిత్ర పరిశ్రమే కదలి వచ్చి వుండేది

వద్దు కిరీటీ ఇది పూర్తిగా నా వ్యక్తి గతమైంది ఒంటరి గానే వెళ్ళనీ నన్ను' అన్నాడు అదే భావావేశంతో చక్రవర్తి

ఊటీ ఔట్ డోరు నుంచి మానస ఫోన్ చేసి అడిగింది మీ సన్మానం గురించి ఒరగా చక్రవర్తిని గమనిస్తూ చెప్పాడు కిరీటి

ఎందుకూ నవ్వాడు చక్రవర్తి

సమాధానం చెప్ప లేదు కిరీటి

మరి నేను బయలు దేర్నా సిగరెట్ పారేసి, టైము చూసుకుని అన్నాడు చక్రవర్తి పైకి లేస్తూ

అలాగే మళ్ళీ ఎప్పుడు వస్తారు

బహుశ రేపు సాయంత్రానికి

కిరీటి కార్లో కూర్చున్నాడు చక్రవర్తి కారు దాకా వచ్చి చక్రవర్తిని సాగనంపాడు కిరీటి అరుణ హీరో కారు బయలు దేరింది

*   *   *   *   *

ఎనభై మీటర్ల వేగంతో పరుగెత్తుతోంది ఎంబాసిడర్ కారు తిరుపతి వైపుగా వెనక సీటులో అలసటగా కళ్ళు మూసుకుని వెనక్కి వాలి కూర్చున్నాడు చక్రవర్తి అతని ఎడమ చేయి వేళ్ళ మధ్య సిగరెట్ దానంత అదే కాలుతోంది అతని మనసును ఏవేవో స్మృతులు చుట్టు ముట్టి అల్లకల్లోలం చేస్తున్నాయి చదువు కోవటం కోసం ఇంటి నుంచి పారిపోయి వచ్చిన రోజు ఆకలితో అలసటతో ఓ సత్రం అరుగు మీద ముడుచుకుని పడుకున్న రోజు గుర్తొచ్చాయి చక్రవర్తికి

సిగరెట్ పూర్తిగా కాలి పోవటంతో చేతి వేళ్ళు చుర్రుమన్నాయి సిగరెట్ పారేశాడు అప్రయత్నంగా అతని కళ్ళు ఆర్ద్రమయ్యాయి వెంటనే నవ్వు వచ్చింది తిరుపతి కొత్త వీదిలో గుమాస్తాగా గడిపిన అప్పటి చక్రవర్తికి ఇప్పటి చక్రవర్తికి ఎంత తేడా' అనుకున్నాడు మనసులో

కారు స్లో అవటం హారను అదే పనిగా మ్రోగటంతో గతం మత్తు వదలి కళ్ళు తెరిచాడు చక్రవర్తి రేణిగుంట చెక్ పోస్టు దగ్గర ఆగివుంది కారు ఎదురుగా రోడ్డుకు అడ్డంగా లారీ వుండటంతో హారను కొడుతున్నాడు

కనిపిస్తున్న హోటళ్ళు బస్టాండు చూసి తిరుపతి చాలా మారిపోయింది అనుకున్నాడు

కారు నేరుగా బీమాస్ డీలక్స్ హోటలులోకి వచ్చి ఆగింది దిగి రిసెప్షను దగ్గరికి వచ్చాడు అతని కోసమే ఎదురు చూస్తున్న ముగ్గురు అమ్మాయిలు నమస్కారమండీ అంటూ ఎదురొచ్చారు ప్రతినమస్కారం చేశాడు

ఉదయమే వస్తారనుకున్నాం అంది వారిలో ఒక అమ్మాయి

వీలు కాలేదండి నవ్వుతూ వారి వంక చూశాడు చక్రవర్తి యౌవనం పొంగులు వారుతూ వింత అందం తొణికిస లాడుతోంది వారిలో

చక్రవర్తిని రూము దగ్గరికి తీసుకు వచ్చారు వాళ్ళు ఏవేవో ప్రశ్నలు వేస్తూ ఓపిగ్గా సమాదానం చెప్పాడు అన్నిటికీ చక్రవర్తి

మీరంతా మహిళా మండలి కార్యకర్తలేనా అడిగాడు


ఔనండీ అన్నారు

మీరు రెస్ట్ తీసుకోండి మేము సాయంత్రం వచ్చి ఆడిటోరియంకు తీసుకు వెళతాం అన్నారు వాళ్ళు లేస్తూ

అలాగే అన్నాడు చక్రవర్తి

సరిగ్గా సాయంత్రం అయిదు గంటలకు వచ్చారు వాళ్ళు ముగ్గురూ అప్పటికే స్నానం చేసి లాల్చీ పైజామాలు వేసుకుని వారి కోసం ఎదురు చూస్తూ

గడుసులోకం —బాబు



అప్పుడే రేణిగుంట వచ్చామా రాముడూ

'ఔను సార్

టైము చూస్తుకున్నాడు చక్రవర్తి మూడయింది

రాముడూ ఇక్కడ నుంచి చాలా నెమ్మదిగా వెళ్ళు

అలాగే అన్నాడు చక్రవర్తి ఎందుకలా చెప్పాడో అర్థం కాక పోయినా.

సినిమా హాలు దాటింది కారు శ్రీనివాస జూనియర్ కాలేజి బోర్డు కనిపించింది చక్రవర్తికి కాలేజీ కూడా పెట్టారన్న మాట అనుకున్నాడు సినిమా హాలే కట్టినపుడు కాలేజి మాత్రం రాదా? తనను తానే సమర్థించుకుని నవ్వుకున్నాడు

ఊర్లోకి ప్రవేశించింది కారు నెమ్మదిగా ఒక్కొక్క ఇల్లూ దాటి పోతోంది ఆత్రుతగా చూస్తూ వస్తున్నాడు చక్రవర్తి దాదాపు పది సంవత్సరాల తర్వాత మొదటి సారిగా ఆ ప్రాంతంలో అడుగు పెడుతున్నాడు చక్రవర్తి

రైలు గేటు కోచ్ ఫ్యాక్టరీ, ఇండస్ట్రియల్ ఎస్టేటు కాటన్ మిల్లు ఒక్కొక్కటే దాటి పోతోంది కారు తిరుపతి ముందున్న ఓవర్ బ్రిడ్జి ఎక్కుతోంది

చూడండి సార్ ఈ మధ్యే కట్టిన ఈ ఓవర్ బ్రిడ్జి అప్పుడే ఎంత పాడైందో అన్నాడు డ్రైవరు

మన ఇంజనీర్ల గొప్పతనం అని సిగరెట్ వెలిగించుకున్నాడు వరుసగా కూర్చున్నాడు చక్రవర్తి తెల్లని బట్టల్లో ఎర్రగా మెరిసిపోతున్న అతడిని రెప్ప వాల్చకుండా చూశారు ఆ ముగ్గురూ క్షణం సేపు ఆ కళ్ళల్లో ఏదో అబినందన

అందరూ మన కోసం ఎదురు చూస్తున్నారు వెళదామా అడిగారు వాళ్ళు చక్రవర్తిని

బయలు దేరాడు చక్రవర్తి

యూనివర్సిటీ లోని ఆడిటోరియానికి చేరుకున్నారు అందరూ అప్పటికే జనంతో కిటకిట లాడుతోంది ఆ ఆడిటోరియం చక్రవర్తి కారు దిగగానే అందరూ అతడిని చుట్టు ముట్టారు వాళ్ళను అదుపు చేస్తూ చక్రవర్తిని స్టేజి మీదకు తీసుకు వచ్చారు కార్యకర్తలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరుగుతోంది ఆ సన్మాన సభ

పూల మాలలు ఒక్కొక్కటీ వచ్చి చక్రవర్తి మెడలో పడుతున్నాయి పూలలో పూర్తిగా మునిగి పోయాడు చక్రవర్తి పూల బరువు మోయలేని స్థితికి వచ్చింది అతని శరీరం ఓ కవి మీద అంతటి ఆదరణ చూపిస్తున్న ఆ అశేష జన వాహినిని చూసి చెమ్మగిల్లాయి చక్రవర్తి కళ్ళు

సభ ప్రారంబమైంది కల కలం సద్దు మణిగింది చక్రవర్తిని శాలువతో సన్మానించాడు కలెక్టరు సన్మాన పత్రం చదివింది ఓ మహిళా కార్యకర్త

మహిళా మండలి సెక్రటరి లేచి మైకు ముందుకు వచ్చింది

ఆరోహణ

ఈ మహాకవికి కనకాభి షేకం కూడ తక్కువే అవుతుంది కొండంత దేవుడికి కొండంత పత్రి ఇవ్వలేం కదా అన్నట్లు ఏదో మాశక్తి కొద్దీ ఈ పుష్పాభిషేకం అంది

మరుక్షణం స్టేజి పై భాగం నుంచి చక్రవర్తి మీదికి పూలు వర్షంలా కురిశాయి ఉలిక్కి పడ్డాడు చక్రవర్తి పులకించి పోయింది అతని శరీరం స్టేజి అంతా పూలతో నిండి పోయింది ఎన్నో కెమేరాలు క్లిక్ మన్నాయి

సినిమారంగంలో నే కాకుండా ఇటు సాహిత్య రంగంలో కూడా ఎంతో కీర్తి సంపాదించారు శ్రీ చక్రవర్తి గారు ముఖ్యంగా కలం పట్టి స్త్రీ స్వేచ్ఛకోసం పోరాడిన వ్యక్తి కవి ఆయన అంటూ చెప్పకు పోసాగింది ఆమె

చక్రవర్తి ఇదేమి పట్టించు కోవటం లేదు ప్రేక్షకులలో అతని కళ్ళు ఎవరినో ఆత్రంగా ఆశగా వెతుకుతున్నాయి

మహిళా మండలి ప్రెసిడెంటు రాదారాణి ఉపన్యసించటం ప్రారంభించింది

ఎందరో పెద్దలు సన్మానం చేస్తానన్నా అంగీకరించని వారు మన ఈ చిన్న సన్మానానికి అంగీకరించటం మన అదృష్టం

ఇంతలో ఆడిటోరియం బయట పెద్ద కలకలం ప్రారంభమైంది అందరి దృష్టి గేటు వైపు మరలింది

పోలీసుల సహాయంతో స్టేజి వైపు నడచి వస్తోంది మానస ఆరు కోట్ల ఆంధ్ర ప్రజల్ని తన నటనతోను అందంతోను మంత్ర ముగ్ధుల్ని చేసి ఎందరో యువకుల హృదయ రాణిగా వెలిగి పోతున్న మానస జీవితంలో ఒక్కసారి ఆమెను చూస్తే చాలు అని ఎందరో కలలు కంటున్న మానస వెండి తెర నాయికగా ప్రజల్ని ఉర్రూత లూపి అందరికన్నా ఉన్నత స్థానంలో వున్న మానస కంటి విరుపుతో వంటి మెరుపుతో ఎందరినో విరహంలో పడవేసే అందం ఆకారమైన మానస

ఆకుపచ్చని పట్టు చీరలో దేదీప్య మానంగా వెలిగి పోతూ స్టేజి దగ్గరికి వచ్చింది మానస ఆమె వెనుక గులాబీలతో తయారు చేసిన నిలువెత్తు పూలమాలను ఇద్దరు మోసుకొస్తున్నారు ఎన్నో కెమేరాలు మళ్ళీ క్లిక్కు మన్నాయి ఊపిరి బిగ బట్టి చూస్తున్నారు ప్రేక్షకులందరూ

గులాబి మాలను చక్రవర్తి మెడలో వేసి అతనికి పాదాభి వందనం చేసింది మానస జనం చప్పట్లతో ఆడిటోరియం దద్దరిల్లి పోయింది

చక్రవర్తి ప్రక్కన వచ్చి కూర్చుంది మానస చక్రవర్తి ముఖం ఆనందంతోను కోపంతోను ఎర్రబడింది

మానస మాట్లాడాలని ప్రేక్షకు లందరూ పట్టు బట్టారు మైకు ముందుకు రాక తప్పలేదు మానసకు

ఈ మహాకవిని గురించి మాట్లాడ గలిగేంత శక్తి నాకు లేదు మీలాగే నేనూ ఆయన అభిమానిని ఈ మహా వ్యక్తికి జరిగే సన్మానాన్ని కళ్ళారా చూడాలని ఆయన ఆహ్వానించక పోయినా ఎంతో దూరం నుంచి వచ్చాను కాని ఒక్క మాట ఆయన గురించి ఎవరు ఎంత చెప్పినా ఇంకా చెప్ప వలసింది ఎంతో మిగిలే వుంటుంది అని సభకు నమస్కారం చేసి వచ్చి కూర్చుంది మానస

మళ్ళీ తన ఉపన్యాసాన్ని ప్రారంభించింది రాదా రాణి

ఎందుకొచ్చావు మెల్లగా కోపంగా అడిగాడు చక్రవర్తి

రావాలనిపించింది నవ్వుతూ అంది మానస అతడికే వినిపించేంత మెల్లగా

అసలెలా వచ్చావని

ప్రొడ్యూసరు కారులో

షూటింగు అయిపోయిందా కుతూహలంగా అడిగాడు

లేదు రెండు రోజులు క్యాన్సల్ చేయించాను నిర్లక్ష్యంగా అంది మానస

నిర్మాత కెంత నష్టమో ఆలోచించావా బాధగా అన్నాడు

నీ సన్మానం ముందు ఆ నష్టం ఎంత అంది అదే నిర్లక్ష్యంతో

ఎందుకలా బాధపెడతావు నిర్మాతలను

వాళ్ళు మొదట్లో నన్ను పెట్టిన బాధల్ని ఎలా మరచి పోతాను కసిగా అంది మానస

మొండి దానివి అన్నాడు పళ్ళు బిగబట్టి చక్రవర్తి

ఔను కవీ అంటూ నవ్వింది అతను మరింత ఉక్రోషపడేలా

రాదారాణి ఉపన్యాసం అయిపోయింది కలెక్టరు మాట్లాడటం ప్రారంభించాడు

ఆర్తిగా ఆవేదనగా ప్రేక్షకుల నందరినీ కలయ చూస్తున్నాడు చక్రవర్తి అతను ఎదురు చూస్తున్న వ్యక్తి కనిపించటం లేదు తను ఎదురు చూస్తున్న వ్యక్తి ఈ సభకు రాలేదా లేక వచ్చి ఈ జనం మధ్య తనకు కనిపించటం లేదా అనుకున్నాడు తనలో చక్రవర్తి

మరింత పరిశీలనగా వెతక సాగాయి అతని కళ్ళు. వెతుకుతున్న మనిషి కనిపించ నందుకు నిరాశ పెరుగుతోంది చక్రవర్తి కళ్ళల్లో

ఎవర్ని వెతుకు తున్నావు అడిగింది మానస

వెతుకు తున్నానా నీ కెలా తెలుసు

నీ కళ్ళ భాష నాకు తెలుసు కవీ అంది లాలనగా

కాసేపు మౌనంగా వుండి పోయాడు చక్రవర్తి

ఈ రాత్రి ఇక్కడ వుంటావా అడిగాడు మానసని

ఉండ మంటావా కొంటెగా అడిగింది మానస కరిగి పోయింది అతని మనసు

వద్దు అన్నాడు అతనికి తెలుసు తాను వుండమంటే ఎన్ని పనులున్నా ఆమె వుండి పోతుందని

సభ పూర్తయిందాకా నువ్విక్కడే వుంటే జనం నిన్నొక పట్టాన వదలరు అందుకే లేచి వెనక వైపు గ్రీన్‌రూములో నుంచి బయటికెళ్ళి కారెక్కు చెప్పాడు చక్రవర్తి

తన మీద అతనికి ఉన్న శ్రద్ధకు అభిమానానికి కరిగి పోయింది మానస సభ పూర్తి కాక ముందే అతను చెప్పినట్లు లేచి వెళ్ళి పోయింది

సభ పూర్తయింది నిరాశగా లేచాడు చక్రవర్తి తాను వెతుకుతున్న మనిషి కనిపించక పోవటంతో

జనం వెళ్ళి పోతున్నారు మహిళా మండలి వాళ్ళతో మాట్లాడి వాళ్ళందరు భోజనానికి పిలిచినా వద్దని బయట కారు దగ్గరికి వచ్చాడు

నిరాశగా కారెక్కబోతూ వున్న సమయంలో వినిపించింది చక్రవర్తి అన్న తియ్యని ఎలుపు మెరుపు వేగంతో వెనక్కి తిరిగాడు చక్రవర్తి

మసక మసక కాంతిలో ఎదురుగా నిలుచుని వుంది నీలిమ అతని హృదయం ఆగి మళ్ళీ చలనం ప్రారంభించింది ఆనందం ఉద్రేకం ఉద్వేగం చుట్టు ముట్టాయి అతని మనసుని జీవం వచ్చిన కళ్ళల్లో అతనికి తెలియకుండానే రెండు కన్నీటి చుక్కలు రాలాయి ఆఖరి శ్వాస అనంతంలో కలసి పోతున్న క్షణంలో ఎవరో మళ్ళీ ప్రాణం పోసినంత అనుభూతి పొందాడు

ఎదురుగా వున్న నీలిమను అలాగే చూస్తూ వుండి పోయాడు చక్రవర్తి చాలాసేపు ఎన్నో భావాలు మనసులో మెదులుతున్నా ఏమి మాట్లాడ లేక పోతున్నాడు అద్భుత దృశ్యాన్ని చూసి ఆశ్చర్యంలో మూగ బోయిన మనిషిలా అయిపోయాడు చక్రవర్తి

బావున్నావా అతనికి దగ్గరగా వచ్చి అడిగింది నీలిమ ఎంతో లాలన ఆకంఠంలో

ఆఁ అన్నాడు తేరుకుని చక్రవర్తి ఆనందం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది అతని ముఖంలో

ఇంటికెళదాం పద కదిలింది నీలిమ ఇద్దరూ నీలిమ కారెక్కారు

తను వుండాలో వెళ్ళాలో అర్థం కాక కారు దగ్గరకు వచ్చాడు డ్రైవరు సార్ అంటూ

రాముడూ నువ్వు హోటలు కెళ్ళిపో అన్నాడు చక్రవర్తి రాముడ్ని చూసి

గేరు వేసి యాక్సిలేటరు నొక్కింది నీలిమ కారు కదిలింది కుదుపుతో

బాలాజీ కాలనీ దాటి సంస్కృత విద్యా పీఠం ఆవరణ లోనికి ప్రవేశించింది కారు చుట్టూ చీకటి నిర్మానుష్య మైన రోడ్డు చల్లని గాలి కిటికీలో నుంచి

నన్ను చూడాలని ఎంచ లేదా చక్రవర్తి ఆర్ద్రంగా అడిగింది

ఇక్కడికి వచ్చినప్పటి నుంచి నిన్ను చూడాలని ఎంత తహ తహ లాడి పోయానో నీ కోసం వెతికి ఈ కళ్ళు ఎంత అలసి పోయాయో తెలుసా ఇక నువ్వు కనపించవేమో అని ఎంత నిరాశ పడ్డానో చక్రవర్తి కంఠం గాద్గదమైంది

తిరుపతిలో అడుగు పెట్టిన మరుక్షణం నువ్వు మా ఇంటికే వస్తావను కున్నాను అంది నిష్ఠూరం ధ్వనించే కంఠంతో నీలిమ

రావద్దని శాసించావుగా వెంటనే అన్నాడు చక్రవర్తి

కీచుమని శబ్దం చేస్తూ ఆగింది కారు ఆ ధ్వనికి చెట్లలోని పక్షులు పైకెగిరాయి తల తిప్పి చక్రవర్తి మొహం లోకి సూటిగా చూసింది నీలిమ మరుక్షణం ఆమె కళ్ళు జల జలా వర్షించాయి

ఆమెను అలాగే దగ్గరకు తీసుకుని హృదయానికి హత్తుకోవాలని లాలించాలని ఓదార్చాలని అనిపించింది చక్రవర్తికి కఠినంగా హృదయంలో నొక్కి పట్టాడా భావనని

నీలిమ తేరుకుని కళ్ళు తుడుచుకుంది కారు ముందుకు కదిలింది వెలుగు చీకట్లలో నీలిమ ముఖాన్ని చూస్తూ వుండి పోయాడు చక్రవర్తి

ఈ పదేళ్ళలో నేనెప్పుడైనా గుర్తొచ్చానా అడిగింది సూటిగా రోడ్డు వంక చూస్తూ ఆ ప్రశ్నకు సమాధానం ఆమెకు తెలుసు

కాని అతని నోటి నుండి వినాలన్న ఆశ తపన

మరచి పోతే కదా గుర్తు రావటానికి అయినా నీలూ అంత తేలిగ్గా మరచి పోగలిగేదా మన గతం బరువుగా శ్వాస వదులుతూ అన్నాడు చక్రవర్తి

ఆమె హృదయంలో లీలగా ఏదో గర్వం

సిగరెట్టు వెలిగించు కున్నాడు చక్రవర్తి అగ్గి పుల్ల వెలుగులో ఒక్క క్షణం ఒకరినొకరు చూసుకున్నారు

సిగరెట్లు బాగా కాలుస్తున్నావు కదూ అడిగింది

ఊఁ

కపిల తీర్థం దాటి నీలిమ ఇంటి ఆవరణలోకి ప్రవేశించింది కారు ఇద్దరూ దిగారు పని మనిషితో వరండాలో కుర్చీలు వేయించింది నీలిమ మసక మసక వెన్నెల పడుతోంది వరండాలో

అదే ఇల్లు అదే వరండా అవే పరిసరాలు ఎన్నాళ్ళకి ఎన్నేళ్ళకి చూస్తున్నాను అనుకున్నాడు

ఎదురెదురుగా కూర్చున్నారు ఇద్దరూ ఇద్దరి మీద పడుతున్న మసక మసక వెన్నెల ఉండి ఉండి వీస్తున్న గాలి

ఎలా వుంది జీవితం అడిగింది నీలిమ

అలాగే ఒంటరిగానే అన్నాడు నెమ్మదిగా

అతని కళ్ళల్లోకి సూటిగా చూస తల దించుకుంది నీలిమ

భార్యా పిల్లల మధ్య కూడా ఒంటరితనం అనుభవిస్తున్నావా

'భార్య లేనపుడు పిల్లలెక్కడ నుంచి వస్తారు' విషాదంగా నవ్వుతూ అన్నాడు చక్రవర్తి

పెళ్ళి చేసుకోలేదా

తల అడ్డంగా ఊపాడు లేదన్నట్లు

ఎందుకని

సూటిగా నీలిమ కళ్ళల్లోకి చూశాడు చక్రవర్తి

'పెళ్ళంటే ఇద్దరు వ్యక్తుల మధ్య ప్రగాఢమైన స్నేహమని రెండు హృదయాలు ఒకే మార్గంలో ప్రయాణించటమని ఒక నాడు నువ్వు అన్నావు గుర్తుందా నేను కోరుకున్న స్త్రీ నాకా స్నేహాన్ని ఇవ్వలేదు

ఇన్నాళ్ళూ ఏ స్త్రీ కూడ నీకు దగ్గర కాలేదా చక్రవర్తి చాలా నెమ్మదిగా ప్రశ్నించింది

శారీరకంగా తప్ప హృదయాన్ని స్పృశించలేదు ఎవ్వరూ

మానసికంగా కూడానా ఆమె కంఠంలో కొద్దిగా ఈర్ష్య

మనస్ఫూర్తిగా నవ్వాడు చక్రవర్తి చిన్న పిల్లను చూసి నవ్వినట్లు

అతడినే చూస్తూ వుండి పోయింది నీలిమ. ఇద్దరి మధ్యా మౌనం కదులుతున్న కలలాంటి గతం పదేళ్ళ వెనక్కి పరుగెత్తిన మనస్సు, గడచి పోయిన వస్తీ కన్నుల ముందు కదిలాయి

(ఇంకా ఉంది)

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

ఆరిపోతూ

పని ముగించుకుని భర్త రాకకెదురు చూస్తూ కూచున్న విజయ "అమ్మా. అన్న పిలుపుకు ఉలికిపడింది ఎవరు పిలుస్తున్నారు "నేనేనమ్మా నీ కడుపులో వుండి నీకక్కర్లేని ఆడపిల్లను.." విజయ ఆశ్చర్యంగా కడుపువైపు చూచింది.

"అవును నేనేనమ్మా నాన్నా నీవూ అనుకుంటున్న మాటలన్నీ వింటున్నాను నన్ను తొలగించుకోవటానికి మీరు చేసే ప్రయత్నాలూ తెలుసుకున్నాను ఎందుకమ్మా ఆడపిల్లంటే మీకందరికీ అంత భయమూ అంత చులకనా,

విజయ మాట్లాడలేకపోయింది "నాకు తెలుసు నీవేమనబోతున్నావో ఈనాటి పరిస్థితులు. చుట్టు పక్కల వాతావరణం అన్నీ ఏకరువు పెడతావు గదూ కాని, అదెంత సబబో అందులో ఎంత న్యాయమున్నదో నీవెప్పుడైనా ఆలోచించావా అమ్మా డబ్బు కాశించి పసి పిల్లలను ముసలివాండ్ల కిచ్చి చేసి, వాళ్ల బతుకు బండలు చేశారు కొన్నాళ్ళు. సహగమనమంటూ బతికుండగానే కాల్చి చంపారు కొన్నాళ్ళు. ఇహ నిప్పుడు ఈ వరకట్నాలు, అత్యాచారాలు, దుర్మార్గాలూ భరించలేమంటూ ఆడపిల్లలే పుట్టవద్దని శాసిస్తున్నారు ఇది మంచిదేనా అమ్మా

ఎలుకలున్నాయని ఇల్లు తగల బెట్టరెవరూ. వరకట్నం దురాచారమను కుంటే అది నశించేందుకు ప్రయత్నించాలి. ఆడపిల్లల మీద అత్యాచారాలనుకుంటే. ఆడపిల్లను తనను తను రక్షించుకునేట్టు పెంచాలి. అంతే గాని ఆడపిల్లను పుట్టనివ్వను అనటం ధర్మమేనా మరి ఇంట్లో ఆవుకు పెయ్య దూడ పుట్టిందంటే లక్ష్మి పుట్టిందనీ, పాడి పంటలకు లోటు లేదని గంతులు వేస్తారు అన్నిటిలో హీనమైనదనుకునే పందుల్లో కూడా ఆడదాన్ని ఈత పంది అని జాగ్రత్తగా చూస్తారు. తొందరపడి చంపరు మనుష్యుల్లోనే, అన్ని జీవుల్లోకి గొప్పదనుకునే మానవ జాతిలోనే ఎందుకమ్మా ఆడదాన్ని ఇంత నీచంగా చూస్తున్నారు చిత్రంగా లేదూ,

ప్రతితల్లీ ఒక రిద్దరు పిల్లలు చాలను కోవటం తప్పనను కాని ఆ ఒకరిద్దరూ మగపిల్లలే కావాలనుకోవటం ఆశ్చర్యం నాకు, అందరూ అలాగే అనుకుంటే. మరి ఆ మగపిల్లలకు భార్యల నెవరు కంటారు. అంతే గాదు నీ రక్తం పంచుకుని నీ కడుపులో పెరుగుతున్న పిల్లనే ఆడదని అసహ్యించు కుని చంపటానికి సిద్ధపడిన దానివీ మరో ఇంటి ఆడపిల్లను కోడలిగా తెచ్చుకుని ప్రేమగా చూస్తావా నాకు నమ్మాలని పించటం లేదు. నవ్వాలని పిస్తున్నది ఈ మాట విని

కాలం మారిందన్నారు సైన్స్ అభివృద్ధి చెందింది కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు చాలా ఆనందంగా వున్నది గాని, ఇంత అభివృద్ధిని సాధించిన మనుష్యులు తమలోని దయను, శాంతిని ఎందుకమ్మా అభివృద్ధి పరచుకోవటానికి ప్రయత్నించడు అది సాధించిన నాడు ఈ వరకట్నాల బాధలు, అత్యాచారాల అఘాయిత్యాలూ వుండవు కదూ. పుట్టగానే ఎవరూ రౌడీగా, గూండాగా వుండడు కదూ మరి తల్లులంతా వాండ్లను సక్రమంగా, నీతి నిజాయితీగా పెంచ గూడదూ. యువతరం ఎంతో ఉదాత్తంగా రూపొందదూ అంతేగాని ఆడపిల్లలను చంపినందు వల్ల లాభమేమున్నదమ్మా పైగా అది మరింత భయంకర సమస్యగా మారుతుందని మీకు తెలుసా అమ్మా. పది మంది మగపిల్లల కొక ఆడపిల్ల వుంటుందో వుండదో అప్పుడూ ఆడపిల్ల బతుకు దుర్భరమే అవుతుంది గాని , విలువ హెచ్చదు

'ఒక ఆడ పిల్ల ఎదుగుతుంటే అందరి కండ్లూ దానిమీదే ఏదో రకంగా దాన్ని చేజిక్కించుకోవాలని ప్రతివాడూ ఆరాట పడతాడు ఆ పోటీ మరొక రకపు దుర్మార్గాలకూ ఘాతకాలకూ మూలమవుతుంది గాని, ఎవరికి సుఖం కలిగించదు వరకట్నాలూ, అత్యాచారాలూ, మానవులు కావాలని చేస్తున్న దురహంకారపు పనులు తల్లితండ్రులైన ప్రతివారూ ఆలోచించాలి ఆదుర్మార్గానికి స్వస్తి చెప్పి, తమ బిడ్డల్ని మంచిగా, సన్మార్గ వర్తనులుగా తీర్చి దిద్దిన రోజు. పుట్టిందే బిడ్డయినా బాధలేదు భయం లేదు కాదంటారా అలా చెయ్యటం మా చేత కాదంటారా

అసలు పిల్లల్ని కనటం మానుకోండి. ఈ సృష్టి ఇంతటితో ఆగిపోయినందువల్ల మునిగిపోయిందేమీ లేదు అంతేగాని బండికి రెండు చక్రాల వంటి ఆడా, మగా ఇద్దరిలో ఒకర్ని ఎక్కువ చేసి మరొకర్ని తక్కువ చెయ్యటం మానవ జాతి మనుగడకే ప్రమాదమమ్మా తరతరాలుగా ఆడ పిల్ల అని అలుసు చేసి, ఈసడించి అధమురాలిగా చిత్రీకరించి అన్యాయం చెయ్యటమే గాక ఆఖరుకా జాతినే అంత మొందించాలని చూస్తున్నారా మీరు.

ఆడజాతి నశించిం. తర్వాత ఇక మిగిలిందేమున్నదమ్మా లోకంలో ప్రేమకూ ఓర్పుకూ జాలికీ త్యాగానికీ, చివరకు దైవత్వానికి ప్రతీకగా వెలిగే ఆడదాన్నే అంత మొందించి ఇక ఏం చేద్దామని, ఏం సాధిస్తామని

అసలా తర్వాత సృష్టి ఎలా సాగాలని మీ ఆలోచన అధిక జనాభా అనర్థ దాయకం అవసరానికి మించి పిల్లల్ని కనకండి వప్పుకుంటున్నాను. కాని అందరూ మగపిల్లలే కావాలని ఆడపిల్లల్ని చంపకండి. ఆడ తోడున పెరగని మగవాడు మరి పశువులా మారతాడు జగదీశ్వరుని సగ భాగమమ్మా స్త్రీ. ఆ స్త్రీని అసహ్యించుకున్న ఇంటిలో లక్ష్మి సరస్వతులు నిలవరు మీ మనసులు మార్చుకోండి మీ బిడ్డల్ని జాతి రత్నాలుగా పెంచండి


సంఘాన్ని దేశాన్ని బాగు పరచండి అంతే గాని వెర్రి ఆలోచనలు అర్థం లేని పనులూ చాలించండి దీన్ని ఆచరణలోకి తీసుకుని వచ్చి, మానవ జాతికే ముప్పు తేకండి నీవు తల్లివి అమ్మా నీవూ ఆడదానివి నీవే నీజాతిని అసహ్యించుకుని చంప టానికి ప్రయత్నిస్తున్నావా అమ్మా అంతకన్నా నికికనేం దారితోచలేదా తల్లీ...

ఏం చేస్తున్నావ్ విజయా ఆస్పత్రికి వెళ్ళి అన్నీ మాట్లాడి వస్తున్నాను రేపు రమ్మన్నది డాక్టర్ భయమేంలేదట . "భర్త చెబుతున్న మాటలకు ఉలికి పడి చూచింది విజయ కండ్లముందు గుమ్మడి పూవులాంటి పాప కనిపించింది

కండ్ల నీళ్లతో "ఏమండి పాపం పాప " ఉస్ పాపా లేదు చాపా లేదు నరేశ్ ఒక్కడూ చాలు మనకు"


అవును వాడు చాలు. ఈ ప్రపంచంలో మగవాడొక్కడూ చాలు. కాని వాడిని కనటానికి పెంచ టానికి ఆడది కావాలి. అంతే. అదే మాధ్యూటి. అనుకున్నది విజయ మనసులో బాధగా ఆమె కన్నీళ్ళు జలజలరాలి కడుపు మీద పడ్డాయి.

—కనకవల్లి, హైదరాబాద్



ఆడపిల్లలైతే నయం

ప్రస్తుత కాల మాన పరిస్థితులలో, ఆడపిల్ల పుడితే ఎన్ని చిక్కులో, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా ఆలోచించి, ప్రతి దంపతులు ఈ ఎస్.డి.టి. చేయించుకుని మగ సంతానమే కోరు కుంటే, ఇది బాగా అమలు జరిగిన




మూడు దశాబ్దాల తరువాత జరగబోయే పరిస్థితి నా ఊహలో ఇలా ఉంటుంది.

దేశంలో మగ సంతతి ఎక్కువగా ఉంటుంది. ఎవరైనా కావాలని ముచ్చట పడితే తప్ప ఆడ శిశువు ఉద్భవించదు. ఆ విధంగా ఆడ మగ నిష్పత్తి 1 : 4 లో ఉంటుంది. దీని వలన వివాహ వ్యవస్థ దెబ్బ తింటుంది. వరకట్నం బదులు కన్యాశుల్కం అమలులోకి వస్తుంది ఆడపిల్ల- అత్తవారిల్లు అనే పదం అంతరించి, ఇల్లరికం లేదా అల్లుడి రికం అమలులోకి వస్తుంది స్త్రీ అపురూపమయి, మగ జాతిక మనశ్శాంతి కరువవుతుంది ప్రతి మేధావికి ఏదో ఒక స్త్రీ స్ఫూర్తి నిస్తుంది అటువంటి పరిస్థితిలో స్త్రీలే కరువయితే పురుషుడి మేధస్సు స్థంభిస్తుంది. దాని వలన దేశ పురోభివృద్ధి కుంటుబడుతుంది. అలసిన మనసును సేద తీర్చేది కేవలం స్త్రీనే స్త్రీ శక్తి స్వరూపిణి. భార్యగా, తల్లిగా, కుమార్తెగా, ప్రేయసిగా, చెల్లెలిగా అన్ని విధాల అలరిస్తున్న స్త్రీని., వద్దని కాలదన్నుకోవటమంత మూర్ఖత్వం వేరొకటి లేదు. మన పవిత్ర భారత దేశంలో స్త్రీ పూజ్యనీయమైనది. కాని ఆ స్త్రీయే దేశంలో కరువయిన రోజున, ప్రతి పురుషుడు స్త్రీని కేవలం భోగ వస్తువుగా భావిస్తాడేగాని, పవిత్రమైన సోదరి, మాతృ భావన మనసులోకి రానీయడు. దీని వలన నీతి, మానవత్వం అనే పదాలు నశించి పోతాయి. జాతి భ్రష్టత్వం ఏర్పడు తుంది- ఈ సెక్స్ డిటర్మినేషన్ టెస్ట్ ఉద్దేశ్యము, లోపల పిండానికి ఏవైనా అవకతవకలు, ఉంటే వారు పుట్టి బాధలు పడకుండా ముందే నిర్మూలించ వచ్చుని, లేక అందరూ ఒకే సెక్స్‌గల వారయితే వద్దనుకుంటే అపు చేసికోవచ్చని కనిపెట్టారు. అంతే కాని పూర్తిగా స్త్రీ శిశు హత్యకు మాత్రమే దీనిని ఉపయోగించుకోమని కాదు. ప్రస్తుత పరిస్థితులలో మగ పిల్లల కంటే, ఆడ పిల్లలే తల్లిదండ్రులను బాగా చూస్తున్నారు. 'ఆడపిల్లలకు ఉన్న ప్రేమ మగ పిల్లలకు ఉండదు. ఆడ పిల్ల అంటే లక్ష్మీదేవి అని పూర్వీకుల అభిప్రాయం. ఆ లక్ష్మీదేవిని కాలదన్ను కుంటే జయము కలగదు. దేవుడిచ్చిన వరాన్ని మనం త్రోసిపుచ్చగూడదు. తాము కావాలనుకున్నంతమందిని కని, ఆపరేషను చేయించుకోవచ్చుగాని, ప్రత్యేకించి స్త్రీ శిశు హత్య చేయటం మహా పాపం.

-పాలపర్తి శ్యామలాదేవి,
గుంటూరు.


సిగ్గుపడ వలసిన విషయం

విజ్ఞానశాస్త్రం నైతిక పరిధి లేని కత్తి లాంటిది. వైద్యుడు దానిని శస్త్ర చికిత్సలకుపయోగిస్తే, హంతకుడు దానిని హత్యలు చేయడానికి ఉపయో గిస్తాడు. వైద్యుడెవరో, హంతకుడెవరో తెలియని యీ 'హిపోక్రటిక్ సొసైటీ' లో అణుశక్తి మారణహోమానికి ఉప యోగపడినా, 'సెక్స్ డిటర్మినేషన్ టెస్ట్' సెలెక్టివ్ అబార్షన్'కి ఉపయోగపడినా ఆశ్చర్యపడాల్సిందేమిలేదు.



నాణానికి బొమ్మ, బొరుసు ఎంత అవసరమో సమాజానికి స్త్రీ, పురుషులిద్దరూ అంతే అవసరం. నాణాన్ని పైకెగరవేస్తే బొమ్మ పడేందుకు యాభై శాతం, బొరుసు పడేందుకు యాభై శాతం అవకాశా లున్నాయని థియరీ ఆఫ్ ప్రొబబిలిటీ చెబుతుంది. అలాగే సృష్టిలో స్త్రీ పురుష నిష్పత్తి ఎల్లప్పుడూ యించు మించు 1:1 ఉంటుంది. కాని ఇప్పుడవ లంబిస్తున్న 'ఆడ సంతాన నిరోధం' వల్ల ఈ నిష్పత్తి మారిపోయి, కొంత కాలానికి 'బహు భర్తృత్వం' తప్పనిసరి అవుతుందేమో?

'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అన్న పెద్దలున్న మనదేశంలో ఆడదంటే ఎందుకంత చిన్నచూపు? ఆడదిగా పుట్టినందుకు



పురుషాధిక్యతకు బలవుతూ వచ్చింది స్త్రీ నేటివరకూ! ఆడదిగా పుట్టబోయే 'భ్రూణం' పై సైతం పురుషాధిక్యత రాజ్యమేలబోతోంది నేటి నుండి! ఎక్కడుంది లోపం? ఎవరిది పాపం!

పున్నామ నరకం నుండి కాపాడేది, వంశాన్ని ఉద్ధరించేది మగబిడ్డేనని నరనరాలలో జీర్ణించుకుపోయిన మన ఛాందస వైఖరి పూర్తిగా మారాలి జాతి మనుగడకి స్త్రీ పురుషులిద్దరూ సమానమేనన్న కనీస అవగాహన స్త్రీల లోనూ, పురుషులలోను కూడా రావాలి స్త్రీగా పుట్టినందుకు బాధపడే స్త్రీ మనస్తత్వం, స్త్రీని బాధించే పురుష తత్వం - రెండూ మారాలి మానవుడ నాడు విశ్వమంతా విజయవంతంగా విహరించి గ్రహాంతరవాసులతో (ఉంటే) సైతం చేతులు కలపడానికి ఆయత్తమవుతున్న యీ తరుణంలో ఇంకా స్త్రీకో న్యాయం, పురుషుడికో న్యాయం - అన్న సంకుచిత వైఖరి నుండి సగటు మానవులు బయటకి రాలేక పోతున్నారంటే నిజంగా సిగ్గు పడాల్సిందే.

– ఎస్. ఎస్. రామచంద్ర మూర్తి,
పుల్లేటికుర్రు. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు : ____________________

____

పూర్తి చిరునామా ____________________

____

____

పిన్ కోడ్ : ____________________

వ్యక్తిగతం



అంతర్జాతీయ అవగాహనకిఇచ్చేజవహర్‌లాల్ నెహ్రూ అవార్డు 1985వ సంవత్సరానికి స్వీడన్ ప్రధాన మంత్రి కీ. శే. ఒలాఫ్ పాల్మెకి లభించింది. ఈ అవార్డు కింద 15 లక్షల రూపాయల నగదు, ప్రశంసా పత్రం మొదలైనవి బహూకరిస్తారు. భారత ఉపరాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తి సహా ఏడుగురు సభ్యులు ఉన్న న్యాయనిర్ణేతల సంఘం కీ. శే. పాల్మె పేరుని ఈ అవార్డుకి ఎంపిక చేసింది. ఒలాఫ్ పాల్మెని ఈ ఏడాది ఫిబ్రవరి 28న గుర్తు తెలియని హంతకులు ఆయన తమ భార్యతో సినిమా చూసి తిరిగి నడిచి వస్తూ ఉండగా తుపాకితో కాల్చి చంపారు. అప్పటికి ఆయన వయస్సు 59 సంవత్సరాలు. 1963 నుంచీ ఆయన వివిధ శాఖలు నిర్వహించి 1969లో మొదటి సారి తమ 41వ ఏట స్వీడన్ ప్రధాన మంత్రి అయినారు. 1976 వరకూ ఆయన ఆ పదవిలో ఉన్నారు. తర్వాత 1982 లో తిరిగి ఆయన ప్రధాన మంత్రి పదవిని చేపట్టారు. పాల్మె అభిజాత్య కుటుంబానికి చెందినవారే అయినా చిన్నప్పటి నుంచీ సోషలిస్టుగానే ఉండేవారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు వియత్నాంలో అనుసరించిన విధానాలవల్ల ఆయన ఆ దేశానికి వ్యతిరేకిగా మారారు. శాంతి, సమానత్వం, స్నేహసహకారాలు, నిరాయుధీ కరణ, అంతర్జాతీయ అవగాహన కోసం ఆయన ఎనలేని కృషి చేసారు. ప్రపంచం నలు మూలల నుంచీ అందిన ప్రతిపాదనలని జాగ్రత్తగా పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఈ అవార్డుకి ఆయనని ఎంపిక చేసారు. పాల్మె ప్రపంచంలో ఒక ప్రత్యేకత ఉన్న రాజకీయవేత్తగా, శాంతి కాముకుడుగా, చరిత్రలో చిరస్థాయిగా ఉండే మహానాయకుడిగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు..... □



ఇటలీ ప్రధాన మంత్రి బెట్టినో క్రాక్సీ ఇటీవల భారత దేశానికి వచ్చారు. ఒక ఇటలీ ప్రధాన మంత్రి భారత దేశం రావటం అన్నది ఇదే మొదటి సారి. శ్రీ క్రాక్సీ తమ సతీమణితో కలసి పుట్టపర్తి లోని శ్రీ సత్య సాయి బాబా ఆశ్రమాన్ని సందర్శించారు. పుట్టపర్తిని సందర్శించిన తొలి విదేశీ ప్రముఖుడు ఈయనే నని చెప్పవచ్చు. అక్కడి వస్త్ర విక్రయ కేంద్రంలో శ్రీ క్రాక్సీ దంపతులు కొన్ని చేనేత వస్త్రాలని కూడా కొనుక్కున్నారు.... □

వారఫలం

5-12-1986 శుక్రవారం మొదలు
11-12-1986 గురువారం వరకు

★ **మేషం** : క్రొత్త వ్యాపారంలో దిగినారా? అది భారీ వ్యాపారమా? గ్రంథ సంబంధమా? పత్రికా ప్రకటనమా? అలా అయితే ఈ వారం బాగా పుంజుకొంటారు. చక్కని ఆదాయం. ఏం లాభం? అంతా వ్యయమే. పేరు మాత్రం నిలుస్తుంది. స్త్రీలకు : వృత్తియందు పెంపు, ధనలబ్ధి.

★ **వృషభం** : ఒకటి రెండు గ్రహాలు మీకు బాగా సహాయపడనున్నవి. అంటే వారి అనుగ్రహం మీకు లభింపనున్నది. అనుకూల స్థానాలందున్నారన్నమాట. క్రయ విక్రయాదులందు అభివృద్ధి సూచకవారం. స్త్రీలకు : నూతనావకాశాలు, ఆర్థిక లాభం, కార్యానుకూలం గలవారం.

★ **మిథునం** : ఏ వ్యవహారంలోనూ మీకు యిబ్బందిలేదు. హోదాలో ఉన్నవారితో, ధనవంతులతో, తెలివిగలవారితో, వ్యాపారస్తులతో పరిచయం, లాభదాయకం. అదీ గ్రహబల విశిష్టత, అప్రయత్నంగా అంతో యింతో అందుతుంది. స్త్రీలకు : ఆర్థిక స్తోమత ఏర్పడటం, ఉద్యోగరీత్యా పెంపు చెప్పదగినవారం.

★ **కర్కాటకం** : అలవాటుగా చేసే పనులకు ఆటంకాలు రాకుండా చూచుకోవాలి. క్రయ విక్రయాలలో జాగ్రత్త వహించాలి. నూత్న వ్యక్తుల పరిచయం, స్నేహం. శ్రేయోదాయకమా? అని విచారించి మెలగాలి. రావలసిన డబ్బు సమయానికి అందక పోవటంతో చికాకు, నిష్ఫర సమయం. శాంతంగా వ్యవహరించదగిన వారం. స్త్రీలకు : వారాంతం లాభదాయకం.

★ **సింహం** : మీకు రచనా వ్యాసంగమున్నా, చక్కని వ్యాసాలు వ్రాసే సామర్థ్యమున్నా, కవితలల్లే చాకచక్యమున్నా, ఈ వారం ఏ కొంచం కృషి చేసినా సదవకాశాలు లభ్యం కాగలవు. ప్రయాణాలు వాయిదా వేయండి. క్షేమకరం. స్త్రీలకు : 'ట్రాన్స్‌ఫర్' కొందరకు, నూతన గృహానికి చేరుకోవటం కొందరకు.

★ **కన్య** : బాగా ఆదాయం రాబట్టి అడిగిన వాండ్లకు సహాయం చేయటం మీ అలవాటు. మరి ధనాభావ సమయాన ఈ విషయంలో చిక్కురాక మానదు. అందుకే పూర్వాపరాలు గమనించి సంచరించాలి. కొందరకు ఆకాశవాణి, దూరదర్శని, పత్రికా వ్యాసంగాలందు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు : గౌరవాభివృద్ధి, పత్రికా గౌరవం, కొందరకు సభాగౌరవం.

★ **తుల** : ఈ వారమంతా మీ హడావుడి చెప్పనవసరంలేదు. పనీపాటా లేకున్నా కొందరు తీరిక లేనట్లు కనిపిస్తారు. సాహితీ మార్గాన కొందరకు మేలున్నది. రాజకీయాలకు దూరంగా ఉండటం శ్రేయం. రాబడిలో కొంత లోపం ఏర్పడుతుంది. స్త్రీలకు : కృషిమూలాన ధనలబ్ధి, కుటుంబానందం.

★ **వృశ్చికం** : ఇరుగు పొరుగుతో గొడవలు ఏర్పడవచ్చు. గ్రహించి మెలగండి. లేనిపోని వ్యవహారాలలో జోక్యం ఉంటుంది. జాగ్రత్త! అలా యిలా తిరుగుతూ డబ్బు పోగొట్టు కొంటారు. లేనిపోని ప్రయాసకు గురి అవుతారు. ఆరోగ్య భంగం కొందరకు చెప్పవచ్చు. గమనిస్తారుగా! స్త్రీలకు : 'సినీ' రంగాన హటాత్తుగా కొందరకు అవకాశాలు, ఆదాయం.

★ **ధనుస్సు** : ఇప్పుడిప్పుడే చక్కని గ్రహబలం అందుకోనున్నది మీ జాతకానికి. ఏమయితేనేం? వ్యయరాశిస్థితుడు 'శని' గ్రహం ఒక్కడు చాలడా! వేదనకు? ఆరోగ్య లోపం, భాగ్యలోపం చెప్పదగిన సమయం. వృత్తిలో అవకతవకలుండవచ్చు. స్త్రీలకు : ఉద్యోగరీత్యా బహు జాగ్రత్త అవసరం. స్వల్పాదాయమున్నది.


★ **మకరం** : ఎలాంటి గడ్డు సమస్య అయినా యిట్టే తేలిపోతుంది. అనవసరంగా 'కాలయాపన జరుగుతుందేమో గమనించాలి. విద్యారంగాన స్త్రీ పురుషాదులు ప్రగతి సాధిస్తారు. నాట్య నాటక కోవిదులకు చక్కని అవకాశాలుంటాయి. ఆదాయమున్నది. స్త్రీలకు : అభివృద్ధి కార్యక్రమాలు, ఆనందోత్సాహాలు.

★ **కుంభం** : ఎవరితోనో వివాద పడవలసిన సమయం, అయితే ఎలాగో తప్పించుకోవటం జరుగుతుంది. గ్రహబలం ఉండబట్టి తప్పించుకోవటం జరుగుతుంది. క్రయ విక్రయ లాభమున్నది. కుటుంబానందమున్నది. ఆదాయం ఉన్నది. స్త్రీలకు : ఉద్యోగరీత్యా, సాహితీ మార్గాన అత్యుత్తమ ఫలితాలుండబోతాయి. అంతా గ్రహబలమే.

★ **మీనం** పూర్వాపరాలు ఆలోచించి చేసే వ్యవహారాలకు ఎలాంటి ఘాతరాదు. మీ పనులు నిరాటంకంగా నెరవేరుతాయి. క్రయ విక్రయాలలో లాభిస్తుంది. తారాపథాన అడుగిడాలని కొందరి ఆకాంక్ష. యత్నించండి మేలే. స్త్రీలకు : హోదా పెరగటం, ధనం లభించటం, గుర్తించండి

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సంగమేశ్వరం



రాతిమీద ఉన్న పాదాలు

అల్లాడ వేమారెడ్డికి మంత్రిపుంగవుడైన బెండపూడి (రెండవ) అన్నయామాత్యుడు రాజమహేంద్రవర రాజ్యములోని 'సంగమేశ్వరుని దివ్య శంభులింగమునకు కళ్యాణ మండపము, గర్భగృహమును నిర్మించినట్లు విదితమగుచున్నది. రాజమహేంద్రవరానికి 30 కిలో మీటర్ల దూరమున ఉన్న యీ సంగమేశ్వరం 'ఏడిద' గ్రామమునకు చేరి ఉండుట వల్ల ఇది 'ఏడిద సంగమేశ్వరము'గా నేడు పిలువబడుచున్నది. చాళుక్యుల కాలములో మంచి ఉచ్ఛ దశలో ఉన్న ఈ సంగమేశ్వరము కాలక్రమేణా 14వ శతాబ్దానికి శిధిలమై లింగమొకటి మాత్రమే మిగిలెనట. క్రీ.శ. 1424-26 మధ్య అన్నయామాత్యుడు ఈ సంగమేశ్వరుని ఆలయ పునరుద్ధరణ జరిపించి యుండవచ్చునని చారిత్రకులు అభిప్రాయపడుచున్నారు.

తుల్య, సప్త గోదావరముల సంగమమైనందున యీ ప్రదేశము సంగమేశ్వరమని పేరుగాంచినది. అంతే కాక అలనాడు దానవులు తుల్య తీర యజ్ఞ యాగాదులు చేయుచుండ ద్రాక్షారామ భీమేశ్వర ప్రతిష్టకై దేవ ఋషులు సప్త గోదావరిని గొని పోవుచుండ తుల్యా తీరమున జల ప్రళయం సంభవించగా దానవుల యజ్ఞము విఘ్నమయ్యెను. అందుపై దేవ దానవులు పోరాడి తుల్య పాపభూయిష్టమగునట్లు దేవ ఋషులను, సప్త గోదావరి నీరు యింకి పోవునట్లు దానవ ఋషులను ఒకరి నొకరు శపించుకొనిరి. ఆ సమయమున తుల్యుడను దానవ ఋషి మధ్యస్థుడై నదుల శాపమును తొలగునట్లు సప్త గోదావరము "అంతర్ వాహినీ"గా భీమేశ్వరం చేరునట్లును, పుణ్యకాలమందు తుల్య పవిత్రమగునట్లును వరములొసంగెను. ఆ సంధి సమయమున దేవేంద్రాది దేవతలు కూడా సంగమించిన స్థానమగుటచే ఇది సంగమేశ్వరమైనదని శ్రీనాధుడు అభివర్ణించి యున్నాడు.

అంతే కాక ఈ పుణ్య క్షేత్రానికి సంబంధించి మరో కథ ప్రచారములోనున్నది అదేమిటంటే... సతీ సుమతి అనారోగ్యముతో బాధపడుతున్న భర్తని తీసుకుని ఈ సంగమేశ్వరం మీదుగా పుణ్య క్షేత్రాలకి బోవు సమయమున ఆమె భర్తకి మాండవ్య మహర్షి వలన "రేపు సూర్యోదయానికి నీ తల వెయ్యి ముక్కలవుగాక!" అని శాపం కలగగా ఆమె మిక్కిలి బాధతో, భక్తితో మరుసటి రోజు సూర్యోదయం కలుగకుండా సూర్య భగవానుని శాసించినది. సూర్యుడు ఉదయించని కారణాన్న లోకమంతా చీకటై, దేవతలంతా భయభ్రాంతులై సతీ సుమతికి దర్శనమిచ్చి ఆమె భర్తని తిరిగి బ్రతికించినందులకు సతీ సుమతి కోరికపైన ఈశ్వరుడు సంగమేశ్వరుని పేరిట ఇక్కడ వెలసినాడని, ఇక్కడి ఈ ఆలయం ఇంద్రుడి చేత ప్రతిష్ఠించబడినదని కొంత మంది అభిప్రాయం.

ఈ ఆలయానికి సమీపాన "తుల్యాంతర్ భాత గౌతమీ" (అంతర్ వాహిని) ఉన్నది. అంతటి విశిష్టతగల ఈ చెరువుపై పూర్వము తపస్సు చేసికునే మనుషులంతా 'పద్మాసనం' వేసికుని కూర్చుండే వారని, ఏ రోజుకారోజు 'నివ్వరి' అనే పంట ఈ చెరువు నుండి పండితే దానిని భక్షించేవారని, అంతే కాక ఈ అంతర్ వాహినీలో 'పెద్ద నంది విగ్రహం' కలదని అది "శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి" కలియుగంలో అవతరించిన రోజున దానంతట అదే పైకి వచ్చునని ప్రచారములోనున్నవి. ప్రతి ఏటా జరిగే 'మహా శివరాత్రి' సుబ్రహ్మణ్యేశ్వర షష్టికి ఈ అంతర్‌వాహినిలో స్నానమాచరించిన పాపములన్నీ తొలగి పోతాయంటారు.


ఈ అంతర్‌వాహినికెదురుగా 1 అంగుళం వెడల్పు, 2 అంగుళాల పొడవుగల ఒక నల్లని రాతి పలకపై 'రెండు పాదాలు' ముద్రితమై ఉన్నాయి. ఈ పాదాలు 'శ్రీరాముడి' పాదాలు అని కొంత మంది, కాదు 'భీముడి' పాదాలు అని కొంత మంది అభిప్రాయపడుచున్నారు.

పురాణ ప్రసిద్ధమైన ఈ దివ్య క్షేత్రమునందు సంగమేశ్వరునితో పాటు విశ్వేశ్వరుడు, బ్రహ్మేశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, సూర్య నారాయణ మూర్తి, వేంచేసియున్నారు. ప్రతీ ఏటా ఇక్కడ జరిగే 'మహా శివరాత్రి', 'సుబ్రహ్మణ్యేశ్వర షష్టి'కి భక్తులు వేల కొలది రాష్ట్రం నలు మూలల నుండీ తరలి వస్తారు. ఇంతటి మహిమలతో నిండిన ఈ ఆలయం అక్కడక్కడా శిధిలమై ఉన్నది. 'అంతర్ వాహిని'కి సమీపాన ప్రభుత్వము వారు, ప్రజలు కలసి కట్టుగా కొన్ని గదులని కట్టిస్తే (బట్టలు మార్చుకొనుటకు) మరింత అందాన్ని ఈ క్షేత్రానికి కల్పించినట్లు అవుతుంది.

ప్రతీ ఏటా 'కార్తీక మాసం'లో విద్యార్థులు, వర్తకులు మొదలైన వారంతా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ఇక్కడకి వచ్చి 'వన భోజనం' కార్యక్రమాల్ని ఎంతో ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకుంటూ ఉంటారు.


వ్యాసం : యేలూరి శ్రీనివాస్
ఫొటోలు : చక్కా రాంబాబు

శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయం



అంతర్‌వాహిని





(గత సంచిక తరువాయి)

ఇంటికొచ్చాక కూడా మంజీరకు ప్రణీత్ స్పర్శ తాలూకు హాయి. మాటల తాలూకు మత్తూ వదలటంలేదు

వాటి గురించి ఎన్నిసార్లు తలుచుకున్నా తనివి తీరటంలేదు

సంతోషం ఉత్సాహం ఉద్వేగం ముప్పేటగా పెనవేసుకుంటున్నాయామెను

దొడ్లో కొబ్బరిచెట్టు కింద చెయ్యి కడుక్కోటానికొచ్చి, నైట్ క్వీన్ పొదవేపు చూస్తూ అలాగే నిలబడిపోయిందామె

మనసంతా అతనే నిండి వున్నాడు

ఈ సంతోషాన్నెవరితో పంచుకోవాలి?!

ఇందాక తనను మామిడితోపులో కలుసుకున్నవాడు తన ప్రియుడని, అప్పుడే విహారానికి ఆకాశంలో కొచ్చిన చంద్రకాంతితో కలకూజితాలతో అపరాజితాదేవిలా కువకువలాడుతూ చెప్పిందామె

ఒక చంద్రకిరణం ఆమె చెపుతున్న రహస్యాన్ని వినటానికి కుతూహలంగా వచ్చి, ఆమె చెవి పక్కగా వెంపమీద వాలింది

నైట్‌క్వీన్ కొమ్మలు ఆమె వేపు మరి కాస్త ఒంగాయి

తల్లి వచ్చి లోపలికి పిలిచేవరకూ స్పృహలోకి రాలేదామె. ప్రణీత్ వెళ్ళిపోతున్నాడని తెలిసి, వాళ్ళింటికెళ్ళింది మంజీర

'మంజీ' ఈసారయినా నా ఉత్తరాలకు జవాబిస్తావు!' అన్నాడు ప్రణీత్

జరిగిన కథ —4:— ప్రణీత్ తండ్రి వెంకట్రామయ్య పైడిపల్లికు టీచరుగా వచ్చారు. ఆయన భార్య కామేశ్వరి. పట్నంలో చదువుతున్న ప్రణీత్ పైడిపల్లికు వస్తాడు బాబూరావు, శార్వాణిల కూతురు మంజీర. బాబూరావు మాజీ మున్సిపల్ ఛైర్‌మెన్ మంజీర, హైమ ప్రాణస్నేహితులు. తల్లి లేని హైమ మేనత్త దగ్గర ఉంటూంటుంది బావ రాజారావుకి హైమంటే ఇష్టం. మంజీరను ప్రణీత్ ప్రేమిస్తున్నాడని తెలుసుకున్న హైమ అతనిని ఆటలు పట్టిస్తుంది మంజీర, ప్రణీత్‌ల వివాహానికి పెద్దలు తాంబూలాలు పుచ్చుకుంటారు మంజీర, ప్రణీత్‌లు తోటలో కలుసుకుని ఒకరి మనసు నొకరు అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తారు

నాకు మీ అంత అందంగా రాయటం రాదు మొహమాటంగా అన్నది మంజీర

పర్లేదు నువ్వెలా రాసినా అది నువ్వు రాసిన ఉత్తరం అనే స్పృహ అందమైన అనుభూతిని కలిగిస్తుంది నాకు రాస్తావుగదూ?

రాస్తాను

నా ఉత్తరం నీకందిన రోజే నీ ఉత్తరం పోస్ట్ డబ్బాలో పడిపోవాలి'

'అలాగే

"వెళ్ళొస్తానూ!?"

"మళ్ళీ ఎప్పుడొస్తారు? త్వరగా వచ్చెయ్యండి"

'ఓ కే

"వెళ్ళగానే ఉత్తరం రాయండి"

సరే అడ్వాన్సుగా ఒక్క ముద్దు'

'ఒద్దు అత్తయ్య చూస్తుంది

నిరుత్సాహంగా ఆమెవేపు చూసి, అందరికీ చెప్పి, ప్రయాణమై వెళ్ళిపోయాడు ప్రణీత్

ప్రణీత్ వెళ్ళిన నాలుగవ రోజే అతని దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది మంజీరకి

కవరుమీద చేతి వ్రాతను గుర్తుపట్టిందామె

అలవాటుగా కవరు చించబోతున్న తాతగారి మీద పడి ఆ ఉత్తరాన్ని లాక్కుంది

"ఎవరు రాశారమ్మా!" తెల్లబోతూ అడిగారు తాతగారు.

"ప్ర... ణీత్!" సిగ్గుగా అని తన గదిలోకి పారిపోయింది మంజీర

"పెళ్ళికాక ముందే ఉత్తరాలా!" అని శార్వాణి అంటుంటే తెల్లని గుబురు మీసాల చాటు నుంచి ముసి ముసిగా నవ్వారు తాతగారు.

గది తలుపు లోపల గడియ వేసుకొని, విశ్రాంతిగా మంచంమీద పడుకుని, ఒణుకుతున్న చేతులతో కవరు విప్పింది మంజీర ...

ఆమె కళ్ళు అక్షరాల బారుల వెంట శరవేగంగా పరుగెత్తాయి ...

"ప్రేయసి .. మంజూ! ఏం చేస్తున్నావు?

ఒక నిశార్ధ భాగంలో నక్షత్ర నివహగగనం ఒరగా భూమ్మీదకు ఒంగి ఏదో రహస్యం చెపుతున్నవేళ నాగదిలో ఒంటరిగా కూర్చుని నీకి ఉత్తరం రాస్తున్నాను ...

నా గుండె స్పందన నాకు వినిపిస్తూనే ఉంది ..

కిటికీ అవతల ఫెరక్ మొక్క క్రిగంట నన్నే చూస్తోంది ... పాత ఇటుకల గుట్టలో మెలికలు తిరిగిన పాము బద్ధకంగా కదులుతున్నట్లు మన తోట సమావేశం నాలో కదులుతోంది ...

లేత ఎరుపు ఆవేశాన్ని ఒంటి నిండా కప్పుకుని .. కడుపులో ఒణికిస్తున్న చలిని నీ గురించిన ఆలోచనల మంటల నంటించి పారద్రోలుతూ ... మంచూ మసకవెన్నెలా కలగలిసి ఉన్న ఈ రాత్రి నీ వియోగాన్ని తలుచుకుని వేదన ననుభవిస్తూ ... ఉత్తరంద్వారా నయినా నిన్ను పలకరించి తృప్తిపడాలని వ్యర్థప్రయత్నం చేస్తున్నాను ...

నీ ఎర్రటి పెదాలు నానుదుటిమీద ఆనందపు నెలవంకల్ని చిత్రించి ... నన్ను మంత్రించిన ఆ మధుర క్షణాలు పదే పదే గుర్తొచ్చి రక్తాన్ని పరుగులు తీయిస్తున్నాయి ...

మెత్తని పుత్తడి వెన్నెల పుడమి ఒంటిని హత్తుకునే వేళ నిన్ను నా గుండెలకు హత్తుకోవాలని హృదయం ఆరాటపడుతోంది.

గాలిలో ... ఆకాశంలో ... నక్షత్రపు చివరి మెరుపులో సుందరమైన నీ రూపమే కనిపించి నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

సవ్వడైతే చాలు దేవి ... రివ్వున స్మరశరం హృదయాన్ని దూసుకుపోతోంది. అర్థంలేని నన్ను చుట్టుకున్న పరమార్థానివి నువ్వు.

ఈ గది స్వప్నాలతో ... నా మది స్వగతాలతో నిండిపోతోంది.

ఇంతకన్నా ఏం రాయను?

నాలుగు రోజుల విరహం నాలుగు యుగాలకన్నా దీర్ఘంగా ఉంది. మిగిలిన రోజులన్నీ ఎలా గడపను?

రోజుకో ఉత్తరం రాయకూడదా మంజూ!?

సగం రోజు నీ ఉత్తరం గురించి ఎదురుచూడటంలోనూ ... మిగిలిన సగం రోజూ ... నన్ను చేరిన నీ ఉత్తరంలోని పలకరింపులతోనూ రోజులు గడిపెయ్యగలను.

తప్పకుండా ... వెంటనే ... అంటే ఈ ఉత్తరం నీకు చేరిన రోజే జవాబు రాస్తావు గదూ? ఇహ ఉండనా?!

నీ
ప్రణీత్"

ఆ ఉత్తరాన్ని అయిదుసార్లు చదువుకుని, బీరువా తెరిచి, దాన్ని జాగ్రత్తగా తన పట్టు లంగా మడతల్లో దాచింది మంజీర ...

తరవాత అతని ఊహల్లోకి ఒరిగి ... అవి కలిగించిన మత్తులాంటి భావనతో నిద్రలోకి జారిపోయి. అతన్ని వెతుకుతూ స్వప్నాల్లోకి పరుగులు తీసిందామె ...

* * * * * *

జనరల్ అసెంబ్లీ ఎలెక్షన్స్ వచ్చాయి ...

నూతనంగా ఆవిర్భవించిన ప్రాంతీయ పార్టీ టికెట్ సంపాదించి ఆ పార్టీ అభ్యర్థిగా పైడిపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నాడు బాబూరావు.

కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా రాజకుమార్ అతనికి గట్టి పోటీ ఇస్తున్నాడు. ఇండిపెండెంట్లు ఒకరిద్దరు నిలబడ్డా ... ప్రధానమైన పోటీ మాత్రం బాబూరావు,, రాజకుమార్‌ల మధ్య మాత్రమే. ఈసారి ఎన్నికల్ని తన ప్రెస్టేజ్ ఇష్యూగా తీసుకున్నాడు బాబూరావు. ఎలాగైనాసరే... ఏ మార్గాన్ని తొక్కి అయినాసరే రాజకుమార్ మీద గెలుపు సాధించాలని ... ఇన్నాళ్ల తన పగను చల్లార్చుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నాడాయన ... ఇరువర్గాల తాలూకు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది ...

"నిన్నగాక మొన్న పుట్టిన ఈ ప్రాంతీయ పార్టీలు మనకి ఒరగబెట్టేదేంలేదు. స్వాతంత్ర్య పోరాటం నుంచి, రాజకీయ చరిత్ర కలిగి ఉండి, దేశ కాల పరిస్థితులు క్షుణ్ణంగా తెలిసిన పార్టీ మాది. ప్రజల కష్టనిష్ఠూరాలను తెలుసుకొని, వాటిని పరిష్కరించగల ఏకైక పార్టీ మాదే! రాజకీయాలంటే ఏమిటో కూడా తెలీని ఈ ప్రాంతీయ పార్టీ శుష్క వాగ్దానాలను నమ్మి మోసపోకండి.

కేంద్రంలో మా పార్టీయే అధికారంలో ఉంది.రాష్ట్రంలో ఇంకో పార్టీ వస్తే కేంద్రం నిధులు రాష్ట్రానికి రావు. మన రాష్ట్రం అన్ని రంగాలలోనూ వెనుకబడి ఉంది. మేము పోరాడి, నిధులు సాధించుకొచ్చినట్లు ఈ కొత్త పార్టీ సాధించుకురాలేదు ... నేని నియోజకవర్గపు ఎం. ఎల్. ఎ. గా మీకు చేసిన సేవ



ఒడితో వెతి మోహన రాగం

ఎలాంటిదో మికే తెలుసు. మన ఊరుకు బస్సు రూటు ... హైస్కూలు ... గవర్నమెంటు హాస్పిటలు నా హయాంలో నే తెప్పించాను. ఇంకా మన ఊరికి ఎన్నో కావలసి ఉన్నాయి. మిరు నాకి అవకాశమిస్తే మన ఏరియాను ఇంకా అభివృద్ధి చేస్తాను ... మున్సిపాలిటీ ఛైర్మన్‌గా ఉండి బాబూరావుగారు సాధించలేని అనేకమైన పనులను ఈ మూడేళ్ళలో నే నేను సాధించగలిగాను. ఇవన్నీ మికూ తెలుసు..." అంటూ రాజకుమార్ ఉద్రేకపూరితమైన ఉపన్యాసాలు చేశాడు. నిజానికి బాబూరావు కన్నా రాజకుమారే ఆ ప్రాంతపు అభివృద్ధికి ఎంతో కారకుడయ్యాడు...

"ఈ పార్టీ మనకేం చేస్తుంది అనే విషయం మిదకన్నా.. ఎదటి పార్టీని విమర్శించటం.. మాటలతో చించి చెండాడటం అనే విషయం మిదే ప్రజలు ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారు" అనే విషయాన్ని బాగా ఆకళింపు చేసుకున్న వాడు బాబూరావు. ప్రజల బలహీనత అతనికి తెలిసినంతగా రాజకుమార్‌కు తెలీదు.

ఏదో ఒక పని చేసి చూపించటం కన్నా ... ఎన్నో చేస్తానని వాగ్దాన పరంపరలు తమ మిద కురిపించిన వాడి వేపే ప్రజలు ఆకర్షితులౌతారనే సత్యం కూడా బాబూరావుకు తెలుసు. అందుకే అతని ప్రచారం ఆ రీతుల్లో సాగింది...

"ఇన్ని సంవత్సరాల నుంచి దేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతూ ఈ పార్టీ దేశానికి ఏం సాధించి పెట్టగలిగింది? నిరక్షరాస్యత ... పేదరికం... ఆర్థిక అసమానత నిర్మూలించాల్సింది పోయి, ఈ పార్టీ యొక్క పాలనలో అది దినదిన ప్రవర్ధన మానమవుతూ వచ్చింది.

పరిపాలించటం చేతకాక... విదేశాల నుంచి కోట్ల కొద్దీ డబ్బును తెచ్చి ఇప్పటికే దేశాన్ని ఋణగ్రస్తం చేసింది. ఇంకొన్నాళ్ళకు దేశాన్నే అమ్మి పారేస్తుంది.

మన భరతమాత "తిరిగి తను దాస్యశృంఖలాలను ధరించాల్సి వస్తోందే" అనే దిగులుతో కంటికి మంటికి ఏకధారగా విలపిస్తోంది. ఆమె కన్నీరు తుడవాలనే మా ఈ ప్రయత్నంలో మిరంతా చేయూతనివ్వండి.

ఆడపడుచులారా... అన్నలారా... తమ్ములారా.. అక్కా ... చెల్లీ మిరంతా కదిలిరండి. ఆమె కన్నీరు తుడుద్దాం.. ఆమె మొహంలో నవ్వులు కురిపిద్దాం...."

"ఎక్కడుందంటావిడ? యాడకి రమ్మంటాడు మనల్ని?" సందేహంగా అడిగాడు ఓ ఆసామి.

"నీకు తెల్దు, నవ్వుండొహె, ఆయనంత బాగ మాట్లాడుతుంటే మద్దెలో నీ గోలేటి?" అని విసుక్కున్నాడు ఆసామి పక్కన కూర్చున వ్యక్తి. బాబూరావు ఉపన్యాసం కొనసాగుతోంది ....

"ప్రాంతీయ పార్టీలు నిన్న కాక మొన్నపుట్టినవే కావచ్చు. అందుకే అవి రాజకీయపు కుళ్ళు నెరుగవు. అప్పుడే విరిసిన చెంగల్వ లంత స్వచ్ఛమైనవి. మిరు ఎప్పుడూ ఒకే పార్టీని గెలిపించుకుంటూ పోతే.. అధికార కేంద్రీకరణ జరిగి... చివరికా పార్టీ నాయకులంతా నియంతలుగా మారి మిమ్మల్ని పీడించుకు తింటారు.

కేంద్రంలో వాళ్ళ పార్టీ ఉంది గనక.. రాష్ట్రంలో కూడా వాళ్ళ పార్టీయే రావాలనుకోటం... లేకుంటే నిధులు రావని బెదిరించటం... ఇదంతా బూర్జువాతత్వం.

అర్ధరాత్రి ... ఆడపడుచు ఒంటరిగా ఇంటికి పోగల స్థితిని .. ఇన్ని సంవత్సరాలు దేశాన్ని తమ ఏలుబడిలో ఉంచుకున్న ఈ కాంగ్రెస్ దొరలు సాధించలేకపోయారు..."

"అసలు ... అర్ధరాత్రి పూట ఆడది రోడ్డమ్మట తిరగడమెందు కెహె! నా కర్మం కాదు!" అన్నాడు ఇందాకటి ఆసామి. అతని మాటలు పట్టించుకోకుండా "ఆయన చూడు. రాజకుమార్ పార్టీని ఎలా దులిపి పెడుతున్నాడో! అది గదీ అలా మాట్లాడాల!" ఎగ్జయిటింగ్‌గా అన్నాడు ఆసామి పక్క వ్యక్తి.

"మా పార్టీ అధికారంలో కొస్తే ఆడబడుచుల సమస్యలన్నీ తీర్చేస్తాం.

ఆడదానికి ఆస్తి హక్కు ... ఉద్యోగాలలో రిజర్వేషన్లు ... విడోలకు పెన్షన్...

ఇంతేకాదు... మొగుడి మిద తిరగబడ్డ కారణంగా ఆ మగవాడు తన భార్యకు ఇంటి ఖర్చుకు డబ్బివ్వకపోతే.. ఆ ఆడపడుచుకు నెలకు యాభై రూపాయల చొప్పున ప్రతి నెలా శాంక్షను చేస్తాం. ఈ విధంగా ఆడపడుచులు ఆర్థికాధికారాల్ని సంపాయించి తమ కాళ్ళ మిద తాము నిలబడొచ్చు. రైతులకు పన్నులు మాఫీ చేస్తాం... యువతకు ఉద్యోగాలిస్తాం ... వంద కోట్లు ఖర్చు పెట్టి మన పైడిపల్లెను పారిస్ నగరంలా తయారు చేస్తాం....

మనిషికో గుడిశ... గుడిశకో దీపం. ఫాక్టరీలన్నీ మన రాష్ట్రంలోనే ఏర్పడేలా చూస్తాం... ఈ విధంగా నిరుద్యోగ సమస్యను సమూలంగా పెకలించేస్తాం. మన నది జలాలను ఇతర రాష్ట్రాల వారు వాడుకోకుండా అడ్డుకట్ట లేయిస్తాం...."

"ఒసిడి తస్సాగొయ్యా!. ఏం దంచుతున్నాడు! ఇవన్నీ జరిగి చచ్చేవేనా? పైడిపల్లిని పారిస్ నగరం చేస్తాడంట. నది జలాలకు అడ్డుకట్ట లేస్తడంట. మొగుడి మిద తిరగబడితే డబ్బులిస్తడంట.

అన్నిటి కన్నా తేలికయిన పని వాగ్దానాలు గుప్పించటం... అంత కన్నా తేలికయిన పని, అధికారంలోకి రాగానే వాటిని గాల్లోకి తొలెయ్యటం.

ఈ ట్రిక్కులన్నీ మన బాబూరావుకి బాగా తెలిసినవే", మళ్ళీ అందుకున్నాడు ఆసామి.

"థూ, నీయవ్వ, నువ్వినవు, నన్నిననియ్యావు." అంటూ పక్క వ్యక్తి అక్కడ నుంచి లేచెళ్ళి దూరంగా కూర్చున్నాడు.

బాబూరావు ఉపన్యాసాలు అనర్గళంగా సాగిపోతున్నాయి... ఆడబడుచుల పేరెత్తగానే వాళ్ళ కష్టాలు తలుచుకుంటూ, పేదోళ్ళ స్థితిగతులు తలుచుకుంటూ గద్గద స్వరంతో కన్నీళ్ళు పెట్టేసుకుని మరీ మాట్లాడుతున్నాడు. అలాంటి సమయంలో ఆడవాళ్ళు కూడా కొందరు పైట కొంగులతో ముక్కులూ మూతులూ తుడిచేసుకుని "ఏమైనాసరే, తమ ఓటు బాబూరావుకే!" అని మనసుల్లోనే వాగ్దానాలు చేసేసుకుంటున్నారు...

రాత్రింబవళ్ళు తిరుగుతూ... చెట్టు కింద తింటూ... రోడ్డు పక్కన నిద్రిస్తూ ... పేదోళ్ళని అమాంతం కావలించేసుకుని ఫోటోలు తీయించుకుని పేపర్లకిస్తూ... రెస్టు తీసుకోకుండా రెస్ట్‌లెస్‌గా తిరుగుతున్నాడు బాబూరావు.


"ఇన్నాళ్ళు ఛైర్మన్‌గా ఉండి ఈయన ఊడబొడిచిందేమిటని." రాజకుమార్ అన్నాడని తెగ ఇరిటేటయి పోయాడు బాబూరావు.

"వీళ్ళ బాబు సంజీవదేవ్ అధికారంలో ఉన్నన్నాళ్ళూ అయన ఊడబొడిచిందేముంది? ఆ తరువాత ఈయన చేసిందేముంది? వీళ్ళ బాబు చరిత్ర ఎవరెరుగనిది?..." అంటూ రాజకుమార్ని తూర్పారబట్టాడు.

బాబూరావు రాజకుమార్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది....

"ఎంత డబ్బు ఖర్చయినాసరే! ఏం చేసయినా సరే తను నెగ్గి తీరాలి. ఆ రాజకుమార్ గాడి కోరలు పీకాలి. ఈసారితను ఓడిపోతే ... ఇహ ఆత్మహత్య చేసుకోవలసిందే." అన్నాడు బాబూరావు తన ముఖ్య అనుచరుడైన పాపారావుతో.

"మన కులం ఓట్లన్నీ మనకే పడతాయి. పోతే... గూడెం మొత్తం





Sista's-WL-670/86 TEL

ఒడిలో చెలి మోహన రాగం

రాజకుమార్ వైపే ఉంది. ఆ ఓట్లు చీల్చకపోతే మనం నెగ్గటం కష్టం. కాని.. వాళ్ళందరికి వాడి మాటంటేనే గురి " అన్నాడు పాపారావు.

ఈ రహస్య సమాలోచన బాబూరావింట్లో జరుగుతోంది... ఈ మధ్యన గూడెంలో జరిగిన ఓ సంఘటన బాబూరావు బుర్రలో ఫ్లాష్‌లా వెలిగింది....

అప్పగాడి కూతురు మంగిని రాజకుమార్ పాలేరయిన పోలిగాడు, ఒంటరిగా ఉన్న సమయం చూసి చెయ్యి పట్టుకున్నాడట. మంగి నారిగాడిని ప్రేమించింది. అందుకని ఆమె పోలిగాడిని ఈడ్చి రెండు పెరికింది. అంతా గూడెపు మనుషులే గనక పెద్దవాళ్ళు కల్పించుకుని మందలించగానే ఆ తగాదా అంతటితో ముగిసిపోయింది.

"దీన్ని మనం ఉపయోగించుకుంటే" అన్నాడు బాబూరావు.

"ఎలా?" కుతూహలంగా ముందుకు ఒంగి అడిగాడు పాపారావు. బాబూరావు చెప్పిందంతా విని "అబ్బ! నీ బుర్ర... అమోఘం!" అని మెచ్చుకున్నాడు."ఇహ మనకి తిరుగుండదు" అని హామి ఇచ్చాడు.

ఆ విషయాన్ని తమ కనుకూలంగా మలుచుకోటానికి ఇద్దరూ కలిసి ప్లాన్ వెయ్యసాగారు...

అప్పుడు ఆ గదిలో వీస్తున్న గాలి కూడా వాళ్ళ ఆలోచనల తాలూకు దుష్టత్వం సోకి కలుషితంగా మారిపోయింది...

* * * *

ఉన్నట్లుండి మంగి మాయమయింది. ఆ వార్త ఊరంతా గుప్పుమంది. నారిగాడు పిచ్చివాడిలా తయారయ్యాడు... అతనికి మంగి అంటే ప్రాణం...

ఉదయం ఏడు గంటల వేళ.. వేపపుల్ల నోట్లో పట్టుకుని నములుతూ ... మధ్య మధ్య కాండ్రించి ఊస్తూ ... పాపారావు, పాలేరూ వెంట రాగా గూడెం మీదుగా తన పొలం వేపు వెడుతున్నాడు బాబూరావు...

వాడిపోయిన మొహంతో ఉన్న నారిగాడు ఎదురొచ్చాడు. .

"ఏరా' ఎలా ఉన్నావు? ఎంత ఘోరం జరిగిందిరా..." ఆగిపోయి అతన్ని ఆప్యాయంగా పలకరించాడు బాబూరావు.

"సావకుండా బతక్కుండా ఇలా ఉన్నానయ్యా" విరక్తిగా అన్నాడు నారిగాడు.

ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ "పోలిగాడు ఆ మధ్యన మంగి చెయ్యట్టుకుంటే...' అది వాడిని వాయించిందటగా?" గుర్తు చేస్తున్నట్లుగా అన్నాడు బాబూరావు.

మౌనంగా ఊరుకున్నాడు నారిగాడు.

"ఒకవేళ... అహఁ! ఇది నా అనుమానమే అనుకో. వాడే ఆ కసిని మనసులో ఉంచుకుని దీన్ని ఎత్తుకుపోయాడేమో."

"అడు ఇక్కడే ఉన్నాడు కదయ్యా! అలాగవుతే... దాంతో పాటు అడూ మాయమవాలిగదా? ఆడికేం తెలిసుండదు". అన్నాడు నారిగాడు సందిగ్ధంగా.

ఒక అనుమాన బీజం నారిగాడి మనసులో నాటి ముందుకు కదిలాడు బాబూరావు....

ఆ తెల్లారే మంగి శవం ఊరవతల దిగుడు బావిలో తేలింది.....

మంగి మరణ వార్తతో గూడెం అట్టుడికి పోయింది. నారిగాడు దాదాపు పిచ్చి వాడిలా తయారయ్యాడు. మానసికంగా బలహీనుడై పోయాడు. ఆ బలహీనత మీద బాబూరావు సమ్మెటతో కొట్టాడు.

"ఆ రాజకుమార్‌గాడి మద్దతుతో పోలిగాడే ఈ పని చేసుంటాడు. నేను ఆరోజే హెచ్చరించాను. నువ్వు ఏదేదో చెప్పితివి. అది వాడిమాట వినకపోయే సరికి చంపి బావిలో వేసి ఉంటాడు. వాడి మీదకేం రాకుండా కాపు కాయ టానికి రాజకుమార్ ఉండనే ఉన్నాడు గదా! అది వాడి ధైర్యం." అంటూ వాళ్ళకి నూరి పోశాడు బాబూరావు.

బాబూరావు, పాపారావుల కుట్రతో గూడెం నిట్ట నిలువుగా చీలిపోయింది....

మంగి తండ్రి.. అన్నా. నారిగాడు వగైరాలంతా ఒక వర్గం గానూ, పోలిగాడూ వాళ్ళు మరో వర్గం గానూ చీలిపోయారు.

'నిజంగా నేను ఏ పాపం ఎరుగను". అని పోలిగాడు ఎంత మొత్తుకున్నా

ఎవరూ వినలేదు.

"వాడ వన్నీ దొంగ ఏడుపులు, మిరు నమ్మకండి". అని రహస్యంగా ఎప్పటి కప్పుడు ఎగదోస్తూనే ఉన్నాడు పాపారావు.

"మంగి అంటే నాకు ప్రాణం. దాన్ని నేనెందుకు చంపుతాను?" అని వాపోయాడు పోలిగాడు.

వాడి మాట లెవరు చెవిన సోకకుండానే గాలిలో కలిసి పోయాయి...

"ఇదంతా బాబూరావు కుట్ర". అని పళ్ళు కొరికిన రాజకుమార్ దాన్ని నిరూపించ లేక పోవటంతో అతని మాటలకు బలం చెకూరలేదు.

పోలిగాడు రాజకుమార్ పాలేరు కావటం వల్ల వాళ్ళంతా రాజకుమార్ వర్గం గానూ... మిగిలిన వాళ్ళు బాబూరావు వర్గం గానూ పరిగణింప బడుతున్నారు....

వాళ్ళను తిరిగి కలపాలని రాజకుమార్ ఎంతో ప్రయత్నించాడు. కాని సక్సెస్ కాలేక పోయాడు.

నారిగాడి బాధా తప్త హృదయం ఆలంబనను కోరింది.

అది పోలిగాడి ఉనికిని కూడా భరించ లేక పోవటంతో రాజకుమార్ ప్రయత్నాలు ఫలించలేదు

గూడాన్ని చిల్చిన గుంట నక్క లిద్దరూ హాయిగా గుండెల మిద చెయ్యేసుకుని నిద్రపోయారు.

వాళ్ళ అధికార దాహానికి నిష్కారణంగా బలయిపోయిన మంగిని చూసి పెదవి విప్పి సాక్ష్యం చెప్పలేని దిగుడు బావి నిశ్శబ్దంగా ఉండి పోయింది..

* * * * * * * * *

రాజకుమార్‌కి కుడి భుజం లాంటి వాడు చలపతి. అతనికి నమ్మిన బంటులా ఉండేవాడు....

ఒకరోజు తన ఇంటి కొచ్చిన బాబూరావుని చూసి ఉక్కిరిబిక్కిరవుతూ "రండి సార్! ఏమిటిలా వచ్చారు?" అన్నాడు చలపతి.

"ఉండయ్యా చెపుతాను." అంటూ లోపలికి తొంగిచూసి "చెల్లాయ్! కాసిని మంచినిళ్ళివ్వమ్మా!" అన్నాడు బాబూరావు.

ఒకప్పటి చైర్మన్.... అంతస్థులో తమ కన్నా బాగా ఎగువనున్న బాబూరావు స్వయంగా వచ్చి తనను చెల్లీ అని చనువుగా సంబోధించటంతో కాళ్ళాడలేదు చలపతి భార్య తులశమ్మకి.

మంచినిళ్ళలో మజ్జిగ, ఉప్పు వేసి తెచ్చి, ఆయనకు భక్తిగా అందించి నిలబడింది.

ఇదంతా రాజకియపు ఎత్తుగడే అని తెలిసినా ఏమి అనలేక పోతున్నాడు చలపతి.

"మన గౌరికేమన్నా సమంధాలు చూస్తున్నారామ్మా?!" కాఫీ అంత నెమ్మదిగా మజ్జిగ సిప్ చేస్తూ అడిగాడు బాబూరావు.

"ఎక్కడన్నయ్యా! ఈయన కేమో రాజకియాల ఎచ్చి, ఎప్పుడూ ఆ కుర్రాడి వెనక తిరగటంతోనే సరిపోతుందియనకి. నేనా అడపినుగుని. నాకేం తెలుస్తుంది? ఈయన ఇంటి విషయాలే పట్టించుకోరు." పైట కొంగు బుజం చుట్టూ తిప్పి పట్టుకుని నిష్ఠూరంగా అన్నది తులశమ్మ.

"నువ్వు నుంచోట మెందుకమ్మా! అలా కూర్చో!"

"పర్లేదన్నయ్యా."

"అలాకాదు. ముందు కూచో చెపుతాను." అంటూ అమెను బలవంతంగా కూచోబెట్టి "అది కాదమ్మా! జోగిజోగి రాసుకుంటే బూడిద రాలినట్లు ఆ రాజకుమార్‌ని పూసుకు తిరిగితే ఏం లాభం తల్లీ! సాటివాడా. మన కులం వాడా? రాజకియ దురంధరుడా? ఏమని? మనలో మనకి కులాభిమానాలు చచ్చిపోవటానికి మి ఆయన లాంటి వాళ్ళే కారకులమ్మా.

అన్నట్లు గౌరికి నేనో బంగారం లాంటి సమంధం చూశాను." అన్నాడు బాబూరావు.

"ఎవరి పిల్లాడు? ఏం చేస్తున్నాడు? కట్న మెంత? మొదటి పెళ్ళివాడేనా?" ఆత్రంగా అడిగింది తులశమ్మ. జరుగుతున్న కథనంతా ప్రేక్షకుడిలా గుడ్లప్పగించి చూస్తున్నాడు చలపతి.

"కట్నం సంగతి నా కొదిలెయ్యి. నా భార్యకు స్వయానా అక్క కొడుకు. పేపరు మిల్లులో పని చేస్తున్నాడు. మంచి జీతం. వెనకాముందూ ఎవరూ లేరు..." ఊరిస్తున్నట్లుగా అన్నాడు బాబూరావు.

"కట్నం చాలా అడుగుతారేమో. మేం అట్టే ఇచ్చుకోలేం గదా!" సందేహంగా అన్నది తులశమ్మ.

"ఏం అతగరు. వాడికా ఉద్యోగం నేనే ఇప్పించాను. వాడికి నేనెంత చెపితే అంత. నా మాట కాదనడు. కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకోవాలనే ఆదర్శంలో ఉన్నాడు.

చెప్పాచ్చా. వాడిమాట నాతో అనగానే నా మనసులో గౌరి మెదిలింది. అందుకే ఇలా వచ్చాను."

పూర్తిగా లొంగిపోయింది తులశమ్మ


"ఏమిటో అన్నయ్య. మి అభిమానం అలాంటిది." అన్నది ఆర్ద్రంగా.

"మి ఆయన నన్ను కాదని ఎంత పక్కకి పోయినా... మనం మనం ఒకటి కాకుండా పోతామా చెప్పు."

"ఆయన మాత్రం మిమ్మల్ని కాదని ఎక్కడికి పోతార్లే అన్నయ్యా. ఈ క్షణం నుంచి ఆయన మి మాట జవదాటరు. ఆ పూచి నాది. గౌరికి సమంధం సెటిల్ చేసి పుణ్యం కట్టుకోండి మిరు. మిరు పూనుకుంటే కాని ఈ కార్యం గట్టెక్కదు. ఎల్లా ఎద్దులా ఎదిగి పోయినా ఈ మనిషికి చిమ కుట్టినట్లుండదు."

"మనం మనం ఒకటి అనే మాట నువ్వొప్పుకున్నావు గదా. అంత్తే చాలు. గౌరి విషయం నాకొదిలెయ్యి మరినే వస్తానమ్మా."

చలపతి! ఓ సారి ... సాయంత్రం మనింటి వేపుకు రావయ్యా. నీతో



మాట్లాడాలి." అని చెప్పి వెళ్ళిపోయాడు బాబూరావు.

తులశమ్మ మొహం సంతోషంతో వెలిగి పోతోంది.

"అన్నయ్య చెప్పినట్లు విని, సాయంత్రం పొద్దు గూకాక ఓసారి వాళ్ళింటి కిట వెళ్ళి రండి. మర్చి పోకండి." అని మొగుడికి ఆర్డర్ జారి చేసిందామె.

"రాజకుమార్‌ని అంతగా నమ్మించి వెన్నుపోటు పొడవటం నా వల్ల కాదు. నేను బాబూరావు ఇంటి కెళ్ళను." అన్నాడు చలపతి.

"ఓయబ్బ! సాటి వాడిని మన వాడిని కాదనుకొని వాడెవడి వెంటో తిరగటం ఏమిటసలు మిరు? వాడు ఇలా మన ఇంటికి వచ్చి మన అమ్మాయి పెళ్ళి గురించి మాట్లాడాడా ఎప్పుడయినా? ఈ రాజకియాల కన్న మన అమ్మాయి పెళ్ళి మనకు చాలా ముఖ్యం. వాస్తవం తెలిసికొని ప్రవర్తించండి. ఈ విషయాన్ని నాచేత పదేపదే చెప్పించుకోకండి. సాయంత్రం మీారు బాబూరావు అన్నయ్య ఇంటికి వెళుతున్నారు. అంతే" ఖచ్చితంగా అన్నది తులశమ్మ.

తులశమ్మ నోటి దురుసుతనంతో పాటు ఆమె మాటల్లో దాగిన నిజాన్ని కూడా గుర్తించగలిగిన చలపతి ఇంకేమి అనలేకపోయాడు. నిజమే. తన కూతురు పెళ్ళి తనకు ముఖ్యం. ఇప్పట్లో తను ఆ అమ్మాయికి పెళ్ళి చేయగల స్థితిలో లేకపోవటం కూడా వాస్తవమే. బాబారావు కల్పించిన ఈ అవకాశాన్ని కాలదన్నుకోవటం వివేకం కాదేమో అనే సందిగ్ధంలో పడిపోయాడు చలపతి.

(ఇంకా ఉంది)

పతివ్రత

దేవన్న

సిగరెట్టు వాసన.

నిజమేనా?

తను లేనప్పుడు తన ఇంటిలోకి పరాయి మగవాడు వస్తున్నాడా?

దిక్కుతోచటం లేదు మూర్తికి, తలుచుకున్న కొద్దీ మతిపోతోంది.

నిర్మల తనను దగా చేస్తోందా? ఎలా నమ్మటం? ఎలా నమ్మక పోవటం? అడిగితే చెబుతుందా? గద్దిస్తే బయట పడుతుందా?

కొత్తకాపురం పెట్టి ఆర్నెల్లు గడిచాయి అంతే, ఎంత ప్రేమగా చూసుకుంటున్నాడు నిర్మలని! ఏం తక్కువయింది ఆమెకు? కొంపదీసి, పాత ప్రియుడెవడైనా ఉన్నాడా? పెళ్ళయినా వదిలిపెట్టక, ఇప్పుడు సరాసరి ఇంటికే వస్తున్నాడా?

ఊరవతల ఇంటిలో కొత్త కాపురం మొదలెట్టి నప్పుడు అనుమానాలు రానే వచ్చాయి. అయితే ఇటువంటి సందేహాలు కాదు.

ఇంటికి భద్రత ఉండదేమో ననుకున్నాడు, తను ఆఫీసుకి వచ్చెయ్యగానే నిర్మల ఇంట్లో ఒక్కత్తీ బితుకు బితుకుమని గడపాల్సి వస్తుంది కదా అని దిగులు పడ్డాడు. ఇల్లు దూరంగా ఉండటం ఆమెకు అన్నిందాలా ఇబ్బంది అనుకున్నాడు. అయితే ఈ కారణంగానే ఆమె ప్రియుణ్ని కలుసుకోవటం మరింత సులువయిందా? తను ప్రొద్దున్న తొమ్మిదింటికి ఇంటి నుంచి బయలుదేరి ఆఫీసుకి వచ్చేస్తాడు. వస్తూ బాక్సులో భోజనం తెచ్చుకుంటాడు. మళ్ళీ బస్సులు మారి ఇల్లు చేరే సరికి ఆరున్నరవుతుంది. ఇటీవల మరికాస్త ఆలస్యం కూడా అవుతోంది.

ఉద్యోగం కూడా కొత్తదే కాబట్టి కొత్త స్నేహితులు దొరికారు, కొత్త పరిచయాలు కలిగాయి. ఆఫీసు తర్వాత మిత్రులతో కాస్సేపు గడపటం తప్పనిసరి అవుతోంది. అడపాదడపా పార్టీలు తప్పటం లేదు. ఐదారు సార్లు 'మందు' పార్టీలు కూడా అయ్యాయి. అప్పుడు మరీ రాత్రయ్యాక కాని ఇంటికి వెళ్ళలేక పోయాడు.

తనిలా ఆలస్యంగా ఇల్లు చేరుకోవటం నిర్మలకు మరింత అనువుగా దొరికిందేమో!

పాత ప్రియుడంటూ లేకుంటే కొత్తగా అయినా ఎవరో తారసపడి ఉండాలి.

ఎక్కడివాడు? ఇంటి చుట్టు ప్రక్కల వాడేనా? పగలంతా నిర్మల ఇంట్లో ఒంటరిగా ఉండటం పసిగట్టి నెమ్మదిగా 'వల' విసిరాడా? గుట్టు చప్పుడు కాకుండా సజావుగా ఇంట్లోనే జరిగిపోతోందా?

ఈ ఊళ్ళో ఇక తనకు బంధువు లెవరూ లేరు. ఆమెకు తెలిసిన వాళ్ళెవరూ కూడా లేరిక్కడ. మరి, తనకు తెలియకుండా ఇంటికి వచ్చేదెవరు? లేక, ఇదంతా వట్టి భ్రమేనా?

భ్రమ అయితే ఎంత బాగుండును!

నిర్మల నిజంగా నిర్మల అయితే....

సిగరెట్టు వాసన – ఎలా వచ్చింది? భ్రమకాదు.

తను సిగరెట్టు కాల్చడు. చిన్నప్పట్నుంచి ఆ వాసన అంటే పడదు. చాలా మంది మిత్రులు సిగరెట్లు కాలుస్తారు.

తనకు మాత్రం అది అలవాటు కాలేదు.

–సిగరెట్టు కాల్చే మొగాళ్ళంటే ఆడాళ్ళు తెగ ఇష్టపడతారోయ్, అనేవాడొక మిత్రుడు. నిజమేనా?

సిగరెట్టు కాల్చటం చూసి ముచ్చటపడి,

ఒక అపరిచిత వ్యక్తితో స్నేహం చేసిందా నిర్మల?

ఎంత ధైర్యం! ద్రోహం! దగా!

ఇదంతా తన భ్రమే అయితే...

నిన్న రాత్రి సిగరెట్టు వాసన అబద్ధమై ఉండాలి. పది దాటాక వెళ్ళాడు ఇంటికి, మందు పార్టీ నుంచి అతి నీరసంగా మత్తులోనే తిరిగి వచ్చాడు.

–ఇప్పటికే ఆలస్యమైంది, రండి భోంచేద్దురుగాని, అని నిర్మల అంది గాని, వెంటనే తినాలనిపించలేదు. వడ్డిస్తూండు, వచ్చేస్తాను అంటూ బెడ్ రూంలోకి నడిచి మంచం మీద వాలిపోయాడు. కళ్ళు తిరిగినట్లయింది. ఏమిటో వింతగా అనిపించింది. కొత్త వాసన తెలిసింది. మొదట అనుమానం కూడా రాలేదు. ఆ తర్వాత ముక్కు ముడిచి పీల్చి చూశాడు. సిగరెట్టు వాసన.

సిగరెట్టు పీకగాని, బూడిదకాని కన్పిస్తుందేమో నని మంచం చుట్టు ప్రక్కల చూశాడు. ఏమీ లేదు. గదంతా పరిశీలించాడు. అంతా మామూలుగానే ఉంది. అంతలో నిర్మల వచ్చి భోజనానికి రమ్మంటూ చేయి పుచ్చుకోవటంతో అనుమాన పిశాచాన్ని లోలోపలే జోకొట్టాడు.

ఇంటికెవరైనా వచ్చినట్లు నిర్మల చెబుతుందేమో నని భోంచేస్తున్నంత సేపూ ఎదురు చూశాడు. ఆ ప్రసక్తే లేదు. మళ్ళీ పడగ్గది చేరాక నిద్రొస్తోందని తను కళ్ళు మూసుకున్నాడు. ఆమె లైటార్పి వచ్చి ప్రక్కన పడుకుంది. అప్పటికి సిగరెట్టు వాసన మటుమాయమైంది. కొంపదీసి, అది తన భ్రమేనేమోనని అనుమానం కగిలింది. ఎటూ నిర్ధారణ కాలేదు. మసక వెలుగులో నిర్మల ముఖం వైపు చూడగా, ముఖం నిర్మలంగానే ఉంది. మనసులో ఏముందో? ఆడదాని మనసు అగాధమన్నారు. నిర్మల కూడా ఆడదే.

మామూలుగానే తెల్లారింది. నిర్మల మామూలు గానే ఉంది. టిఫిన్, కాఫీ, భోజనం బాక్సు– అన్నీ మామూలే.

తన మనసు మాత్రం మామూలుగా లేదు.

ఇదేదో తేలేవరకు తనకేదీ మామూలుగా ఉండదు.....

* * * * * * *

ఆరోజు సాయంత్రం నాలుగున్నరకి తలనొప్పిగా ఉందని 'హెడ్'తో చెప్పి, వెంటనే ఇంటికి బైలు దేరాడు మూర్తి. రెండు బస్సులు మారి ఐదున్నరకల్లా ఇల్లు చేరుకున్నాడు. ఇల్లు దగ్గర పడుతుండగా గుండె శబ్దం చెవుల్లో వినిపించింది. ఇంట్లో నిర్మల ఒక్కతే ఉండాలని మనసారా కోరుకున్నాడు.

తలుపు తట్టిన వెంటనే గుమ్మంలో ప్రత్యక్షమైంది నిర్మల, నమ్మలేనట్లు చూసింది.

ప్రియుడి బదులు తను వచ్చాడని నిరాశ పడిందా? ఆమె ముఖంలో విచ్చుకున్న నవ్వు వెనుక 'కుట్ర' ఉందా? ఎలా తెలుస్తుంది?

–ఇవాళింత తొందరగా వచ్చేశారేమండి? అంది.

–ఏం? రాకూడదా? నీకేమైనా అభ్యంతరమా?, అందామనుకున్నాడు. అనలేదు.

–తలనొప్పి, అంటూ పడగ్గది లోకి వెళ్ళాడు.

వెళ్తూనే వాసన చూశాడు. లేదు, సిగరెట్ వాసన లేదు.

మనసుతేలిక పడింది. అంతలో గుబులెక్కింది.

ప్రియుడు రాలేదేమో! వచ్చినా సిగరెట్టు కాల్చలేదేమో! – ఎలా తెలుస్తుంది?

వెనకే వచ్చిన నిర్మల, అమృతాంజనం తీసి రాయబోయింది. అక్కర్లేదంటూ తప్పించు కున్నాడు. –కాఫీ అయినా చేస్తాను, అంటూ ఆమె వంటింటిలోకి వెళ్ళగానే, చప్పున లేచి, యధాలాపం గానే ఇల్లంతా కలియదిరిగాడు. సిగరెట్ వాసన ఎక్కడా రాలేదు. నేలంతా చూపులతో గాలించాడు. కాంపౌండ్ దాకా కూడా చూశాడు. ఎక్కడా సిగరెట్టు పీక లేదు. ప్రియుడు ఇవాళ రాలేదు. అంతేనా?

నిన్నటి వాసన కేవలం భ్రమేనా?

తాగుడు మైకంలో మనసు రక రకాలుగా పని చేస్తుందంటారు. అయితే, మనసు వాసనల్ని కూడా కల్పిస్తుందా?

* * * * * *

అనుమానం పెనుభూతం. అంత తొందరగా వదులుతుందా? దీని అంతేదో కనుక్కోవాలను కున్నాడు మూర్తి.

నిర్మల కొక ప్రియుడు ఉండే మాట నిజమైతే, తన

ఇంట్లోనే రంకు సాగుతుంటే, ఆ సంగతి నిర్ధారణ అయితే – ఏం చెయ్యాలి?

అది మాత్రం ఊహించలేక పోతున్నాడు మూర్తి.

ఏమైనా చెయ్యొచ్చు. ఏమైనా చేస్తాడు.

ముందిది తేలాలి. అటో ఇటో తేలిపోవాలి.

మరుసటి రోజు ఆఫీసుముగిసిన వెంటనే ఇంటికి వచ్చాడు. ఏమీ తేల లేదు. వాసన లేదు.

తనకు అనుమానం వచ్చిందని గాని నిర్మల పసిగట్టిందా? ప్రియుణ్ణి ఇంటికి రావద్దని చెప్పిందా? ఇద్దరూ మరెక్కడైనా కలుసుకుంటు న్నారా? పగలంతా తను ఒక్కత్తే ఉంటుంది. సాయంత్రం లోపు ఎక్కడికి వెళ్ళి వచ్చినా అడిగే వాళ్ళు లేరు.

తనకు అనుమానం వచ్చినట్లు ఆమెకు అనుమానం రాకూడదు. తెలివిగా ఆరాతియాలి.

రంకు నేర్చిన ఆడది బొంక నేర్వదా?

ఆడది అబద్ధ మాడితే గోడకట్టినట్లు.

అడిగి లాభం లేదు.

కనిపెట్టి నిలదీయటమే మార్గం.

కనిపెట్టటానికి ఏది మార్గం?

తను ఆఫీసు కెళ్ళినప్పుడు ఇంటిపై నిఘా వేయమని ఎవర్నయినా ఏర్పాటు చేస్తే? పరువు పోతుంది. విదేశాల్లో అయితే ఇటువంటి పనుల్ని ప్రయివేటు డిటెక్టివ్‌లకి అప్పగిస్తారు. ఛ – ఇండియా ఇంకా వెనకబడే ఉంది.

అనుమానం అనుమానంగా ఉండగానే, పైకి అంతా మామూలుగా ప్రవర్తిస్తున్నాడు మూర్తి.

తెలివినంతా ఉపయోగించి నిర్మలను జాగ్రత్తగా, స్టడీ చేస్తున్నాడు. ఆమె మాటలో గాని, నవ్వులో గాని, ప్రవర్తనలో గాని, మార్పు ఉందా?

ఒకప్పుడు నిర్మల తనకు తెలిసిన నిర్మలే కాదనిపిస్తుంది. మరొకప్పుడు, ఎప్పటి నిర్మలే – వట్టి అమాయకురాలని పిస్తుంది.

ఎలా ఈ ఆడవాళ్ళని అర్థం చేసుకోవటం? నమ్మట మనేది మరి మరి కష్టం!

ఆమెకు అనుమానం రాకుండా, రెండు మూడు రోజులు ఆఫీసు నుంచి సరాసరి మామూలు వేళకే వచ్చాడు. సిగరెట్టు వాసన లేదు. ఒకరోజు కొంచెం లేటుగా వచ్చాడు. వాసన లేదు.

అంతా వట్టి భ్రమే నని పించింది మూర్తికి మళ్ళీ.


ఆం జా తాగిన మైకంలో తనకూ అనిపించింది. అని నిర్ధారణ చేసుకో బో తుండగా–

చల్లారి పోతున్న తుపాను మళ్ళీ చెలరేగింది. పడగ్గదిలో మళ్ళీ వచ్చింది –సిగరెట్టు వాసన. అదే వాసన– నిర్మలను పీకనులిమి చంపెయ్యాలన్నంత కోపం ముంచుకు వచ్చింది.

అనుమానం బలపడుతోందే గాని, ఆధారం దొరకలేదు.

ఎంత కాలం ఈ దొబూచులాట?

రాత్రిళ్ళూ నిద్రపట్టదు మూర్తికి. ప్రక్కనే నిర్మల



ఎంత హాయిగా నిద్రపోతోంది! ఎంత గుండె నిబ్బరం! 'అంగన నమ్మరాదు', అని ఊరికే అన్నారా?

డిటెక్టివ్ పుస్తకాలు చదివిన తెలివినంతా ఉపయోగించాడు మూర్తి.

ఒక సాయంత్రం నిర్మలను సినిమాకు తీసుకెళ్ళాడు. ఇంట్లో నాలుగు గోడల మధ్య కాక, బయట ప్రపంచంలో ఆమె ప్రవర్తన ఎలా ఉంటుందా అని పదేపదే నిశితంగా పరిశీలించాడు. మార్పు లేదు. మరోసారి మార్కెట్‌కు వెళ్ళినప్పుడు కులాసాగా కబుర్లు చెబుతూ 'సెక్స్' ప్రస్తావన తెచ్చాడు.

అలవాటైన ధోరణిలోనే దీని గురించి కూడా ఫ్రీగా మాట్లాడిందే తప్ప, నిర్మలలో ఏమార్పూ లేదు. లేక, మార్పు కనిపించ నివ్వకుండా జాగ్రత్త పడుతోందా? ఆమెకు అంత నటన చాతనౌనా?

★ ★ ★ ★ ★ ★ ★

ఆఫీసులో మిత్రులు ఎద్దేవా చేస్తున్నారు. ఇంత 'ఇంటి పిల్లి' అయిపోయావేమిట్రా ? అంటున్నారు. ఆఫీసు తర్వాత కాఫీ టీలకి వెళ్ళటం లేదు. మందు పార్టీలని కూడా తిరస్కరించేస్తున్నాడు.

ఒకరోజు మామూలుగా ఆఫీసుకి వెళ్ళాడు. వెళ్ళీ వెళ్ళగానే మామంచి అయిడియా వచ్చింది. వెంటనే ఆరోజుకి లీవ్ లెటర్ ఇచ్చేసి, మళ్ళీ ఇంటిదారి పట్టాడు.

ఇల్లు తాళం వేసి ఉంటుందనుకున్నాడు. లేదా ఇంట్లోంచి మగగొంతు వినిపిస్తుందనుకున్నాడు. రెండూ జరగలేదు. నిర్మల ఒక్కత్తే ఇంట్లో ఉంది. ఇంటిపనితో అలసి , బద్ధకంగా పడుకుంది. సిగరెట్ వాసన లేదు.

–ఏమైందండి? ఒంట్లో బాగులేదా?, అంది నిర్మల ఆందోళనగా.

–లేదు అదేమిటో ఇవాళ ఆఫీసు పని చెయ్యాలని పించలేదు. నీతో ఉండాలనిపించింది, అన్నాడు ఆ క్షణం నిర్మలమీద చెప్పరాని ప్రేమ పొర్లుకొచ్చింది.

–మంచిపని చేశారు, అంటూ కౌగిలించుకుంది.

* * *

ఆరోజు సాయంత్రందాకా పడగ్గది వదల్లేదు ఇద్దరూ. ప్రియుడు వచ్చి తలుపు తడతాడేమోనని చెవులు రిక్కించి జాగ్రత్తగా వింటున్నాడు మూర్తి.

పతివ్రత

ఎవరూ రాలేదు. ఇవాళ ప్రియుడు రాడని నిర్మలకు తెలుసా? రాకపోకలకు ఏదైనా సంకేతం ఉందేమో! తలుపుసగం తీయటం, కిటికీ పూర్తిగా మూయటం ... లాంటివి...

ఆ రోజంతా చాలా సంతోషంగా ఉంది నిర్మల. తననో వెర్రివెధవనుచేసి లోలోపల నవ్వు కుంటోందా? అయితే ఆ నవ్వులో కల్తీ కనిపించలేదు. తనమీద ప్రేమ మాత్రం నటన అనిపించలేదు. ఆ రాత్రంతా కబుర్లు చెప్పుకుంటూ గడిపారు. జీవితమంతా ఇంత హాయిగా గడుస్తుందా అనికూడా అనిపించింది అప్పుడప్పుడూ, తెల్లవారుతుండగా అతనికి బోలెడంత దిగులనిపించింది. అనుమానం నిజమైతే నిర్మలను ఏంచెయ్యాలి? వదిలెయ్యాలా?, విడాకు లివ్వాలా? చంపెయ్యాలా? దిగులంతా తనకేనా? ప్రియుణ్ణి ఇంటికి రప్పించుకుంటూ కూడా తనతో ఇంత హాయిగా ఉందే – నిర్మల ఆడదేనా? దేవతా? రాక్షసా?

* * * *

అనుమానాన్ని కాస్త నిర్మల ముందే బయట పెట్టాలని బలంగా అనిపించింది. అయినా బలవంతాన నిగ్రహించుకున్నాడు. ఎలాగో గాని, ఇది తొందరగానే పరిష్కార మవుతుందని అతనికి ఎందుకో అనిపించింది. ఇదిపరకటి ధోరణివేరు. ఇప్పుడామె ప్రేమమైకం మరీ తలకెక్కింది. ఆ ప్రేమలో కల్తీ నిజమే అయితే భరించలేడు. చంపేస్తాడా? చంపెయ్యచ్చు. ప్రేమలో స్వార్థం అదే. పెళ్ళిలో నీతిని అవతల పెట్టినా, ఆమె ప్రేమను మరొకరికి పంచటానికి వీలులేదు. సహించలేడు. ప్రపంచాన్ని తన్ని తగలేస్తాడు. ఆమెను చంపేసి, తనూ చచ్చిపోతాడు. ఏమైనా చేస్తాడు.

నాలుగైదు రోజులు గడిచాక, ఒక మధ్యాహ్నం దాటినవేళ 'పర్మిషన్ తీసుకుని ఆఫీసునుండి బైట పడ్డాడు మూర్తి. సరాసరి బస్సెక్కి ఇంటికి వచ్చేశాడు.

ఏదో జరగబోతున్నట్లు ఎవరో హెచ్చరించి నట్లయింది. అడుగులో అడుగు వేసుకుంటూ ఇంటి గుమ్మం దగ్గరకు వచ్చాడు. లోపల గడియ వేసుంది. తలుపు తట్టకుండా అలాగే నిలబడ్డాడు. వెంటిలేటర్ నుండి శబ్దాలు వస్తాయి కదా? విన్నాడు. లోపల నిశ్శబ్దం. అంతలో ముక్కుపుటాలు అదిరాయి. వాసన. సిగరెట్ వాసన! అదే వాసన!

అప్రయత్నంగా బిగుసుకున్నాయి మూర్తి పిడికిళ్ళు, నిలువెల్లా వణికాడు. పిడికిలితో తలుపుమీద కొట్టబోయి, ఆగాడు, తలుపులు తన్నాలనుకున్నాడు, బలవంతాన నిగ్రహించు కున్నాడు.

ఒక యుగమనిపించేంతసేపు, దాదాపు ఒక్క నిమిషం, అలాగే నిలబడ్డాడు. ఆ తర్వాత చప్పుడు చేయకుండా అడుగులో అడుగు వేసుకుంటూ ప్రహరీ లోపలే, ఇంటిప్రక్కగా నడిచాడు. మరీ జాగ్రత్తగా, పిల్లిలా అడుగులువేసి ముందుకు వెళ్ళాడు. బెడ్‌రూంకు కిటికీ ఉంది.

ఆ కిటికీగుండా ఇప్పుడు స్పష్టంగా వస్తోంది సిగరెట్ వాసన, గుండెను అక్షరాలా రాయి చేసుకున్నాడు మూర్తి.

ప్రపంచంలో ఏ భర్త చూడరాని దృశ్యం చూడబోతున్నాడు. పరాయి మగాడి చేతిలో తన ప్రియభార్యను చూడబోతున్నాడు. ఎంత సాహసం ఇది!

ఒక్కడుగు ముందుకువేసి కిటికీలోంచి చూసి...

నివ్వెరపోయాడు మూర్తి. అదేం దృశ్యమో అర్థం కానట్లు అలా చూస్తు ఉండిపోయాడు

మంచంపై బోర్లాపడుకుని తమాషాగా కాలు వూపుతోంది నిర్మల ఆమె ప్రక్కనే స్టూలుమీద, స్టూలు అంచున కాలుతున్న సిగరెట్టు ఉంది.

సిగరెట్ పొగకేసి తన్మయంగా చూస్తూ, నవ్వుతోంది, నవ్వుకుంటోంది నిర్మల.

బెడ్‌రూంలో మరో మనిషి జాడలేదు. అలికిడేలేదు.

మూర్తి రాకవల్ల కిటికీగుండా వెలుతురు మసకనీడగా కదిలింది కాబోలు, యథాలాపంగా తలతిప్పి కిటికీవైపు చూసింది నిర్మల.


ఆమె కళ్ళు చక్రాల్లా విచ్చుకున్నాయి ఏం చెయ్యాలో తోచని దానిలా తడబడింది. ఆ వెంటనే పకపకనవ్వేసింది.

ఒక్క ఉదుటున ఇంటిగుమ్మం వైపు పరుగెత్తాడు మూర్తి. అసరికే ఆమె తలుపు తీసింది. ఉద్వేగంతో ఆమె వణికిపోతోంది. నలిపి చంపేసేంత గట్టిగా కౌగిలించుకున్నాడు. – ఎందుకు? ఎందుకు? ఎందుకిలా?....., అన్నాడు, అంతే అనగలిగాడు.

చాలాసేపు ఆమెకు ఊపిరే ఆడలేదు. ఆపైన గొంతు . పూడుకుపోయింది. మాటితే ఏడుపులా కరిగిపోయేట్లుంది.

–ఎందుకు నిర్మలా? అన్నాడు మూర్తి.

–మీరు, రోజూ లేటుగా వస్తున్నారని, తాగుడులో పడి నన్ను కూడా మరిచిపోతున్నారని... అందుకే... మీకు ఎలాగైనా అనుమానం పుట్టిస్తే అయినా... మీరు ఇంటిదగ్గరే... నాదగ్గరే ఉంటారని... □



మీ బిడ్డల భవిష్యత్తును గురించికాక మీ ఆరాటం వేరేముంటుంది!



మార్గదర్శి

మీ బిడ్డల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి తలపెట్టే ప్రయత్నంలో ఆచితూచి అడుగువేయాలి. అందుకు లాభప్రదమైన సంస్థలో మీ డబ్బు పెట్టుబడి పెట్టండి. మీరు నిశ్చింతగా ఎంచుకోదగ్గ సంస్థ మార్గదర్శి ఒక్కటే.

మీ డబ్బుకు సురక్షిత దుర్గం మార్గదర్శి. ఎన్నో ఏళ్ళుగా తన ఎనలేని సేవలతో వేనవేల సభ్యులలో కలిగించిన అనంతమైన సంతృప్తి, అచంచల విశ్వాసం మార్గదర్శి నిజాయితీకి నిబద్ధతకు నిదర్శనం. ఆర్థిక పాటవంగల సభ్యుల్ని చేర్చుకోవటంలో మార్గదర్శి చూపే శ్రద్ధ సభ్యుల ప్రయోజనాలకు శ్రీరామరక్ష. సభ్యులందరి అభ్యుదయానికే ఈ అవిరళ కృషి.

మార్గదర్శి ఇరవైనాలుగు సంవత్సరాలు పరిశ్రమించి ఈనాడు యావద్దేశంలో అగ్రగామి చిట్‌ఫండ్ సంస్థగా ఈ అనన్య ప్రతిష్ఠ ఆర్జించడానికి పురోగమిస్తున్నది. అంచెలంచెలుగా ఎదుగుతూ మార్గదర్శి వార్షిక వ్యాపారం ఇప్పుడు రు.60 కోట్లు దాటింది. మీ వివిధ అవసరాలకు అనుగుణంగా రకరకాల మొత్తాలలో ఎన్నెన్నో చిట్‌లు మార్గదర్శి మీ కోసం సిద్ధం చేసింది.

ప్రస్తుత పథకం

చందా	నెలలు	మొత్తం	సభ్యులు
400	25	10,000	25
1000	25	25,000	25
2000	25	50,000	25
200	50	10,000	50
400	50	20,000	50
500	50	25,000	50
1000	50	50,000	50
2000	50	1,00,000	50
4000	50	2,00,000	50
5000	50	2,50,000	50
8000	50	4,00,000	50

బ్రాంచీలు :

- బషీర్‌బాగ్, హైదరాబాద్.
- లకిడికాపూల్, హైదరాబాద్.
- చిక్కడపల్లి, హైదరాబాద్.
- అమీర్‌పేట్, హైదరాబాద్.
- ఎమ్.జి రోడ్, సికింద్రాబాద్
- ఎ.ఎమ్ సి.కాంప్లెక్స్, విజయవాడ.
- బందర్‌రోడ్, లబ్బీపేట్, విజయవాడ
- జగదాంబ జంక్షన్, విశాఖపట్నం.
- స్టేషన్‌రోడ్, గుంటూరు.
- జె.పియన్‌రోడ్, వరంగల్
- టి నగర్ రాజమండ్రి.
- సుభాష్‌రోడ్, కాకినాడ.
- నెహ్రూ రోడ్, కర్నూలు.
- వైరారోడ్, ఖమ్మం.
- నరసింహారావ్‌పేట, ఏలూరు.

డబ్బుకోసమేనా మీ చింత! మార్గదర్శి ఉన్నది మీ చెంత!!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్.

రిజిష్టర్డ్ మరియు సెంట్రల్ ఆఫీసు :
అబిద్ సెంటర్ హైదరాబాద్ - 500 001.

Kiron-MCF-86-2

తల్లిని చంపిన తనయుడు !

మహబూబ్‌నగర్‌కు చెందిన 40 ఏళ్ళ చంద్రమణి అనే ఆమెకు ముగ్గురు కూతుళ్ళు, ఆరుగురు కొడుకులూనట. రెండో కొడుకు వెంకటేష్ అచ్చుపోసిన ఆంబోతులా ఎప్పుడూ పనీ పాటా లేకుండా తిరగడంవల్ల తల్లి ఎప్పుడూ అతన్ని చీవాట్లు వేస్తూండేదట. మొన్న 3వ తేదీన పొలంలో పని చేసుకొంటున్న తల్లిని వెంకటేష్ డబ్బు లడిగితే ఆమె రివాజుగా తిట్టిపోసిందట. దాంతో ఆ కుర్రాడు పక్కనున్న గొడ్డలి తీసుకుని పరశురాముణ్ణి తల్చుకుని ఒక దెబ్బలో తల్లి తల నరికి, ఆనక దిగ్భ్రాంతి చెందక ధైర్యంగా ఆమె మెడలో మంగళసూత్రం, చెవి కమ్మలు, చేతుల గాజులు ఒలుచుకు పారిపోతుండగా పక్క పొలంలో పని చేసేవారు చూసి అతన్ని పట్టుకుని పోలీసులకు వప్పజెప్పారట.

సబ్బుకు బదులు మూత్రం!


ప్రపంచంలో కొన్ని దేశాలలో మూత్రాన్ని బట్ట లుతికేందుకు వాడతారట. మూత్రంలో అమ్మోనియా చాలా హెచ్చుగా వుండడంవల్ల బట్టల మురికిని పోగొట్టడానికి సబ్బుకన్నా ఎక్కువ మూత్రం వుపయోగపడుతుందట.

నిద్రెరగని జీవి!

జలచరమైన డాల్ఫిన్ ఇతర ప్రాణులలా గాలి పీల్చుకోలేదట. నిద్రపోతే దాని శ్వాస ఆగిపోయి, చనిపోయేప్రమాదముందట. కనుక డాల్ఫిన్ తన జీవితకాలంలో నిద్రే పోదట.

ఇంటిపై ఎర్రజండా !

కొన్ని అరబ్ దేశాలలో అరబ్బులు తమ ఇంటిలో పెళ్ళికి ఎదిగిన ఆడపిల్లలుంటే తమ యింటి మీద



ఎర్రజండా ఎగుర వేస్తారట.. ఆ జండాను చూసిన యువకులు తమ వారితో వెళ్ళి పెళ్ళి సంప్రదింపులు జరుపుతుంటారట. మంచి అయిడియాకదా! మనం ఖాళీ యిళ్ళకు టు–లెట్ బోర్డ్ కట్టటంలేదా!

పాలమ్మని షేర

ఇడ్లీలు తినడంలో పోటీ!

ఢిల్లీలో ఓ పత్రికా సంస్థ ఇడ్లీలు తినడంలో పో



టీ నిర్వహించారట. 15 నిముషాల కాలంలో ఎన్ని ఇడ్లీలుతినగలరో రండి అన్నారట. ఈ పందెంలో షరాన్ అంగే అనే ఒకాయన ఇరవై తొమ్మిదిన్నర యిడ్లీలు తిని ప్రథమ స్థానం సంపాయిస్తే దేశికన్ అనే అతను 24న్నర యిడ్లీలు తిని రెండో స్థానం సంపాయించాడట.

దోమకు పళ్ళు నలభైఏడు !

దోమకు నలభై ఏడు పళ్ళుంటాయట. పెద్ద సైజు దోమకు మరన్ని పళ్ళుంటాయేమో !

భూగర్భ సంపద కోసం మానవుని అన్వేషణ !

భూగర్భ సంపదని వాడుకోవడం కోసం మానవుడు భూమిని అనాదిగా త్రవ్వనారంభించాడు. ఆనక ఈ పనిని దేశాలు ఆరంభించాయి. ప్రపంచ దేశాలన్నిటిలో యు. యస్. యస్. ఆర్. భూమిని చాలా లోతుకు త్రవ్విందట.. 1981లో కోటా పెనెన్సులాలో 36,089 అడుగుల లోతు వరకూ యీ దేశం త్రవ్విందట. యు. యస్. ఎ. 1974లో ఒక్లహామాలో 31,441 అడుగులు త్రవ్విందట.

మానభంగం చేస్తున్న కోతులు!

ఆదిలాబాద్ అడవులలోని కోతులలో కొన్ని పెద్ద సైజు కోతులు కట్టెలు కొట్టుకోడానికి వచ్చిన ఆడవారిని మానభంగంచేసి కామతృప్తిని పొందుతున్నాయట.

ఢిల్లీలో అవివాహిత హత్య !

ఢిల్లీ మోతిబాగ్ ప్లాట్లలో వుంటున్న 58 ఏళ్ల లక్ష్మిపూర్ణం అనే అవివాహితను ఆమె యింట్లోనే ఎవరో దారుణంగా చంపేశారట. ఆమె ఆకాశవాణిలో పని చేసి రిటైరయ్యిందట.

పదేళ్ల కుమార్తెని మానభంగం చేయబోయిన తండ్రి


బోయినపల్లికి చెందిన లంబాడా శంకర్ అనే అతను తప్పతాగి, ఆ మైకంలో యిల్లు చేరి, కళ్ళ ఎదుట కనుపించిన పదేళ్ళ కూతుర్ని మానభంగం చేయ ప్రయత్నిస్తే "నాన్నో" అని ఆ పిల్ల వేసిన గోలకు చుట్టు ప్రక్కలవారు జేరి ఆమెను రక్షించారట.

ప్రమాదవశాత్తు పడి బాలుడి మరణం !

ఉస్మానియా ఆసుపత్రిలో చేరిన 10 ఏళ్ళ మాజిద్‌ఖాన్ అనే కుర్రాడు ఓ పదడుగుల ఎత్తునుంచి ప్రమాదవశాత్తూ పడి చనిపోయాడట.

భార్య మరణం – భర్త ఆసుపత్రిపాలు !

హైదరాబాదులో 28 ఏళ్ళ సత్యనారాయణ, ఆయన భార్య 25 ఏళ్ళ విద్య అనునిత్యం ప్రతి చిన్న విషయంలోనూ ఘర్షణపడి భయంకరంగా



పోట్లాడుకునేవారట. ఒకనాటి పోట్లాట అనంతరం విద్య తన మీద కిరసనాయిలు పోసుకుని, తన భర్త మీదా పోసి, నిప్పంటించేసిందట. ఫలితంగా ఆమె చనిపోయిందట. అతడు ఆసుపత్రి పాలయ్యాడట. □

కామసేనువు


భోజా సత్యనారాయణ

"ఏడుత్తున్నావటే గవురితల్లి? ఏడకు... ఏడకు. ఏడిసి ఏటి సేత్తాం దానికి బూమిద నూకలు సెల్లిపోనాయి. ఒగమంతుని సెలవయింది. అది ఎల్లి పోయింది. మనసేతిలో ఏవుంది? అది మయిమ. ఊరుకో! ఏడకు. ఏడిసి ఏడిసి కల్లు పుల్లుపడిపోతాయిగాని సచ్చినోరు మల్లా తిరిగిరారుగందా!" అని రాజులమ్మ కట్టుకొయ్యకు కట్టివున్న అవుకి గడ్డివేసూ_ గొణుక్కొంటోంది. గౌరి రాజులమ్మవంక, దూడ కట్టుకొయ్య దగ్గర కనిపించక, కట్రాటవంకా మార్చి మార్చి చూసూ_ చెవులు ఆడిసూ_ంది.

దూడ చచ్చిపోయిన గౌరి హృదయ విదారకమయిన చూపులకు రాజులమ్మ గుండె తీవ్రంగా కలుంచింది. గుండె చెరువయింది. గౌరి శోకం తనకు మూడేళ్ళ క్రితం కలిగిన గర్భశోకం తిరగతోడింది. కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ బాధను దిగమింగి, "నీకు ఊసులు రాక అలా సూత్తున్నావు. నాను నోరుండి ఏటి సేసేను. సేతికి అందొచ్చిన సెట్టంత బిడ్డని ఆడిపెళ్లాన్ని గోదారి మింగేత్తె నానోరెట్టికొని ఏడిసాను అంతే! అంత తప్పించి ఏటి సెయ్య కలిగాను. గంగమ్మ తల్లి పేనాలు తీసేసుకుని ఇవతలికి తోసేసిన కొడుకు ఆడిపెళ్లాం కట్టెల్ని తీసుకొచ్చి కాటిలో బుగ్గిసేసి సేతులు కడుకొని కూకున్నానేగాని అల్ని తీసుకు రాగలిగేనా! నా బిడ్డడు కడుపున పుట్టిన సీతను సూసుకుని కొంత పూరటిల్లాను. దాని మీదే-పానాలెట్టుకున్నాను. నీకు తెలదటే గవురి, అప్పుడు నానెంత కుమిలి పోనానో అంసేత నాకు కడుపుతీపి తెల్సటే, నీ బాద. ఏటిసేత్తాం బతికిన్నాళ్ళు పెపంచంలో ఏటి జరుగుద్దో అది సూతూ_ కూకుండడం తప్ప మనమేటి సెయ్యగల్దుం"

"అయ్యో! ఎర్రితల్లి అట్టా దిక్కులు సూత్తావేటి. గడ్డితిను" అంటూ, గంగడోలు రాసూ_ రాజులమ్మ గౌరిని గోము చేసింది.

రాజులమ్మ గౌరి పొదుగు చూసింది. పొదుగు బిగిసి పురితో సన్నులు చేపొచ్చి కనిపించాయి. నిన్న మధ్యాహ్నం దూడ చచ్చిపోయిందన్న దిగులుతో రాత్రి పాలు పితకాలన్న ధ్యాసేలేదు. అలా జరిగినందుకు తనను తాను తిట్టుకుంది. నొచ్చుకుంటూ పాలముంత తేవటానికి గుడిశవైపు నడిసింది. రాజులమ్మని చూసి గౌరి అంబా!" అని అరుసూ_ కిందకి పైకి తల ఆడించి రమ్మన్నట్టుగా సైగ చేసింది.



రాజులమ్మ అగి "అగు తల్లి, ముంత తెత్తా పాలుతియ్యక సన్నకట్టులు సలుపుతున్నాయా, ఎర్రితల్లి" అని పాకలోనికి వెళ్ళి, పాలముంత తెచ్చి, చిరాకైక్షి ఎగదోసుకుని, అవు పొదుగుదగ్గర మొక్కలపీట మీద కూర్చుని, నీళ్ళతో సన్నకత్తులు కడిగి చేపదీసింది గౌరి కదలలేదు. వేగం పాలు తీసెయ్యమన్నట్టు నుంచుంది.

పాలుపితికి, గౌరి వెన్నుమీద తడిచేయి రాసి తట్టింది. పిడకలు దాయిలికి అగ్గి ముట్టించి, పాలసట్టి దానిమీద పెట్టి, సద్ది అన్నంతిని, మజ్జిగ కుండను గంపలోపెట్టి, నెత్తిమీద చుట్టకుదురు పెట్టుకొని దానిమీద గంప పెట్టుకొని, ఒక చేత్తో గంప పట్టుకుని, రెండో చేత్తో కర్రపట్టుకుని ముందుకు నడిచింది రాజులమ్మ.

* * * * *

మార్కెటు సెంటరు మర్రిచెట్టు నీడలో రాజులమ్మ నెత్తిమీదున్న గంప దించుకుని, చెట్టు మొదట వున్న కుదిటిలో పెట్టింది. ప్రక్కన వున్న బఠానీల కొట్టు బసవయ్యతో కడవను చూస్తూ వుండమని చెప్పి, మరో కడవ పట్టుకొని ఎదురుగా ఉన్న నూతి దగ్గరకు వెళ్ళింది. కుండనిండా మంచినీళ్ళు తెచ్చి దగ్గర పెట్టుకొని కూర్చొని, గ్లాసులు ప్రక్కన పెట్టి బేరానికి ఉపక్రమించింది.

ఆ ఊరివారు. మార్కెట్టువారు రాజులమ్మ దగ్గర మజ్జిగ కొనుక్కొని పట్టుకు పోతుంటారు. ఆ మజ్జిగకు అంత ప్రత్యేకత వుంది. రాజులమ్మ మజ్జిగలో నీళ్ళు ఎక్కువగా కలపదు, తగు మాత్రం నీళ్ళు కలపడంవల్ల మజ్జిగ చిక్కగాను, కమ్మగాను వుంటుంది. మజ్జిగ కొనుక్కొనేవారు, "రాజులమ్మా మజ్జిగ ఇంత కమ్మగా వుంటుంది. ఏం కలుపుతావు" అని అడుగుతారు.

"అది కాపు కాయడంలో వత్తాది. నానేమి కలపను బాబయ్యా!" అంటూ నవ్వు మొహంతో సమాధాన మిస్తుంది. ఆ కబురూ, ఈ కబురూ చెబుతూనే మజ్జిగ గంటలో అమ్మేస్తుంది. ఒకరోజు చెట్టుక్రింద రాజులమ్మ కనిపించకపోతే, అలవాటుగా వచ్చే వాళ్ళంతా వెర్రెత్తిపోయి ప్రక్కనే వున్న బసవయ్యను అడుగుతూ వుంటారు. అతనికి మాత్రం రాజులమ్మ ఎందుకు రాలేదో ఏం తెలుసు? "నాకూ తెలీదయ్యా" అని సమాధానం చెప్పలేక సతమతమవుతూ వుంటాడు.

అదికాక పోయినా రాజులమ్మ కూడా ఎంతో వీలుకాని పరిస్థితి వుంటేగాని బజారుకు వెళ్ళడం మానదు. అయినా మజ్జిగ అమ్మితేనే కదా రోజుగడిచేది. కొద్దిపాటి జ్వరాన్ని రాజులమ్మ లెక్కచేయదు. ఎవరితోనూ చెప్పుకోదు. తట్ట ఎత్తుకోవలసిందే. నిన్న రాత్రి ఆవుపాలు పితకక తన ఖాతాలు పోతాయని రాత్రి పాలుకొని కాసి, తోడెట్టింది.

మనవరాలు సీత ఆ వూరు బడిలో మూడవ తరగతి చదువుతుంది. సీతని చదివించాలని రాజులమ్మకు లేదు. టీచరమ్మ సీతను చదివించమని చదివిస్తే వచ్చేలాభాలు తెలియ చేసిన గురించి రాజులమ్మ సీత చదువుపట్ల ఆసక్తి కనపరచడం మొద లెట్టింది. "మాలాటోళ్ళకు సదువేటి!" అనుకునే రాజులమ్మ" మాలాటోరు సదువుకోవాల. సదువుకోవచ్చు" అని తెలుసుకుంద.

దానితో రాజులమ్మ మనసుమారిపోయింది. గౌరి సంరక్షణకు సీత అభివృద్ధికీ, తన శక్తినంతా కేంద్రీకరిస్తూంది. రాజులమ్మ ఆలోచనలు ఎప్పుడూ ఆ ఇద్దరి చుట్టూ తిరుగుతూ వుంటాయి. గౌరికి దిష్టి తగిలిందనిపిస్తే, గౌరితో పాటు సీతకి దిష్టితీస్తుంది. సీతకి దిష్టి తగిలిందనిపిస్తే, సీతతో పాటు గౌరికి కూడా దిష్టి తీసేది. ఇద్దరినీ తన రెండు కళ్ళులా చూసుకుంటుంది.

అరవై సంవత్సరాలు పైబడిన రాజులమ్మలో సత్తువ సన్నగిల్లినా ఇంకా ఆ రెండు జీవాల కోసం ప్రాకులాడుతూనే వుంది. రెక్కాడితేగాని డొక్కనిండని తన బ్రతుకును గురించి అప్పుడప్పుడూ తిట్టుకుంటుంది. రాజులమ్మకి ఈ మధ్య గుండెపోటు వస్తోంది. దానికి చికిత్స చేయిస్తే తన మనవరాలికి కూడ బెట్టే డబ్బు తక్కువ అవుతుందని మందు తీసుకోకుండా అలాగే కాలాన్ని నీరసంగా ఈడ్చుతోంది.


* * * * *

మజ్జిగ త్వరగా అమ్ముడయింది. కడవ, గ్లాసులు కడిగి గంపలో సర్దింది. చిక్కంలో ఉన్న చిల్లరంతా పేర్చి లెక్క పెట్టుకుంది. ఆ రోజు అమ్మకం పదమూడు రూపాయలన్నర. చిక్కంలో వున్న కాగితాలు కూడా తీసి లెక్కపెట్టి పదహారు రూపాయలు అనుకుంది. "మొత్తం ఇరువై తొమ్మిదిన్నర' అనుకుంది. అందులో పదిరూపాయలు టీచరమ్మకివ్వాలి మిగతా డబ్బుతో సీతకి గౌను, పరికిణీ, ఆవుకికొంటు బియ్యం, వంట సామాగ్రి కొనాలనుకుంది. మనవరాలు భవిష్యత్తు కోసం టీచరమ్మ దగ్గర సొమ్ముదాస్తుంది. చిక్కం బొడ్డు దగ్గర దోపుకుని తట్ట నెత్తిన పెట్టుకొని కర్రపట్టుకొని బసవయ్యతో వెళ్ళివస్తానని చెప్పి, ముందుకు నడిచిం.

"పిల్లది బళ్లో సదువుతుండగా సూల్లేదు. ఈయేల సూత్తేనో!" అని అనుకుంటూనే బడివైపు నడిచింది.

బడిదగ్గరకు వచ్చిన రాజులమ్మకి లోపలనుంచి





పిల్లల అలికిడి వినిపించింది. తట్ట దింపకుండానే బడిమెట్లు ఎక్కింది. మెల్లగా అడుగుల్ువేస్తూ వరండాలోకి వెళ్లింది. అక్కడ ఉన్న గది గుమ్మం దగ్గర నుంచొని లోపలికి చూస్తోంది. గదిలో పిల్లలు బల్లల మీద కూర్చుని వున్నారు. వాళ్ళకు ఎదురుగా టీచరమ్మ టేబిలు దగ్గర కుర్చీలో కూర్చుంది. టేబిలు దగ్గర సీత నిలబడి పుస్తకంలో పాఠం చదువుతుంటే, మిగతా పిల్లలు శ్రద్ధగా వింటున్నారు.

"ఇదే కాబోలు పాఠాలు సెప్పడం అంటే ఆ పిల్లలందరికంటే తన మనవరాలు బాగా సెదువు తుందేమో! అందుకే దానిసేత టీసరమ్మగారు సదివిత్తున్నారు సీత ఎంత బాగా సదువుతుంది" అని మనవరాలువంక రాజులమ్మ ముచ్చటగా చూస్తోంది.

పాఠాల దీక్షలో పడి రాజులమ్మ రాకను ఎవరూ గుర్తించలేదు. సీత చదివినదానికి టీచరమ్మ "ఊ" అని ఊ కొడతూ మధ్య మధ్య, 'అలాకాదు ఇలా చదవాలి' అని చెబుతూంది.

మనవరాలు చదివే తీరు విధానం, టీచరమ్మ చెప్పే తీరు, అవేమి అర్థం కాకపోయినా, వింతగా ఆనందంగా చూస్తుంది రాజులమ్మ గంటకొట్టగానే పిల్లలు బిలబిలా గోల చేస్తూ పుస్తకాలు పట్టుకొని బయటకు పరుగెడుతున్నారు

"సైలెన్సు! అల్లరి చేయ్యకుండా నిశ్శబ్దంగా వెళ్ళండి" అంటూ టీచరమ్మ గుమ్మం వంక చూసింది ఆమెకు రాజులమ్మ కనిపించింది "రాజులమ్మా! ఏమిటి ఇలా వచ్చేవు. సీతకోసమా!" అని అడిగింది.

"అవునండమ్మగోరూ! బజారు పని బేగో అయిపోయింది సీత బళ్ళో ఎలా సదువుతున్నాదో సూడాలనొచ్చే!

టీచరమ్మ నవ్వి, "బడి విడిచి పెట్టేం" అని నొచ్చుకుంది.

"సీత సదువుకోడం ఇన్నానమ్మా! సానా బాగా సదువుతున్నాది."

"నీ మనవరాలు తెలివైంది రాజులమ్మా! తరగతిలో అందరికంటే బాగా చదువుతుంది. నేను ఒకపాఠం చెపితే సీత రెండవ పాఠం కూడా చదువుతుంది దాని చదువు గురించి నీవు చూడవసరంలేదు' అని చెబుతుంటే రాజులమ్మకు వొడిలో డబ్బుమూట పడినంత ఆనంద పడింది

"అంతా మి దయమ్మగోరూ! అయ్యో! అమ్మాలేంది దానికి కూడూ, గుడ్డా పెట్టించి సదువు సెబుతున్నారు'

"వీళ్ళకయ్యే ఖర్చు నాదికాదు అంతా ప్రభుత్వం సొమ్ము" అంది టీచరమ్మ.

'అయన్ని మాకేటి తెల్సమ్మా!.దిక్కూ మొక్కూలేని పిల్లల్ను ఆదరించి సదువు సెపుతున్న మాలచ్చివని మావు సెపుకుంటున్నామమ్మా!'

'అంతా మి భ్రమ "

"మి మేలు ఈ జనమలో తీర్చుకోలేనమ్మా! అయ్యో! మజ్జిగంతా అయిపోనాదే ఒక గళాసేనా మజ్జిగ మికిచ్చుకోనాకి! రేపుటేల సిక్కటి పెరుగుబిళ్ళ మా సీతతో పంపుతా అదే మికు బగుమాన మనుకోండి. అంతకన్నా నేనే మిచ్చుకోగల్ను మికు' అంది రాజులమ్మ

టీచరమ్మ డ్రాయరు మీద పుస్తకాలు సొరుగులో సర్దుతూనే రాజులమ్మతో మాట్లాడుతూంది ఆ ఇద్దరి మాటలూ సీత వింటూంది. రాజులమ్మ తట్టదించుకుని, లోపలికివచ్చి, సీత బుగ్గలు పట్టుకొని ఆ చేతిని ముద్దెట్టుకుంది. చిక్కంలోంచి పదిరూపాయలు తీసి, టీచరమ్మకిచ్చింది.

"నీ కడుపు మాడ్చుకుని మనవరాలకు డబ్బు కూడ. బెడుతున్నావు రాజులమ్మా!"

"ఎండుపోయే సెట్టుకు నీరెందుకమ్మా! పెరిగే మొక్కకి కావాలిగాని"

"నీ ఆరోగ్యం బాగుంటేనే నీ మనవరాలికి మంచి చెడ్డలు చూడగలుగుతావు" అని టీచరమ్మ లేచి నిలబడింది

"మా సీత బాగోగులు గురించి నాకు బెంగలేదమ్మా సత్తమ్మ కియ్యవలసిన బాకీ నా గుండెలమీద కుంపటిలా వుందమ్మగోరూ!"

"సగం అప్పుతీర్చేవుగా! మిగతాది కూడా తీర్చేస్తావు దాని గురించి మనసు పాడుచేసుకోకు" అంటూ బయటకు నడుస్తున్న టీచరమ్మను రాజులమ్మ, గొడుగు ప్లాస్కు పట్టుకుని సీత అనుసరించారు.

* * * *

ఇంటికి వచ్చిన రాజులమ్మకి ఆవు కనిపించగానే దానికి కొంటు, సీతకి గౌను, పరికిణీ కొనడం మరిచి పోయిన గురించి నొచ్చుకుంది దాయిలుమీదున్న పాలసట్టి దింపి గదిలోకి పట్టుకు వెళ్లింది. పాలుతోడెట్టటానికి అలమారులో ముంతలో దాసిన పెరుగు బిళ్ళ తీసి, పాలసట్టిలో పోసి దానిమీధ మూకిడి మూతపెట్టి, తలుపుగొళ్లెంపెట్టి తాళం వేసింది ఆవుకి నీళ్లుపెట్టి, గడ్డివేసి, బొడ్డు దగ్గర చిక్కం తడుముకుని, గోనెసంచి పట్టుకుని రాజులమ్మ బయటకు నడిచింది

* * * * *

రోజులు 'యధాలాపంగా గడిచిపోతున్నాయి బయట నుంచి ఇంటికి వచ్చిన రాజులమ్మ సీతమీద కేకలు వేస్తున్న సత్తెమ్మ కనిపించింది సీత ఎంతో నెమ్మదిగా ఏదో చెబుతొంటే సత్తెమ్మ చేతులు విసురుతూ సీతమీదకు వెళ్ళటం చూసిన రాజులమ్మకు కోపం ఆగలేదు

సత్తమ్మా ఆగు!" అంటూ గట్టిగా అరచింది

సత్తెమ్మ చట్టున వెనక్కు తిరిగి,"అంతగట్టిగా అరుస్తావేవమ్మా! నీ అరుపులకు బెదిరే వాళ్ళెవరూ లేరిక్కడ. అప్పున్న దానివి అణిగి మణిగి ఉండాలేగాని అరవకూడదు. మీ మామ్మ ఎక్కడుందే అని అడిగితే ఈ గుంట పెడుసు కబురులు చెబుతుంది ఇదంటే నేను పడాలా? వేలెడు లేదు!" అని సత్తెమ్మ ఏమేమో సీతని తిట్టడం మొదలెట్టింది

"దానికేం తెలుసు? దానినెందుకలా నీ నోట్లో పడేసు కొంటావు? దాని నేమనమాకు" అంది రాజులమ్మ

"ఎవరు ఎవరిని ఏమి అనలేదు. అది అలా వుంచు నా సొమ్ము సంగతి ఏటో తేల్చు. నాకు డబ్బు అవసరం. ఇప్పుడు కావాలి" అని నిగ్గదీసి అడిగింది.


"ఇత్తాను ఇయ్యక పోతే నువ్వూరుకుంటావా. కిందటి నెలేగందా నూరు జమకట్టాను. కూసింత ఓపిక పట్టు" అంది రాజులమ్మ.

"పడతా, పడతా, ఓపిక పట్టనూ..... అప్పు పుచ్చుకునేటప్పుడు బతిమాలతారు. తీరమని అడిగితే మేమేదో పీక్కు తింటున్నట్లు మాట్లాడుతారు. నీకొడుకు కోడలు సెవాల్ని కాల్చడానికి డబ్బు లేదని కాళ్ళూ వేళ్ల పడతే యిచ్చేను"

'అందుకే కదమ్మా! వడ్డీకడుతూ, అసల్లోది సగం డబ్బుకూడా యిచ్చేను. తక్కిన సొమ్ము కూడా కొంత వోపిక పడతే అది కూడా యిచ్చుకుంటా!"

"వోపిక పట్టబట్టే ఇంతకాలం ఆగాను. ఇప్పుడు డబ్బవసరం ఇప్పుడు కావాలి."

"ఇలా పీకి మీద కూకుంటే నేనేం సేయను ఇంటి





కలల అలల మంచు తెరలంత పల్చన

పొగమంచుకన్నా పల్చన, ఎగిరే ఈకకన్నా తేలిక, అదే మీరు కోరే నిశ్చింత నిస్తుంది. డ్యూరెక్స్ ఫెదర్ లైట్ అంతఃరాష్ట్రీయ కాండోము లిప్పుడు ఇండియాలో లభిస్తున్నాయి.

ప్రపంచానికి తెలిసిన అతి తేలికైన, సుప్రీతమైన సంరక్షతను తెలిసికోవడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

అతి పల్చనిది

డ్యూరెక్స్ ఫెదర్‌లైట్

ఇది జగమెరిగిన గొప్ప అనుభవం.

మిద అప్పు పూర్చించడానికి నలుగురు కాళ్ళు అట్టుకున్నా కుదరలేదు. రెక్కల మిద కూడ బెట్టాలగదా నీకు తెలవందే వుంది. కూడ బెట్టి కూడ బెట్టి నీకే యిత్తున్నాగా" నచ్చ చెప్ప టానికి ఎంతో ప్రయత్నించింది రాజులమ్మ కాని ససేమిరా వీల్లేదంది సత్తెమ్మ. బాకి ఇస్తేగాని కదలనని మొండి కెత్తింది. ఇంతలో సీత ఏదో చెప్పబోతే సత్తెమ్మ ఆ పిల్లని దూరంగా తోసింది. అది చూసి కూడా రాజులమ్మ సహించింది. అమె చేతులు పట్టుకుని బ్రతిమాలింది రాజులమ్మ అమె ప్రాధేయ పడిన కొలదీ సత్తెమ్మ మరింత బిగిసి పోయింది.

అదును కోసం ఎదురు చూస్తున్న రామయ్య రాజులమ్మ దగ్గరకు వచ్చాడు. ఏమిటి గొడవ అంటూ విషయం తెలుసుకున్నాడు రామయ్యను చూడగానే రాజులమ్మకి ఆశ్చర్యం వేసింది. ఎన్నడూ రాని వాడు ఇలా వచ్చేసరికి. అయన పరిష్కారం చెపుతాడేమో నని రాజులమ్మ అతని వంక ఆశగా చూసింది.

సత్తెమ్మ చెప్పిన దంతా విన్న రామయ్య, "అప్పు పుచ్చుకున్న తరువాత తీర్చక పోతే ఊరుకుంటారా రాజులమ్మా!" అని అన్నాడు.

"రావయ్య బాబూ! నా ఇంటి మిద మూడొందలు సర్దు బాబూ! సచ్చి నీకడుపున పుడతా" అంది రాజులమ్మ దీనంగా చూస్తూ.

"అపదలో వున్న వాళ్లను ఆదుకోవడం ధర్మం ప్రస్తుతానికి నా దగ్గర చిల్లి గవ్వలేదు. కాని నీ బాధ చూడలేక పోతున్నాను. సరే అమ్మాయి బాపతు సొమ్ము ఉంది. దానిని సర్దుతానులే!" అన్నాడు రామయ్య.

రాజులమ్మకు పోయిన ప్రాణం వచ్చినట్టయింది. "మరెయితే ఇప్పుడే కాగితం రాయించేద్దాం. సీతా!" సీత పలకలేదు. మళ్లీ పిలిచింది

"ఇంటి మిద అయితే డబ్బు ఇవ్వడం కుదరదు" అన్నాడు రామయ్య

"ఎలామరి, ఏటి సెయ్యాలి' అని రాజులమ్మ అడిగింది

"రాజులమ్మా! నేను చెప్పినట్టు నీవు ఇంటేని బాకి

కామధేనువు

పోను ఇంకా సొమ్ము మిగులు తుంది దానితో బియ్యం కొట్టు పెట్టుకొని బ్రతుకుదువుగాని" అని చెప్పాడు.

"ఏటి సెయ్యమంటారు?"

"నీ అవుకు వెయ్యి రూపాయలిస్తాను. కాదు కూడదంటె ఇంకో రెండొందలు ఇస్తాను ఏమంటావు" అన్నాడు

రాజులమ్మకు గుండె ఆగిపోతున్నట్టు అనిపించింది. ఆ నాడు పశుప్రదర్శనానికి తీసుకు వెళ్ళవద్దన్నా వినకుండా టీచరమ్మ గౌరిని తీసుకు వెళ్ళింది. రాజులమ్మకు సుతరామం ఇష్టం లేదు పదిమందిలో గౌరిని నిలబెడితే దిష్టి తగులు తుందని గౌరికి దిష్టి తగులుతే దానిమిద బ్రతికే తమ బ్రతుకుల్లో చిక్కులు ఏర్పడతాయని కాని రాజులమ్మతో బహుమతి వస్తే డబ్బు వస్తుందని. నచ్చ చెప్పి టీచరమ్మ గౌరిని ప్రదర్శనలో అవుల పాల పోటిలో నిలబెట్టింది.

టీచరమ్మ చెప్పినట్టు గౌరికి ప్రదర్శన పాల పోటి ప్రధమ బహుమతిగా 116 రూపాయలు, జాతిలో వెండిగంట వచ్చేయి. అరోజే రామయ్య గౌరిని తన కిచ్చెయ్య మని అడిగాడు. అప్పుడు అతను సరదాపడి అడిగాడని ఊరుకుంది రాజులమ్మ కాని తన అవు మిద రామయ్య నిగాతో ఉన్నాడని. రామయ్య సత్తెమ్మతో చేతులు కలిపి ఆడుతున్న నాటకమని గ్రహించుకుంది రాజులమ్మ.

"ఏటి రాజులమ్మా! ఇంకా అలోసిత్తా వేటి రావయ్య గోరంత టోరొచ్చి. ఎంతో ధర అవుకిత్తానంటె వెనకాడతావే" అని చెప్పింది సత్తెమ్మ

రాజులమ్మ పిచ్చిదానిలా చూసింది రామయ్యను, సత్తెమ్మను మార్చి మార్చి చూసి, "గవురిని అమ్మను" అని అరిచింది

"నువు మొండి కెత్తితే నేనూరుకోను గవురిని రావయ్య గోరికి వప్పసెప్పు" అని కర్కశంగా అంది సత్తెమ్మ.

"రావయ్య బాబూ! నా గవురిని తోలికెల్లి మా నోటికాడ కూడదగొట్టకు బాబూ!" అని దీనంగా అడిగింది రాజులమ్మ

నాదేముంది. మిరు అమ్మితే అవును కొంటాను లేకపోతె వెళ్ళిపోతాను" అన్నాడు రామయ్య

'రావయ్య గోరూ' అవును మికమ్ముతాను నా బాకి మిరు జమకట్టండి" అని చెప్ప సత్తెమ్మ గౌరికన్నె తాడు కట్టు కొయ్య నుండి విసురుగా లాగింది

రాజులమ్మ ఏడుస్తూ అడ్డు పడింది. సత్తెమ్మ ఆమెను త్రోసి, రామయ్యకు తాడు అందించింది. రాజులమ్మ నేల మిద వెల్లకిల్లా పడిపోయింది గౌరికి అడ్డంగా. రామయ్య ముందుకు లాగుతుంటె, గౌరి వెనక్కి లాగుతూంది.

సీత వెళ్లి టీచరమ్మను తీసుకు వచ్చింది. టీచరమ్మ అక్కడ సంఘటన చూసి నిర్ఘాంత పోయింది 'వేటకు వెళ్లిన విశ్వామిత్ర మహారాజు, వసిష్టముని ఆశ్రమంలో ఉన్న కామధేనువును చూసి, కన్నుపడ్డట్టు. పశు ప్రదర్శనలో గౌరికి బహుమతి రావడం రామయ్యకు కన్ను కుట్టింది. అనవసరంగా గౌరిని ప్రదర్శనలో ఎందుకు పెట్టానా!' అనుకుని బాధపడింది టీచరమ్మ ఎరను చూపి చేపను పట్టినట్టు. రామయ్య సత్తెమ్మను అసరా చేసుకుని వచ్చాడని గ్రహించింది టీచరమ్మ. గౌరిని రక్షించె విధానం ఏమిటని ఆలోచించిన టీచరమ్మకి ఏదో జ్ఞాపకం వచ్చినట్టు ఆనందించి . మళ్లీ అంతలోనే ముఖంలో క్రోధరేఖలుతో, "రామయ్య గారూ! గౌరిని తీసుకు వెళితే మి చెతులకు బేడిలు పడతాయి". అంది టీచరమ్మ

"మేవు దొంగ సాటున తోలుకు ఎల్లడంలేదు. పది మందిలోనూ , రావయ్య గోరికి నా బాకికి గవురిని అమ్మివేసాను. మా నేతులకు సంకెల్లు ఎందు కేత్తారు' అని దిమాగా చెప్పింది సత్తెమ్మ.

"అమ్మడానికి సత్తెమ్మ ఎవరు. కొనడానికి రామయ్యగా రెవరు ఆ ఆవుని ప్రభుత్వం సబ్సిడీలో రాజులమ్మ కిచ్చింది దానిని అమ్మే హక్కు కాని, కొనే హక్కుగాని ఎవరికిలేదు మిరు బలవంతాన గౌరిని తీసుకు వెళితే ప్రభుత్వం వారు మి చెతులకు సంకెళ్ళు వేస్తారు" అని టీచరమ్మ చెప్పగానే రామయ్య చేతిలో తాడు క్రిందపడింది


"మరి నా బాకి మాట" సత్తెమ్మగొంతు జీరపోయింది

"రాజులమ్మను అడుగు" అంది టీచరమ్మ

సత్తెమ్మ రాజులమ్మ వంక చూస్తూ, "రాజులమ్మా! మాటా మంతి లేకుండా నేల మీద తొంగుంటె బాకి పోతుందనుకున్నావా! లేచి, నా బాకి మాట సెప్పు" అంది.

రాజులమ్మ సమాధాన మివ్వలేదు.

సత్తెమ్మ రాజులమ్మ దగ్గరకు వెళ్ళి, ఆమె ముక్కు దగ్గర వేలు పెట్టి చూసి,"నా గొంతుకోసి ఎల్లి పోయావా రాజులమ్మా!" అని సత్తెమ్మ శిరసు బాదుకుంది గౌరి రాజులమ్మ పాదాలను కన్నీరుతో నాకుతూంది □




సీక్రెట్ ఏజంట్
విక్రమ్
దిలీప్ కదమ్
మోహన్
14
పడవవాడు కౌంటర్ మీద ఒక చిన్న డబ్బా పెట్టి వెళ్ళిపోయాడు.
31/14
విక్రమ్ చాలా మామూలుగా దాన్ని తీసుకుని జేబులో వేసుకున్నాడు.
బయటికి వస్తూ విక్రమ్ కావాలనే జైలు ప్రధానాధికారి అక్బర్‌ని ఢీ కొట్టాడు.
అయిదు నిమిషాలలో పురుమల గదికి రండి.
సరే
పురుమల గదిలో –
మిస్టర్ కపూర్ సరుకు బాగుంది. నా పై అధికారులు తప్పకుండా మెచ్చుకుంటారు.
మీపై అధికారులా? ఎంత మంది?
ఇద్దరు. కాప్టెన్ కాబ్లా, లెఫ్టినెంట్ సీమా. రండి వెళదాం.
పోత ఇనుముతో చేసిన బ్రహ్మాండమైన జైలుగేట్ల వద్దకు చేరుకున్నారు.
నేనే, గేటు తియ్యి.
అలాగే సర్!
ఇంకా కొంత సేపు కారులో వెళ్ళిన తర్వాత వాళ్ళు మరో కటకటాల గేటు దగ్గరికి చేరుకున్నారు. దానిని పని చేయించే మర గోడలో నే అమర్చబడి ఉంది.
© RANG REKHA FEATURES PVT. LTD. 1983
జైలు కార్యాలయంలో
మిస్టర్ కపూర్, వీరు కాప్టెన్ కాబ్లా, లెఫ్టినెంట్ సీమా.
మొదటిసారి మీ సరుకుని ఎప్పుడు అందిస్తారు?
మొట్టమొదట నేను ఖైదీలని చూడాలి. ఆ తర్వాతే హోటల్‌కి వెళ్ళి సరుకు తెస్తాను.
(ఇంకా ఉంది)

ఈ ఏడు శోభన్‌బాబు చిత్రాల్లో వెరైటీ గల చిత్రం జైలుపక్షి

1986 లో శోభన్‌బాబు నటించిన చిత్రాలలో 'జైలుపక్షి' అగ్రశ్రేణి చిత్రం కాగలదని నా నమ్మకం... అన్నారు శ్రీ సారథీ స్టూడియోస్ అధినేతలలో ఒకరైన పి. శశిభూషణ్ –

హిట్ చిత్రాల కథా రచయిత 'కలైమణి' దగ్గర ఈ 'జైలుపక్షి' కథ కొన్ననాడే ఈ చిత్రంలో హీరో పాత్రను శోభన్‌బాబు ధరిస్తే బాగుంటుందని మేమంతా అభిప్రాయపడ్డాం! శోభన్‌బాబు కూడా కథ విన్న తర్వాతనే... అతి తక్కువ సమయంలో మా కోరికను అంగికరించి ... కాల్‌షీట్లు ఇవ్వడం జరిగింది. ఈ కాల్‌షీట్లు యివ్వడంలో మాకు సహకరించిన శోభన్‌బాబు నిర్మాతలకు మేము కృతజ్ఞతలు చెప్పుకోవలసిన అవసరం వుంది – అన్నారు శశిభూషణ్.

కలైమణి తమిళ కథకు... తెలుగులో మేం తీసిన కథకు చాలా మార్పులు వున్నాయి – పరుచూరి సోదరులు ఈ కథ మీద చాలా కృషి చేశారు – వారికి గల బిజీని దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే ... మాకు చాలా సమయాన్ని కేటాయించారని చెప్పక తప్పదు! ముఖ్యంగా చివరిలో వచ్చే కోర్టు సీన్‌లు వారు నాలుగైదుసార్లు తిరిగి వ్రాయడం జరిగింది! – అన్నారు నిర్మాత.

దర్శకుడు కోడి రామకృష్ణ ... ఛాయా దర్శకుడు గోపాలరెడ్డి మిత్రులే అయినప్పటికీ జైలుపక్షి చిత్రంలోనే తొలిసారిగా కలిసి పని చేయడం జరిగింది – నేను చెప్పడం కంటే... రేపు మీరు చిత్రం చూసినప్పుడు వారెంత కృషి చేశారో మీకు అర్థం అవుతుంది! – అని చెప్పారు నిర్మాత శశిభూషణ్.

జూలై 9న ప్రారంభించిన యీ చిత్రం షూటింగ్ జరిగిన రోజులు లెక్క చూసుకుంటే ... తక్కువ రోజుల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం అని అనుకుంటున్నాను – కాకపోతే .... చిత్రం రచనకు ... పాటలకు... రికార్డింగ్‌కు ఎక్కువ రోజులు పని చెయ్యడం జరిగింది! ఆ కృషికి ఫలితం చిత్రం చూస్తున్నప్పుడు నాకు బాగా కనిపించింది...అని వివరించారు – నిర్మాత శశిభూషణ్.

జైలుపక్షిలో ముఖ్యమైన పాత్రలు :

శోభన్‌బాబు : నిజాయితీ కోసం ... ప్రాణాలను కూడా లెక్క చెయ్యని పోలీసు అధికారి. ఎంత గొప్పవాడయినా తప్పు చేస్తే మాత్రం బేడీలు వేసి తీసుకు పోగల ధైర్యవంతుడు! ఒక రాజకీయ నాయకుణ్ణి ఢీ కొంటాడు! దాని పర్యవసానం ఏమైంది అనేదే ఈ చిత్రం కథ...

రాధిక : దిక్కూ మొక్కూ లేని అల్లరి ఆడపిల్ల! జైలుకెళ్లడం సరదా! కోర్టుకు వెళ్లడం హాబీ! ఏ జైలులో ఎటువంటి భోజనం పెడతారో... రీసెర్చి చేస్తూ వుంటుంది...

రావుగోపాలరావు : ప్రముఖ న్యాయవాది! నీతికి విలువలేదని ... నిజం చెప్పడానికి వీలులేదని ... న్యాయాన్ని రక్షించే అవకాశం లేదని .. ఆ వృత్తిని మానుకొని.... మందు తీసుకుంటూ ... మత్తులో జీవితాన్ని గడుపుతున్న మహోన్నత వ్యక్తి...

బేబి షాలిని : హీరోకి కూతురు. తల్లిలేని ఆడపిల్ల. తండ్రికి మళ్లీ పెళ్లి చేసి ... తనకి అమ్మని తెచ్చుకోవాలని సరదా పడుతుంది. పూజలు చేస్తుంది! ఆ పూజలు ఎలా ఫలించాయో చిత్రంలోనే చూడాలి–

"జైలు పక్షి"లో శోభన్‌బాబు, సుమలత





"ప్రెసిడెంటుగారి అ



వేలు, నూతన్‌ప్రసాద్ : ఇద్దరూ కానిస్టేబుల్స్. దిక్కూ మొక్కూ లేని కొండ ప్రాంతంలో నుంచి బదిలీ కోసం ... ఆ వూరి పెద్ద వుంచుకున్న వుంపుడుకత్తెను కాకాపడుతూ వుండే హాస్య జంట.

కృష్ణారావు : నూతన నటుడు – వాణిజ్య రంగంలో పేరు ప్రఖ్యాతులు గల ప్రతిభావంతుడు



...బ్బాయి"లో సుహాసిని

ప్రధమంగా ఈ చిత్రంలో విలన్ పాత్రను ధరించారు.

కృష్ణవేణి : ఒక ప్రజానాయకునికి ఉంపుడుగత్తెగా వుంటున్న చిన్నిల్లు చిన్నది! అందంగా కనిపించిన హీరోని కూడా వలలో వేసుకోబోయి... బోనులో చిక్కుకుంటుంది!

వీరుగాక ప్రత్యేక పాత్రల్లో సుమలత, బాలాజీ,

అల్లురామలింగయ్య, సాక్షి రంగారావు, రాజ్‌వర్మ, నిర్మల, వంకాయల, పి. జె. శర్మ మొదలైన వారు ఈ చిత్రంలో నటించారు.

కలైమణి కథ: పరచూరి బ్రదర్స్ మాటలు, మహదేవన్ సంగీతం, గోపాల్‌రెడ్డి ఛాయ సురేష్ తాత కూర్పు, భాస్కరరాజు కళ, జూడో రత్నం ఫైట్సు సమకూర్చారు.

డాక్టర్ సినారె, సీతారామశాస్త్రి పాటలు రాశారు.

ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేస్తున్నట్టు నిర్మాత శశిభూషణ్ చెప్పారు. నవయుగ ద్వారా విడుదల.

"మనవడొస్తున్నాడు"లో అర్జున్

"ఇదొక ప్రణయగాథ. ఓ అమ్మాయి. ఓ అబ్బాయి ప్రేమించుకున్నారు. అమ్మాయికి కాస్త పొగరు. ఆ పొగరును అణిచి, ఆ అబ్బాయితో వివాహం జరిపిస్తాడతని తాతయ్య. అనూహ్యమైన మలుపులున్న చిత్రం," అన్నారు కోడిరామకృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో హీరో అర్జున్ ఆత్మీయుడు కోవై మణి నిర్మించే కె. వి. ఎం. ఎంటర్‌ప్రైసెస్ వారిపై చిత్రంలో అర్జున్, సత్యనారాయణ, వేలు, వై. విజయ, నాయికగా రూపిణి అనే తార నటిస్తారు: "డిసెంబర్ 6 న పాటల రికార్డింగ్. జనవరినుంచి మార్చివరకు షూటింగ్," అన్నారు సమర్పకులు రాయపరాజు. రాజా సుబ్రహ్మణ్యం కథకు గణేష్ పాత్రో సంభాషణల కర్త. సి. నారాయణరెడ్డి గీతాలకు కె. వి. మహదేవన్ స్వరకర్త. పి. లక్ష్మణ్ ఛాయ, తాతా సురేష్ కూర్పు నిర్వహిస్తారు.

వంగవీటి మోహనరంగారావు చిత్రం "చైతన్య రధం"

"సమకాలీన సాంఘిక, రాజకీయ పరిస్థితులపై సెటైర్. డిసెంబర్ 10 నుంచి రాజమండ్రి, విజయవాడ పరిసరాలో షూటింగ్. విజయవాడలో ఒక బ్రహ్మాండమైన ఊరేగింపుతో ఒక పాటను చిత్రీకరిస్తాం," అన్నారు ధవళసత్యం. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ప్రముఖ రాజకీయ నాయకుడు, విజయవాడ కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు వంగవీటి మోహనరంగారావు సారథ్యంలో వంగవీటి రత్నకుమారి నిర్మించే రాధా మిత్ర మండలి మూవీస్ వారి "చైతన్య రథం"లో భానుచందర్, శరత్‌బాబు, సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, వేలు, కల్పన, షావుకారు జానకి వగైరా నటవర్గం. జె. వి. రాఘవులు స్వరకల్పనలో జాలాది, ఇంద్రగంటి శ్రీకాంత్ శర్మ, గోపి గీతాలు రాశారు. ప్రొడక్షన్: ధవళ చిన్నారావు.

వంశీ దర్శకత్వంలో రమేష్

"సస్పెన్స్‌తో పాటు యాక్షన్ ఉంటుంది. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు షూటింగ్," అన్నారు వంశీ. ఈయన దర్శకత్వంలో రాయలసీమ ప్రాంతీయులు టి. వి.ఎస్. రెడ్డి, సూరా నరేంద్రరెడ్డి నిర్మించే కల్యాణ్ మూవీ ఆర్ట్స్ చిత్రంలో హీరో కృష్ణ కుమారుడు రమేష్ నాయకుడు. డి. బాల నిర్వహణలో మబ్బు చంద్రశేఖరరెడ్డి సమర్పకులు.

రాజేంద్రప్రసాద్, తులసి, "అరణ్యకాండ"లో





"శ్రీకృష్ణ ప్రసన్న పిక్చర్స్ వారిచిత్రం"లో కృష్ణ, శ్రీదేవి



"వీరప్రతాప్"లో మోహన్ బాబు, మాధవి.

బాలకృష్ణ, రాఘవేంద్రరావు కాంబినేషన్‌లో కె. సి.శేఖర్‌బాబు చిత్రం "సామ్రాట్"

"నవంబర్ 1 నుంచి 10 వరకు తిరుపతి, మద్రాసు పరిసరాలలో మూడవ షెడ్యూల్ జరిగింది. నాల్గవ షెడ్యూల్ డిసెంబర్‌లో మన రాష్ట్రంలో జరుగుతుంది," అన్నారు దేవీకమల్ మూవీస్ అధినేత కె. సి. శేఖర్‌బాబు. ఈయన నిర్మిస్తున్న "సామ్రాట్"లో బాలకృష్ణ, విజయశాంతి, రావు గోపాలరావు, నూతన్‌ప్రసాద్, గొల్లపూడి, రాళ్ళపల్లి, సుధాకర్, రాజేష్, చలపతిరావు, ముచ్చెర్ల అరుణ, రమాప్రభ, నిర్మల, వై. విజయ వగైరా తారాగణం. గణేష్‌పాత్రో మాటలు, చక్రవర్తి సంగీతం, వేటూరి గీతాలు, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, జి. ఆనందకుమార్ సంయుక్త దరకత్వం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు నిర్వహిస్తున్నారు.

దాసరి, ఎ. ఎన్. ఆర్. జయసుధ కాంబినేషన్‌లో "ఆ ఇంటి తల్లి – ఈ ఇంటి తండ్రి"

"డిసెంబర్ 15 నుంచి షూటింగ్," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డాక్టర్ అట్లూరి సీతారామయ్య (అమెరికా) సమర్పించే శ్రీ దత్తా ఫిలిమ్స్ వారిపై

సినిమా

చిత్రంలో ఎ. ఎన్. ఆర్., జయసుధ, రాధిక, మురళీమోహన్, ప్రసాద్‌బాబు, ఈశ్వరరావు, శుభలేఖ సుధాకర్, పద్మనాభం, అనూరాధ, ఒక విశిష్టమైన పాత్రలో దాసరి పాల్గొంటారు. శ్రీనివాస్ రచనా సహకారం, కె. ఎస్. మణి, ఛాయ, సూరపనేని రాధాకృష్ణ సంయుక్త దర్శకత్వం, డిమిట్రావ్ – అట్లూరి సహకార దర్శకత్వం, కాపుగంటి వి. రమణరావు ప్రొడక్షన్, కృష్ణ కూర్పుతో బి. వి. రామచంద్రప్రసాద్ సహ నిర్మాత. అట్లూరి సోమశేఖరరావు నిర్మాత.




ఈ ఎల్లి సినిమా హాల్లో పుట్టింది – అందుకని "సినిమా హాలిని" అని పేరెట్టాం!

హరికృష్ణ సారధ్యంలో సుమన్, సుహాసినిల "మమతల కోవెల"


"తండ్రి కుమారు లిద్దరి మధ్య జరిగే సెంటిమెంటల్ డ్రామా. డిసెంబర్ 11 న షూటింగ్ ప్రారంభమవుతుంది. రెండు షెడ్యూల్స్‌లో జనవరిలో పూర్తవుతుంది," అన్నారు 'లక్ష్మీచిత్ర' హరికృష్ణ. ఈయన నిర్మాణ సారధ్యం వహించే వినోదా ప్రొడక్షన్స్ "మమతల కోవెల" చిత్రంలో సుమన్, సుహాసిని, జగ్గయ్య, రాజేంద్రప్రసాద్, రాళ్ళపల్లి, వేలు, చిట్టిబాబు, నర్రా వగైరా నటవర్గం. ఎం. వి. ఎస్. హరినాధరావు మాటలు, చక్రవర్తి సంగీతం, ఆర్. రామారావు ఛాయ, గౌతంరాజు కూర్పు, వై. చిన్నబ్బాయి నిర్వహణతో ముత్యాల సుబ్బయ్య దర్శకుడు.

అమెరికాలో అన్నపూర్ణా పిక్చర్స్ చిత్రం "అమెరికా అబ్బాయి"

తెరమీద 'అన్నపూర్ణా పిక్చర్స్' మోనోగ్రామ్ కనిపిస్తే చాలు – ఒక మహోత్కృష్టమైన చిత్రం చూడబోతున్నామన్న ఉత్సాహం ప్రేక్షకులలో కలుగుతుందనడంలో అతిశయోక్తి ఏమీలేదు. పూర్తి స్క్రిప్టు తయారయ్యాక పాత్రలకు తగ్గ నటీనటులనే ఎన్నుకోవడం, ఒకక్రమపద్ధతిలో చిత్రనిర్మాణం సాగించడంలో నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు ఎందరికో ఆదర్శవంతులు. ఈయన మూడేళ్ల తర్వాత అందరినీ ఆకట్టుకునే మరో ఘన విజయ చిత్రాన్ని నెలరోజుల పాటు అమెరికాలో, వారం రోజులపాటు మద్రాసులో నిర్మించారు. "చిత్రకథ ననుసరించి అమెరికాలోని చికాగో, డెట్రాయిట్, ఇటీవలే మనకు దూరమైన డైనమిక్ డైరెక్టర్ టి. కృష్ణ చికిత్స పొందిన ఆర్మీ మెడికల్ సెంటర్‌లో షూటింగ్‌లు జరిపాం. అమెరికాలో స్థిరపడ్డ బంధుమిత్రులు మాకు అందించిన సహకారం ఇంతా అంతాకాదు. కథకుడుగా జీడిగుంట రామచంద్రమూర్తిని, సంభాషణలకర్తగా ఆర్. వి. ఎస్. రామస్వామిని, ఒకకీలకమైన పాత్రలో సినీంద్రీలాంటి ఐదేళ్ల శ్రావణ్ శంకర్ అనే అబ్బాయిని పరిచయం చేస్తున్నాం." అన్నారు దుక్కిపాటి మధుసూదనరావు. ఈయన నిర్మించిన ప్రతిష్ఠాత్మక చిత్రంలో రాధిక, డాక్టర్ రాజశేఖర్, అశ్విని, సత్యనారాయణ, గుమ్మడి, వరప్రసాద్, అమెరికన్ అందాల భామ లిజా, హాస్య నటుడు వై. జి. మహేంద్ర, గెస్ట్‌గా చంద్రమోహన్ పాల్గొన్నారు. ఎస్. రాజేశ్వరరావు స్వరకల్పనలో ఆరుద్ర, సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. హరి అనుమోలు ఛాయ, సూరపనేని కళాధర్ శిల్పం, గోవిందు కూర్పుతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన సంగీతం శ్రీనివాసరావు" పెంచిన తల్లికీ, కన్నతల్లికి ఉండే ప్రేమానురాగాలు, ఆప్యాయతలతో పాటు సమస్యలు, సంఘర్షణలు ప్రధానాంశంగా హృదయాలను స్పందించే విశిష్టమైన ఇతివృత్తం." అని తెలిపారు.



"డాన్స్ మాస్టర్"లో శ్రీవిద్య, రేవతి



Sobhagya H/RCF/86

సినిమా

ఆర్. ఆర్. ప్రొడక్షన్స్ "చిన్ని కృష్ణుడు"

"భక్తి విశ్వాసాలకు, జ్ఞానానికి వయస్సుతో నిమిత్తంలేదనే పరమసత్యాన్ని పెద్దలకు, మూఢులకు ఓ ఎనిమిదేళ్ల బాలిక ఎలానిరూపించి కనువిప్పు కలిగించిందనే ఇతివృత్తానికి రెండు వందల ఏళ్లక్రితం జరిగిన ఒక యధార్ధమైన గాథ ఆధారం. ఇందులో కృష్ణలీలలు, ఓంకార మూల రహస్యం, విశ్వరూప సందర్శనం లాంటివి ప్రముఖ తాంత్రిక ఛాయాగ్రహణ నిపుణుడు బాబూభాయ్ మిస్త్రీ చిత్రీకరిస్తారు. బాలికగా బేబీ శ్రీవాణిని, చిన్నికృష్ణుడుగా జయకృష్ణను, పెద్దకృష్ణుడుగా సూరిబాబును పరిచయం చేస్తున్నాం. అమలాపురం, గోదావరీ తీరం, చింతపల్లి



"పరాశక్తి"లో మాధవి

అడవులలో రెండవ షెడ్యూల్ పూర్తి చేశాం. చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో డిసెంబర్ 10 నుంచి 20 వరకు జరుగుతుంది," అన్నారు వై. మాధవయ్య. ఈయన కథ సమకూర్చి సమర్పించే ఆర్. ఆర్. ప్రొడక్షన్స్ వారిపై చిత్రంలో శరత్‌బాబు, జయచిత్ర, సోయయాజులు ఆదిగాగల వారు పాల్గొంటున్నారు. యడవల్లి సంభాషణలకర్త. సి. నారాయణరెడ్డి, దాసం గోపాలకృష్ణ గీతాలకు సత్యం స్వరకర్త. సి. వసంతకుమార్ ఛాయ. శీను నృత్యాలు, బి. ఎస్. కృష్ణ శిల్పం. జె. జితేంద్ర సహకార దర్శకత్వం. కె. సీతారామ్. ఆర్. మోహన్ కూర్పుతో వీరం మస్తాన్‌రావు స్క్రీన్‌ప్లే. దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. వి. నరసింహరాజు, వి. లక్ష్మీనారాయణ నిర్మాతలు. ఫిబ్రవరి విడుదల. □

ఆంధ్రసచిత్రవారపత్రిక



పాఠకులకు అభినేత్రి భానుప్రియ సమాధానాలు!

త్వరలో ప్రారంభం!

తెలుగు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలని విశేషంగా చూరగొన్న ప్రముఖ నటీమణి భానుప్రియ ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము. త్వరలో ప్రారంభం కాబోయే ఈ శీర్షికకి పాఠకులు అర్ధవంతమైన ప్రశ్నలని మాత్రమే పంప గోరుతున్నాము. వారం వారం ప్రచురింపబడే ఈ శీర్షికలో ప్రతివారం భానుప్రియ ఎన్నిక చేసిన ఉత్తమ ప్రశ్నని పంపిన వారికి ఆటోగ్రాఫ్‌తో ఉన్న ఆమె అందమైన ఫోటో బహుమతిగా లభిస్తుంది. ప్రశ్నలు పంపేవారు తమ ప్రశ్నని ఈ కింది కూపన్‌లో స్పష్టంగా సిరాతో లేదా బాల్ పాయింట్ పెన్‌తో రాసి తమపేరు, పూర్తి చిరునామాతో - సహా "భానుప్రియ సమాధానాలు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ -520003 అన్న చిరునామాకి పంపాలి. ఒక కూపన్‌లో ఒక ప్రశ్నని మాత్రమే రాయాలి. విడిగా రాసి పంపినవి పరిశీలింప బడవు.

పాఠకులు ఈ అవకాశాన్ని ఉత్సాహంతో వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

కూపన్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
భానుప్రియ సమాధానాలు

ప్రశ్న : ____________________

____

____

పంపిన వారి పేరు ____________________


పూర్తి చిరునామా ____________________

____

అభిమాన తారలపై అభిప్రాయం

తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని ఏర్పరచుకొని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రథమస్థానం సంపాదించుకున్న చిరంజీవి ఎప్పుడూ నటుడుగా చిరంజీవే. 'విజేత'లో ఆయన చూపిన కరుణరసం, ఖైదీలో పగతో ప్రజ్వరిల్లే 'సూర్యం' పాత్రలో ఆయన రౌద్రం ఎన్నటికీ మరచిపోనివి. ఫైటింగ్స్‌లో క్రొత్తదనాన్ని





తీసుకు వచ్చిన ఆయనకు అభిమానులు లక్షలలో యుండడం వింతేమీ కాదు. ఎంత కష్టమయిన పాత్రనయినా అవలీలగా నటించే ఆయన ఇంకా ఎన్నో అవార్డులు పొందగలరు. 'విజేత'లో చూపిన నటనతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఆయనకు అభిమానిగా నా సలహా ఏమంటే భారీ చిత్రాలయినంతమాత్రాన కథాబలం లేకపోతే ఆ చిత్రాలలో నటించరాదని మనవి.

చంద్రునిలో మచ్చలా కొన్ని చిత్రాలలోని పాత్రలు మూస పోసినట్లుగా ఉన్నాయి. ఈ విషయం గమనించి ఆయన వైవిధ్యం యున్న పాత్రల్లో నటిస్తారని ఆశిస్తున్నాను. డాన్సులలో నూతనత్వాన్ని చూపిన చిరంజీవి జాతీయ స్థాయిలో అవార్డులను పొందే కాలం ఎంతో దూరం లేదు.

-మింది నిర్మల, పాత బొబ్బిలి

* * *

నా అభిమాన నటి సుహాసిని. తన నటన విషయములో ఆమె చాలా జాగ్రత్తలు తీసికొంటారు. సుహాసిని మొదట చిత్రం 'క్రొత్త జీవితాలు'లో ఆమె చాలా బాగా నటించారు. ఆమె






తన ప్రతిభను మౌనగీతం, సిరి వెన్నెల, మాంగల్యబంధం, అపరాధి, కర్పూరదీపం," మొదలగు చిత్రాలలో నిరూపించుకొన్నారు. "సిరివెన్నెల" చిత్రంలో ఆమెది చాల క్లిష్టమైన పాత్ర. సుహాసిని సిరి వెన్నెల చిత్రంలో తగిన హావభావాలకు ఎంతో కష్టపడ్డారు. ఇప్పుడు తారాపథంలో అగ్ర తారగా వెలుగొందుతున్నారు. సుహాసినిగారికి "ఉత్తమ నటి" అవార్డు రావడం నా కెంతో సంతోషాన్ని కలిగించింది. కాని కొన్ని చిత్రాలలో ఆమె దుస్తుల అలంకరణ విషయంలో చాలా జాగ్రత్తలు తీసికొని ఉండవలసింది.

"సుహాసిని సాధ్యమైనంత వరకు మంచి చిత్రాలలోనే నటించాలని కోరుకొంటున్నాను. సుహాసిని మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను.

-యమ్. వి. యస్. సరోజినిదేవి. నర్సీపట్నం

* * *

నా అభిమాన నటుడు యువ రత్న బాలకృష్ణ. "తాతమ్మ కల" చిత్రం ద్వారా సినీ రంగంలోకి ప్రవేశించి "మంగమ్మగారి మనవడు"గా "అన్నదమ్ముల అనుబంధం"ను చాటి చెప్పే "అపూర్వ సహోదరులు" వరకు ఎన్నో రకాల పాత్రలను పోషించారు. ముద్దుగుమ్మలకు "ముద్దుల కృష్ణయ్య" అయిన ఈ "బాల చంద్రుడు" "పల్లెటూరు"లో "ప్రెసిడెంట్‌గారి అబ్బాయి"గా, "మువ్వ గోపాలుడు"గా మారబోతూ మరో ప్రక్క "అనసూయమ్మగారి అల్లుడు"గా, "కలియుగ కృష్ణుడు"గా, "దేశోద్ధారకుడు"గా ప్రేక్షక హృదయాలను దోచుకొని "సీతా రామ కళ్యాణం"తో






"పట్టాభిషేకం" జరుపుకొన్నారు. నేడు ఏ నటుడూ పౌరాణిక చిత్రాల ద్వారా ప్రజలను మెప్పించలేరు. కాని బాలకృష్ణ పౌరాణిక పాత్రలను పోషించి ప్రేక్షకులను కొంతవరకైనా మెప్పించగలరు. త్వరలోనే తన స్వీయ దర్శకత్వంలో సొంత స్టూడియోపై నిర్మించనున్న "గౌతమ బుద్ధ" చిత్రం కూడా తప్పకుండా తెలుగునాట విజయవంత మవుతుంది. ఈయన నటించిన చిత్రాలు వరుసగా 6 హిట్ అంటు "సిక్సర్" కొట్టిన సందర్భంలో బాలకృష్ణకు నా శుభాకాంక్షలు. ఈ "స్మార్ట్" తన తండ్రిగారిలాగానే గొప్ప నటుడు కావాలని, ఆయనతో ఒకసారి ఇంటర్వ్యూ చేయాలని నా ఆకాంక్ష.

-పి. గిరిధర్, కె. సి. వర్క్స్, తాడేపల్లి

* * *

నా అభిమాన హీరో నట శేఖర కృష్ణ సాహసానికి మారు పేరు కృష్ణ. 'అల్లూరి సీతారామరాజు'లో చరిత్ర పురుషుడిగా, 'మోసగాళ్ళకు మోసగాడు'లో యాక్షన్ హీరోగా, 'సాక్షి'లో అమాయకంగా, పండంటి కాపురంలో సంసార పక్షంగా, 'ఈనాడు'లో పీడిత ప్రజలకు అండగా, 'కిరాయి కోటిగాడు'లో మాస్ హీరోగా, 'అగ్నిపర్వతం'లో పగతో రగిలే జమదగ్నిగా, 'సింహాసనం'లో జానపదపరంగా, 'నా పిలుపే ప్రభంజనం'లో ప్రజాస్వామ్యవాదిగా నటించి అన్ని రకాల ప్రేక్షకులను అలరించి, అభిమాన ప్రభంజనాన్ని సృష్టించిన నటుడు సూపర్‌స్టార్






కృష్ణ. నేను ఎన్నటికి మరచిపోలేని పాత్ర 'అగ్నిపర్వతం'లో జమదగ్ని పాత్ర. ఆ పాత్రలో ఆయన జీవించారంటే అతిశయోక్తి కాదు వరద బాధితులకు నాలుగున్నర లక్షల రూపాయలను విరాళంగా యిచ్చి తన ఉదార స్వభావాన్ని మరోసారి నిరూపించుకొన్న మహోపకారి. కృష్ణగారి నృత్యాలు యువతరం ఆశించే విధంగా ఉండాలని, కథాబలం గల చిత్రాలలో నటించాలనీ, అభిమానిగా నా మనవి.

-కె. రాధాకృష్ణ, మాసాబ్ టాంక్, హైదరాబాదు

* * *

నా అభిమాన నాయిక రాధిక. చిలిపి కళ్ళతో అందమైన మొహంలో ఈజీగా హావభావాలు దర్శిస్తుంది. "న్యాయం కావాలి" చిత్రం ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకి అరుగుదెంచి ఎందరో నాబోటి అభిమానుల గుండెల్లో నిలిచి పోయింది. ఆమె చిత్రాలు వరుసగా వదలకుండా చూస్తాను. ఆమె "ప్రియ, అభిలాష, పులి - బెబ్బులి" మరియు ఈమధ్య విడుదలైన "స్వాతి ముత్యం" చిత్రంలో తన నటనతో నా మనసులో చెరగని ముద్రని వేసింది.





స్వాతి ముత్యంలో ఆంధ్రదేశపు మహిళగా నిజంగా ఆమె ఆ పాత్రలో జీవించిందనే చెప్పాలి. అందుకే ఆమె ప్రతి చిత్రాన్నీ వదలకుండా చూస్తాను. రాబోయే చిత్రాలలో మరిన్ని కొత్త తరహా పాత్రలలో నటించి ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలచి వుండాలని కోరు కుంటున్నాను.

ఎం. డి. మన్సూర్‌ఖాన్, మహబూబ్ నగర్

నా అభిమాన నటి "విజయశాంతి" ఆమె నటించే ప్రతి చిత్రం చూస్తుంటాను. "నేటి భారతం" చిత్రం చూసి అభిమానిగా మారాను. విజయశాంతి గ్లామర్, సెంటిమెంట్ పాత్రలను పోషించడంలో తనకు తానే సాటి. "ప్రతిఘటన, అరుణ కిరణం" వంటి చిత్రాలలో విజయశాంతి విప్లవాత్మకంగా పోషించిన పాత్రలను ఏ తెలుగు ప్రేక్షకుడు మరచిపోలేడు. "ప్రతిఘటన" ప్రస్తుతం తమిళ, మలయాళ చిత్ర రంగాలలో కూడా సంచలనాన్ని సృష్టిస్తోంది. "రేపటి పౌరులు"లో ఆదర్శ ఉపాధ్యాయినిగా, లాయర్, డాక్టర్, యాక్టర్‌గా పలు రకాల పాత్రలని





పోషించి మెప్పిస్తున్న విజయశాంతిగారు కలెక్టర్, పోలీస్ ఇన్స్‌పెక్టరుగా పాత్రలు వేయాలని, తెలుగు చిత్రాలలోనే తప్ప హిందీ, మళయాళం, కన్నడ చిత్రాలలో నటించ కూడదని ఆమె అభిమానిగా నా కోరిక. ప్రతి సంవత్సరము ఉత్తమ నటిగా ఎన్నిక కావాలని అభిమానిగా ఆశ, ఆకాంక్ష.

-పెద్దిరెడ్డి జయశ్రీ, బచ్చుపేట, మచిలీపట్నం

★ ★ ★

నా అభిమాన నటుడు శోభన్ పేరు చెప్పగానే మల్లెపూవు, మహరాజు చిత్రాలు గుర్తుకు రాక మానవు. పరిశ్రమలో, ప్రజలలో మల్లెపూవులాంటి మంచి మనసు కల మహరాజుగా పేరు సంపాదించుకున్నాడు. ఓటమికి వెరువకుండా, గెలుపుకు పొంగకుండా, నిజాయితి, నిరాడంబరత ఆయన నైజాలు.

'భక్త శబరి' చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేసిన శోభన్ దేవత, మల్లెపూవు, ఇల్లాలు, ప్రియురాలు, బావా మరదళ్ళు వంటి పలు





చిత్రాలలో ఇద్దరు స్త్రీల మధ్య నలిగే భర్తలా నటించి మహిళల ఆరాధ్య కథా నాయకుడయ్యాడు. అనేక మంది ప్రముఖ నవలా రచయిత(త్రు)ల నవలల ఆధారంగా నిర్మించిన చిత్రాలలో నటించి నవలా నాయకుడిగా కీర్తి సంపాదించారు. డ్రైవర్ బాబు, జగన్, మిస్టర్ భరత్, జాకి వంటి యాక్షన్ చిత్రాలలో నటించి మాస్‌హీరోగా రాణించారు.

ఎన్నో విభిన్న పాత్రలలో నటించి, ఆ పాత్రలకు జీవం పోసిన మన హీరో పురాణ పాత్రలలో కూడ తనకు తానే సాటి అనిపించుకున్నాడు "దేవాలయం" చిత్రం ద్వారా. ఈమధ్యే విడుదలయిన 'ధర్మపీఠం దద్దరిల్లింది' చిత్రంలోని శోభన్ యాక్షన్ అపూర్వం, అమోఘం. ఏ పాత్రనయినా అవలీలగా పోషించే నటభూషణగారికి అభిమానిగా నే నిచ్చు సలహా ఏమిటంటే కుటుంబ గాథా చిత్రాలలోనే కాకుండా దానవుడు, బలిదానం, కోడె త్రాచు వంటి యాక్షన్ చిత్రాలలో నటించాలి. వారి అభిమానిగా ఇదే నా చిన్న కోరిక.

-బాణాల రమేష్‌బాబు, ద్వారకానగర్, ఖమ్మం

★ ★ ★

"కలియుగ పాండవులు" చిత్రం ద్వారా పరిచయమైన నూతన నటుడు డి. వెంకటేష్‌గారంటే మాకు చెప్పలేనంత అభిమానం. ఎందుకంటే ఆయన





నటనలో చాలా ఈజీ కనబడుతుంది. ఫైట్స్ సీన్సులో ఎంతో స్పీడ్ కనపర్చారు. అందుకే మొదటి చిత్రంతోనే అశేష ప్రేక్షకాభిమానాన్ని సంపాదించుకున్నారు. ఆఖరుగా ఆయనకు మా విన్నపమేమంటే కేవలం ఏక్షన్, మసాలా చిత్రాలే కాకుండా నటనకు ప్రాధాన్యం గల చిత్రాలు, కథా బలం గల చిత్రాలలో కూడా నటించమని కోరుతున్నాము.

-బి. బాలరాజ్, నంద్యాల

★ ★ ★

ధీరగంభీరుడూ, అరివీర భయంకరుడూ, యోధాన యోధుడూ లాంటి రాజసం తొణికిసలాడే పాత్రలలో ప్రేక్షకులను ఉత్తేజితులను చేయగల విలక్షణమైన పాత్ర ఏదైనా ఉంటే, దానికి మా అభిమాన నటుడు రెబల్‌స్టార్ కృష్ణంరాజే తగిన నటుడు.

మొన్నటి 'భక్తకన్నప్ప' నుంచి నిన్నటి 'బొబ్బిలి బ్రహ్మన్న' వరకు ఆయన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన పాత్రలు ఎన్నో ఉన్నాయి. అలా ఆయన కీర్తి కిరీటానికి మరో కలికితురాయి నేటి 'తాండ్ర పాపారాయుడు'. మన ఊరి పాండవులు, కటకటాల రుద్రయ్య, రంగూన్ రౌడి, త్రిశూలం, భారతంలో శంఖారావం..... ఇలా ఎన్నో చిత్రాలలో మా హీరో కృష్ణంరాజు ధరించిన పాత్రలలో దేనికదే




విలక్షణమైనవి.

ఇంకా 'విశ్వనాధ నాయకుడు'లో శ్రీకృష్ణదేవరాయలు, గోనగన్నారెడ్డి, రుద్రభూపతి, బ్రహ్మనాయుడు, విశాల నేత్రాలు, వీరార్జున మొదలగు చిత్రాల్లో విభిన్న పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేసి బహుముఖ ప్రశంసలందుకోగలరని మేమందరము ఆశిస్తున్నాము. మా కృష్ణంరాజు ఉదార స్వభావం, గురించి చాలామందికి తెలుసు. అతని అభిమానుల మైనందుకు మా అదృష్టంగా భావించి, మేమెంతగానో గర్వపడుచున్నాము.

–యం. బాలరాజు, తిలక్‌నగర్, గుంతకల్లు

★ ★ ★

కలెక్టర్ నాగమణి దేవిగా, లాయర్ శకుంతలగా,




జస్టిస్ రాజేశ్వరి దేవిగా, సి. ఐ. ఝాన్సీ రాణిగా విభిన్న పాత్రలలో జీవించిన సుప్రసిద్ధ నటీమణి, ఊర్వశి బిరుదాంకితురాలు శారద నా అభిమానతార. ప్రతీకార జ్వాలగా "కలియుగ కృష్ణుడు" చిత్రంలో గాయత్రీ దేవి పాత్రను పోషించి రాణించినది. ఆ పాత్ర ఆ చిత్రమునకే హైలైట్.

నాటి "మనుషులు మారాలి" చిత్రంలో పుట్టి నిన్నటి "రాధమ్మ పెళ్ళి"తో పెరిగి నేటి "ఖైదీ రుద్రయ్య"తో సుస్థిర మొంది రేపటి "గురుబ్రహ్మ"తో దిగంతాలకు ఖ్యాతి నార్జించ గలిగిన ప్రఖ్యాత తారామణి శారద ఎవరికి అభిమాన తార కాకుండును?

శ్రీమతి శారద ఇంకనూ ఎన్నో వైవిధ్యమున్న పాత్రలను పోషించి తనకు తానే సాటి అనిపించుకొనగలరని ఆశిస్తూ-

–సి. ఎస్. ఎం. శ్రీదేవి, దర్శి

★ ★ ★

నా అభిమాన తార సుజాత. ఆమె నటన "సంధ్య, మహాలక్ష్మి, రామాపురంలో సీత". చిత్రాలలో




అత్యద్భుతం. ఆమె త్యాగానికి ప్రతి రూపము. ఈమధ్య ఆమె నటించిన చిత్రాలు రాక ఆమె అభిమానులకు నిరాశ కలుగుతోంది. కనుక ఆమె ఆదర్శ గృహిణిగా, త్యాగమూర్తిగా నటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నా ఆకాంక్ష.

-కె. ఆషారాణి, పమిడిముక్కల, కృష్ణాజిల్లా. □

అనురాగపుటంచుల్లో

లక్ష్మీగాయత్రి

"టెలిగ్రాం" అన్నకేక విని వంటింట్లో పిల్లలకి అన్నాలు పెడుతున్న సీత ఒక్క పరుగున వెళ్ళింది.

మెసెంజర్ సంతకం పెట్టించుకుని టెలిగ్రాం యిచ్చి వెళ్ళిపోయాడు.

"మదర్ సీరియస్, స్టార్ట్ యిమ్మీడియట్లీ" – వేణు. అన్నవార్త చదవగానే కుప్పకూలిపోయింది.

ఈలోగా తల్లి వెనకాలే వచ్చిన పిల్లలు రమ, రాము యిద్దరూ సీత మంచంమీద కూలబడి ఏడుస్తుండటం చూసి బిక్కచచ్చిపోయారు

పెద్దది రమ నెమ్మదిగా దగ్గర కొచ్చి, ఏమైందమ్మా?" అంది. ఏడేళ్ళ రాము అదే ప్రశ్నని వ్యక్తం చేస్తున్న ముఖంతో అక్క వెనకాలే నిలబడ్డాడు.

ఏడుపు మధ్యలో తలెత్తింది సీత. "అమ్మమ్మకి ఒంట్లో బాగా లేదుటే! వెంటనే రమ్మనమని చిన్న మావయ్య టెలిగ్రాం యిచ్చాడు!" అంది కన్నీళ్ళతో.

ఏదో సీరియస్‌గా వుందని అర్ధమైంది రమకి. "అయితే సరే, వెళదాం..." సమస్యని పరిష్కరిస్తున్నట్టు కూతురి మాటలతో కర్తవ్యం గుర్తొచ్చింది సీతకి. కన్నీళ్ళు తుడుచుకుని లేస్తూ, "రమా, నువ్వూ తమ్ముడూ జాగ్రత్తగా వెళ్ళి నాన్నగారికి విషయం చెప్పి రాగలరా?" అంది.

'ఓ'! అంది రమ.

సీత భర్త విష్ణు ప్రసాద్ పనిచేస్తున్న ఆఫీసు అక్కడికి దగ్గరే! పిల్లలు గబగబా తినటం పూర్తిచేసి తండ్రి దగ్గరికి వెళ్ళారు.

టెలిగ్రాం చూడగానే విష్ణుప్రసాద్ కూడా కంగారు పడ్డాడు. వెంటనే శెలవుపెట్టి పిల్లల్ని తీసుకుని యింటికి వచ్చాడు.

అతను ఊహించినట్టే శోకమూర్తిలా వుంది సీత! కాలుగాలిన పిల్లిలా అటూ యిటూ తిరుగుతోంది. ఏది సర్దాలో ఏది మానాలో తెలియక తికమక పడుతోంది.

భర్తని చూడగానే దుఃఖం పొంగి రాగా బావురుమంది!

"ఛ...ఛ... ఊరుకో! ఏమిటిది పిచ్చిదానిలా? మీ అమ్మగారికేం ఫర్వాలేదు. మనం వెళ్ళేసరికి కులాసాగా వుంటారు" అంటూ భార్యని ఓదార్చాడు విష్ణు.

సీత తృప్తికోసం పైకి అలా అన్నాడేగానీ మనసులో అతనికీ ఖంగారుగానే వుంది. సంవత్సరం క్రితం సీత తల్లి రామలక్ష్మమ్మకి చాలా చికాకుచేసి తగ్గింది. అప్పట్నించీ ఆవిడ నలతగానే వుంటోంది. ఆవిడ ఆరోగ్యాన్ని తల్చుకున్నప్పుడల్లా సీత కళ్ళ నీళ్ళు నింపుకుంటూనే వుంది. ఇప్పుడు ఆవిడగాని అటూ యిటూ అయిందంటే అతి సున్నిత మనస్కురాలైన సీతకి అదో పెద్ద దెబ్బ అన్న విషయం అతనికి తెలుసు.

ప్రస్తుతానికి ఆలోచనల్ని వాయిదా వేసి కార్య రంగంలోకి దిగేడు విష్ణు!

"లే. మరి నీకూ నాకూ పిల్లలకీ తలో రెండు జతలూ యీ బేగ్‌లో పడెయ్యి! నేను బేంక్‌కి వెళ్ళి రెండు వందలు విత్ డ్రాచేసి తెస్తాను. యింట్లో డబ్బెయ్యో ఎంతో వుంది కదా! త్వరగా తెమిలి అందిన బస్సుకి వెళ్ళిపోదాం! సాయంత్రం గోదావరి దాకా ఆగేమంటే బెజవాడనుంచి బస్సు దొరకదు. ఊఁ. త్వరగా లే. మరి. నేను తొందరగా వెళ్ళొచ్చేస్తాను." అంటూ పెద్ద బేగ్ ఒకటి తెచ్చి సీత దగ్గర పడేసేడు.

భర్త అందించిన మనోధైర్యంతో లేచింది సీత. ఆమె పెట్లోంచి బట్టలు తీస్తుంటే బేంక్‌కి బయల్దేరి వెళ్ళాడు విష్ణు. వాళ్ళ బేంక్ బేలన్స్ ఏనాడూ ఐదారు వందలకి దాటదు. దాన్ని కనీసం వెయ్యిచేద్దామనే సీత ప్రయత్నం ఎప్పుడూ నిష్ప్రయోజన మవుతూనే వుంటుంది. "పోన్లే. మనకి అవసరమైనప్పుడు మరొకరి దగ్గర దేహీ అని చెయ్యి చాపనక్కర లేకుండా మన డబ్బే మనం వాడుకోగలుగుతున్నాం! దానికి సంతోషించు!" అని సీతని ఓదార్చుస్తుంటాడు విష్ణు.

విష్ణు డబ్బు తీసుకుని వచ్చేసరికి బట్టలు సర్ది, పిల్లల్ని తయారు చేసి రెడీగా వుంది సీత. ఇంట్లోవున్న డబ్బు కూడా తీసుకున్నాడు విష్ణు. ఈలోగా గబగబా కాస్త టీ పెట్టి తీసుకు వచ్చింది సీత. టీ తాగాక, ఆ కప్పులు కడిగి పెట్టేలోగా సామాను బైటపెట్టి తాళాలతో, రెడీగా నిలబడ్డాడు విష్ణు. సీత రాగానే తాళాలు వేసుకుని బైల్దేరారు.

బస్ స్టాపు వేపు నడుస్తూనే, "ఆటోలో వెళ్ళిపోదామా" అని అడిగాడు విష్ణు.

ఆటోలో కాదు... వీలైతే విమానంలో ఎగిరి వెళ్ళిపోదామని వుంది సీతకి! కానీ.... నిమిషం ఆగి, "ఎందుకూ, బస్సేదైనా వస్తుందేమో కాస్సేపు చూద్దాం!" అంది సీత.

సీత మనసు విష్ణుకి తెలియనిది కాదు. పదకొండేళ్ళుగా తనను పెనవేసుకు పోయిన మాలతీ లత ఆమె!

ఎదురుగా వస్తున్న ఆటోని పిల్చి మాట్లాడేడు విష్ణు. "దా, లేట్ చేసేమంటే ఒకవేళ అక్కడ బస్సు రెడీగా వుంటే అందుకోలేం!" అన్నాడు.

సీత కళ్ళలో నీరు అదిమిపెడుతూ ఆటో ఎక్కింది.

వాళ్ళు ఆర్టీసీ కాంప్లెక్స్ చేరేసరికి అదృష్ట వశాత్తు అక్కడ గుంటూరు ఎక్స్‌ప్రెస్ సిద్ధంగా వుంది. గబగబా ఎక్కేశారు. మరో ఐదు నిమిషాల్లో బస్సు కదిలింది. నిస్త్రాణగా వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది సీత. ఆమెని చూస్తుంటే మళ్ళీ ఆలోచనలు ముసురుకున్నాయి విష్ణుకి.

బెజవాడ దగ్గర చిన్న పల్లెలో పుట్టింది సీత. పౌరోహిత్యాన్నే నమ్ముకున్న సోమయాజులు గారి కడపటి సంతానంగా పుట్టిన సీత అందలం ఎక్కలేదు గానీ, కడసారపు కందిగింజని తల్లి చేసిన ముద్దుతో అపురూపంగా పెరిగింది. ఇద్దరన్నలూ, ఒక అక్క కంటె పూర్తి వ్యతిరేకంగా కుసుమ కోమల హృదయిని! అల్ప సంతోషి! సీతకి గమనింపుకి రాని చాలా విషయాలు చెబితే ఆమె బాధపడుతుందని తన గుండెల్లోనే దాచుకుంటూ వుంటాడు విష్ణు.

సీత పెద్దన్న సుందరం. ఉన్న వూళ్ళోనే స్వంత యింట్లో కాపురం పెట్టి, పది మైళ్ళ దూరాన వున్న బెజవాడ రోజూ వెళ్ళొస్తూ అక్కడ ఉద్యోగం చేస్తున్నాడు. అతని తర్వాత అమ్మాయి వనజ బెజవాడలోనే వుంటోంది. ఆమె భర్త పెద్ద ఆఫీసరు. సీత చిన్నన్న వేణు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అన్నలు, అక్క దగ్గర తక్కువ స్థితిలో వున్నది సీతే! తను యింకా ఎదగాలన్న కాంక్ష వున్నా, మిగిలిన వాళ్ళ ఉన్నతికి విచారించేది కాదు సీత. "అంతా ఆడదాని అదృష్టంలో వుంటుందండీ! మా అక్కా వదినలూ బంగారు పూజలు చేశారు! అందుకే అంతా బావున్నారు. నాకు మాత్రం ఏం లోటు? నేనూ బంగారు పూజే చేసుకున్నాను, తెలుసా? అందుకే బంగారం లాంటి మొగుడు దొరికాడు!" అంటుంది మెరుస్తున్న కళ్ళతో.

సుందరం మిగిలిన వాళ్ళకంటె కాస్త మెత్తని వాడే! ఆ సంగతి గ్రహించే అతని భార్య కాత్యాయని పెళ్ళయిన మర్నాటి నించే సంసార రథపు పగ్గాల్ని తన చేతుల్లోకి తీసుకుంది. ఆడబడుచుల్నీ అత్తగార్నీ ఎవరి హద్దుల్లో వారిని నిలబెట్టింది. సీతకీ వనజకీ చేసే మర్యాదల్లో ఎంతో తేడా చూపిస్తుంది. సీతతో చాటుగా, "ఆవిడ ఆఫీసరు గారి పెళ్ళాం కదమ్మా! మనం మనం ఎలాగైనా సర్దుకు పోవచ్చు. మనం ఎలా వున్నప్పటికీ ఆవిడకి చెయ్యక పోతే బావుండదు కదా! రేపొద్దున్న మనకే

చెడ్డపేరు!" అంటుంది పిచ్చి సీతకి మాటల్లోని నిజాయితీ కూడా పట్టదు ఉత్త నాలుక చివరి మాటే చాలు, పొంగి పోతుంది. 'పెద్ద వదినకి మాత్రం నేనేమైనా ఎడమేమిటండీ? అక్కా అంతే,



నువ్వే తక్కువగా వున్నావే సీతా అంటూ ఎంతో యిదై పోతుంది. క్రిందిటేడు బావుందన్నానని దాని షిఫాన్ చీర యిచ్చెయ్యాలా?" అంటుంది

వెన్నలాంటి సీత మనసు చూస్తే జాలీ, ప్రేమా పొంగి వస్తాయి విష్ణుకి. పద్దెనిమిదేళ్ళ సీత విష్ణుని చేరిన మరుక్షణం నించే అతని వక్షస్థలాన తులసి మాలగా అమరి పోయింది. సీతని చూస్తుంటే విష్ణుకి ఒక్కోసారి మట్టిలో అడుకుంటూ పకపక నవ్వే పసిపాప గుర్తొస్తుంది. అరిందాలా సంసారాన్ని చక్కదిద్దే సీత, ఆత్మీయుల దగ్గర కొచ్చేసరికి పసిపాపే అయిపోతుంది విష్ణు ఆలోచిస్తున్నాడు.... సీత తండ్రి యిదివరకే పోయాడు యిప్పుడు తల్లి గనుక దాటేస్తే, ఆ తరం పూర్తిగా అంతరించి పోయి, సుందరం, వేణుల పెత్తనం వస్తుంది వనజ గడుసుది తల్లి మరణం అంటే కేవలం తల్లిలేని లోటునే తల్చుకుని తల్చుకుని కుమిలి పోయే సీత యీ లౌకిక విషయాలకి తట్టుకో గలదా? విష్ణు మరి ఆలోచించ దల్చుకోలేదు. ఏది ఎలా అయితే అలా అవుతుందన్న వేదాంతాన్ని ఆశ్రయించి వూరుకున్నాడు.

కళ్ళు మూసుకుని వెనక్కి జేరబడ్డ సీత కూడా అదే సమయంలో రక రకాల ఆలోచనలు, జ్ఞాపకాలో సతమత మవుతోంది బాల్యం నించీ తన జీవితం ఎక్కువగా తల్లితోనే అల్లుకు పోయింది. తండ్రి ఎప్పుడూ సంసారాన్ని ఎలా పోషించాలా అన్న ఆలోచనతోనే సతమత మయేవాడు. తనను వాత్సల్యపు ఐశ్వర్యంలో ముంచి తేల్చినది తల్లే! తనని అన్నలూ, అక్కా "అమ్మకూచి" అని ఏడిపిస్తూండేవారు. 'ఇద్దరు పిల్లల తల్లినా తను యిప్పటికీ అమ్మ కళ్ళకి పసి పాపలాగే కనిపిస్తుంటుంది.

'తనకి పదిహేడేళ్ల వయసులో తండ్రి పోయాడు. కాని అప్పుడు ఆ దుఃఖం తనకి అట్టే తెలియలేదు. కొంతవరకూ తన బాధని తల్లి పంచుకుని ఓదార్చింది. తరువాత, సంవత్సరంలోగా ఆడపిల్లకి పెళ్లి చేసేస్తే కన్యాదాన ఫలం కూడా దక్కుతుందని తనకి ఆదరా బాదరాగా విష్ణు ప్రసాద్‌తో పెళ్లి చేసేశారు. విష్ణు ప్రేమలో సర్వం మర్చి పోయింది తను. కాని యిప్పుడో.... అమ్మపోతే ఆ లోటుని తనకి ఎవరు తీర్చ గలరు? సంసార బాధ్యతలో విసిగి పోయి విసిగిపోయి ఎప్పుడో ఒకసారి పుట్టింటికి వెళ్లినపుడు తనకి యిష్టమైనవన్నీ తల్లి వండి దగ్గర కూర్చుని "మరి కొంచెం వేసుకోవే, పిచ్చి పిల్లా ఎలా చిక్కిపోయావో చూడు!" అంటూ కొసరి కొసరి తినిపించినట్టు యింకెవరు తినిపిస్తారు? విష్ణు ప్రేమ తక్కువని కాదు ఒక్కోసారి అతనికి తిక్కరేగితే, "మనందరికీ అన్నీ వండి పెట్టేస్తోంది అమ్మ కడుపు నిండా తింటోందా? రమా, రామూ, యివేళ మనం అమ్మకి దగ్గరుండి తినిపిద్దాం, రండర్రా!" అంటాడు. పిల్లలకి మరి హుషారు రమ, రాము కళ్ళు చేసి తన నోట్లో పెడతారు "అమ్మా, నువ్వే చంటి పాపాయి" అని వెక్కిరిస్తూ రాము తన వీపుమీద పడి వూగుతుంటే సర్వం మర్చిపోతుంది. కానీ... యివన్నీ చెప్పుకోవటానికి అమ్మ

అనురాగపు టంచుల్లో

వుండదూ .?? తన మెడనీ, చేతుల్నీ చూసినపుడల్లా అక్క గాజులూ, గొలుసులూ గుర్తొచ్చి నిట్టూరుస్తుంది అమ్మ కాని తన భర్తనీ, సంసారాన్నీ చూసినపుడల్లా పొంగి పోతుంది. "పోన్లేమ్మా, రుక్మిణి తులసీదళానికి తూగిన కృష్ణుడు దొరికాడు నీకు. నీ భర్తా, పిల్లలే నీకు మణి మాణిక్యాలు!" అంటుంది. తనకి చెప్పిన కథలన్ని రమకీ, రామూకీ చెబుతూ, "ఇవన్నీ మీ అమ్మ చిన్నప్పుడు చెప్పేదాన్ని. మీ దొడ్డమ్మ వినేది కాదు గాని మీ అమ్మ కెంత యిష్టమో?! బుద్ధిగా నా ఒళ్లో కూర్చుని వినేది లేకపోతే నా తొడమీద తల పెట్టుకుని వింటూ నిద్రపోయేది." అంటూ ఆప్యాయంగా తన వేపు చూసే అమ్మ తను వెళ్లేసరికి పలకరించటానికైనా వుంటుందా?

మొదటి నించీ తను ఎక్కువగా అమ్మతోనే గడిపేది. మిగతా ప్రపంచంతో పోటీగా ఆధునికంగా అక్క పెరిగితే, అక్కకి అక్కర్లేని పాత రకపు ముగ్గులూ, పోతన భాగవతం, రకరకాల వంటలూ వీటిలో అమ్మే గురువుగా, స్నేహితురాలిగా, శ్రోతగా తను పెరిగింది ఇంక పెళ్లయ్యాక చెప్పనే అక్కర్లేదు. తన పురుళ్లూ, అమ్మ చేసిన సేవా పురుడైనప్పుడల్లా పుట్టిన బిడ్డని చూసి అమ్మ తన బాల్యాన్ని గుర్తు చెయ్యటం, వీటితో అమ్మకి మరింత దగ్గరైంది. శ్రావణ మాసం నోములూ, పిల్లల వేడుకలూ . అమ్మ నగలన్నీ హరించుకు పోగా తాతగారు అమ్మకి పెట్టిన నెక్లెస్ ఒక్కటి మిగిలింది అమ్మ దగ్గర ఏ వేడుక జరుపుకున్నా, ఏ పండగొచ్చినా ఆ నెక్లెస్‌ని తన కిచ్చేది అమ్మ ముత్యాలు, కెంపులు పొదిగిన ఆ నెక్లెస్‌కి జంట హంసల పతకం ఎంత బావుంటుందో? అక్క దాన్ని కేవలం ఒక ఖరీదైన ఆభరణంలాగే చూసేది. కాని తను మాత్రం ఆ నెక్లెస్ పెట్టుకుంటే జంట హంసలు సున్నితంగా పట్టుకున్న తామరతూడులా అనుభూతి చెందుతుంది తనకి ఆ నగ అంటే వున్న ప్రత్యేకాభిమానం అమ్మకి తెలుసు అంచేత, తనకి యింకేమి నగలు లేవన్న జాలితోనూ ఆ నగని తనకే యిస్తుంటుంది అమ్మ

అమ్మ లేకపోతే యిన్ని యింకెన్ని కోల్పోవలసి వస్తుందో? తనింక పసిపాపలా ఎవరి దగ్గర ప్రవర్తించ గలదు? ఇంక అక్కే తనకి అమ్మ. దానికీ తన సున్నితత్వం చూస్తే కోపం. మొండిగా వుండమని కేక లేస్తుంది. అయినా, క్రిందటేడు అమ్మకి చికాకు చేసినప్పుడు తనని ఎంతలా ఓదార్చింది? కేకలేసి భోజనం పెట్టించింది పెద్దన్నయ్యా, చిన్నన్నయ్యా కూడా తనకి ధైర్యం చెప్పారు. ఇంక అన్నలే తనకి తండ్రి, అక్కే అమ్మ అవుతారేమో. కానీ.... కానీ... సీత యింక ఆలోచించలేక కళ్లల్లో తిరుగుతున్న నీటిని అదిమి పెడుతూ కళ్లు మరింత గట్టిగా మూసుకుంది

వాళ్లు యిల్లు చేరేసరికి రాత్రి పన్నెండవుతోంది. ఇంట్లో పిల్లలు మాత్రం నిద్ర పోతున్నారు. రామలక్ష్మమ్మ పరిస్థితి చెరుపూ మరుపూగా వుంది సీత మేనమామ ఒకాయన, పెత్తల్లి ఒకావిడ చెరో మూలా కునికిపాట్లు పడుతున్నారు. సుందరం, కాత్యాయని, వేణు, వేణు భార్య లక్ష్మి, వనజ, వనజ భర్త నాగేంద్ర అంతా మేలుకునే వున్నారు.

తలుపు చప్పుడుకి వనజ తలుపు తీసింది. అక్కని చూస్తూనే, "అక్కా, అమ్మ కెలా వుందక్కా?" అంది సీత కళ్ల నీళ్లతో బేలగా. వనజ చెల్లెలి చెయ్యి పట్టుకుని దగ్గరగా తీసుకుంది. "ఇంక ఆశ లేదే. నువ్వొస్తావనే, నీ కోసమే ఆవిడ ప్రాణం నిలబడి నట్టుంది. రా, అమ్మని చూద్దువు గాని...." అంది కన్నీళ్లతోనే.

సీత ఏడుస్తూ అక్కతో వెళ్లింది రామలక్ష్మమ్మకి ఒంటిమీద తెలివి లేదు. సీత కుదిపినా తెలివి రాలేదు సీత ఏడుస్తూ అక్కని హత్తుకు పోయింది. వనజ చెల్లెల్ని ఓదారుస్తుండగా, కాత్యాయని కూడా వచ్చింది. తనూ కన్నీరు తుడుచుకుంటూ, "బాధపడకమ్మా, ఆవిడ పుణ్యాత్మురాలనుకో, యాతన అట్టే లేదు ..." అంది.

"బ్రతికినంత కాలం ఎవర్నీ పల్లెత్తు మాట అన్న పాపాన పోలేదు మరి...." అంది లక్ష్మి కన్నీటితోనే.

సీతని అందరూ ఓదార్చి యివతలికి తీసుకొచ్చారు. కాత్యాయని అంతకు ముందే చేసి వుంచిన ఉప్మా, వేడి కాఫీ తీసుకొచ్చి యిచ్చింది. సీత తిరస్కరిస్తుంటే, సుందరం, వేణు దెబ్బలాడారు.

"అమ్మతప్ప మేమెవరం లేమనుకున్నావా, నన్నూ వదిన్నే అమ్మా నాన్నా అనుకో!" అన్నాడు సుందరం.

"మొదట్నుంచీ ఉత్త పిచ్చి మొద్దు. పైగా కడసారపుది. అంచేత అమ్మ ప్రాణాలన్నీ దీని మీదే పెట్టుకు బ్రతికింది!" లక్ష్మితో అంది వనజ.

"అఁ! ఆవిడ సీత గురించే ఎక్కువ యిదైపోయే వారు! పాపం, సీతని కళ్లారా చూడగలిగితే అంతే చాలు! వెన్న లాంటి మనసు కదా, అత్తయ్యగారిది! ఏనాడూ నన్ను చిన్నమెత్తు మాట కూడా అన్న పాపాన పోలేదు!" అంది లక్ష్మి

"నాలుగు పురుళ్లయ్యాయా, నాకు? అమ్మ లేదనే లోటు లేకుండా అన్నీ ఆవిడే చేశారు. ఆవిడ లేకపోతే నిజంగా నాకు పెద్ద లోటే...." అంది కాత్యాయని.

అవతల సుందరం, వేణు కూడా ఏదో మాట్లాడు తున్నారు. అన్నీ మౌనంగా వింటున్నాడు విష్ణు

ఒక పావు గంట గడిచేసరికి రామలక్ష్మమ్మ మూలిగింది. అందరూ ఆవిడ దగ్గరకి పరిగెత్తారు

"అమ్మా, అమ్మా ." అంటూ కన్నీరు బిగబట్టుకుని తల్లిని కుదిపింది సీత

రామలక్ష్మమ్మ నెమ్మదిగా కళ్లు తెరిచింది మరుక్షణం సీతని గుర్తించిన ఆనందం ఆవిడ కళ్లల్లో మెరిసింది "సీతా .." అని హీనంగా పలుకుతూ చెయ్యి చాపింది. సీతకి మరి దుఃఖం ఆగలేదు. తల్లి చెయ్యి అందుకుని అందులో ముఖం దాచుకుంది

రామలక్ష్మమ్మ సీత ముఖం నిమిరింది. "బాగున్నావా ?" అన్నట్టు చెయ్యెత్తి సైగ చేసింది. "బావున్నానమ్మా ." అంది సీత కన్నీళ్లతో

ఆవిడ విష్ణునీ పిల్లల్నీ కూడా చూసింది. శుష్కహాసంతో నే పరామర్శించింది

తర్వాత ఆవిడ చూపు క్షణకాలం సీత మొద మీద నిలిచింది. వెంటనే, పెద్ద కోడల్ని దగ్గరకి రమ్మని సైగ వేసి పిలిచింది

కాత్యాయని దగ్గరకి వచ్చింది!

"నా నెక్లెస్..." తీసుకురమ్మన్నట్టు సైగ చేసింది రామలక్ష్మమ్మ.

వెంటనే కాత్యాయని ముఖం మారి పోయింది' సపోర్ట్ కోసమన్నట్టు సుందరం వేపు చూసింది' సుందరం మొహం తిప్పుకున్నాడు!

"ఇప్పు డెందుకమ్మా అవన్నీ ." వేణు వారించ బోయాడు. రామలక్ష్మమ్మ వినలేదు' సీతా, విష్ణు కూడా వారించబోయారు. లాభం లేకపోయింది

కాత్యాయని గత్యంతరం లేనట్టు వెళ్ళి నెక్లెస్ తీసుకు వచ్చింది'

రామలక్ష్మమ్మ దాన్ని అందుకుని, సీత చేతిలో పెట్టింది "ఇప్పుడు యిదెందుకమ్మా నాకు? దీనికోసం వచ్చానా నేను. నువ్వు కులాసాగా వుంటే చాలమ్మా నాకు!" సీత ఏడుస్తూ అంది

రామలక్ష్మమ్మ కళ్ళల్లో నీరు మెరిసింది' వీల్లేదు, తీసుకోమన్నట్టు సైగ చేసింది.

'అక్కా, నువ్వైనా చెప్పు అమ్మకి. ఏమిటీ పిచ్చి పని..?" వనజ వేపు చూసిన సీత నిర్ఘాంత పోయింది. వనజ ముఖంలో అసహనం, అసంతృప్తి మెర మెర లాడుతున్నాయి

గు(ప్ర)ణం!

ఒకరు పై మెట్టుమీదుంటే
ఓర్వలేని గుణం!
అదే మనిషి మనుగడకు
ప్రతిబంధకమయ్యే పెద్ద వ్రణం!!
ఈ వ్రణంతో బాధపడుతున్నారు
నేడెంతో మంది జనం!
ఈ గుణం మానుకుంటే
బ్రతుకంతా సుఖమయం!!

-లక్ష్మీ శ్రీనివాసన్

"పిచ్చి కేముందిలే, సీతా! ఆవిడకి నీ కివ్వాలని పించింది, యిస్తోంది' తీసుకో, మంచిదేగా ? అంది వనజ

తొలిసారిగా నాలుక పలికే మాటల్లోని నిజాయితీని గుర్తించింది సీత. ఆమె మనసు మొద్దుబారి పోయింది!

సీత తేరుకునే సరికి, కాత్యాయని వేపు చూస్తూ, రాజా " ఏడి అన్నట్టు సైగ చేస్తోంది రామలక్ష్మమ్మ

రాజా సందరం పెద్ద కొడుకు' రామలక్ష్మమ్మ మొదటి మనవడు

"నిద్రపోతున్నాడు!" మామూలుగా సమాధానం చెప్పింది కాత్యాయని.

సుందరం ఊరుకోలేక పోయాడు. వెళ్ళి రాజాని లేపి తీసుకు వచ్చాడు. ఆప్యాయంగా ఆ కుర్రాడి తల నిమిరింది రామలక్ష్మమ్మ.

మరో ఐదు నిమిషాల్లో ఆవిడకి వెక్కిళ్ళు ప్రారంభించాయి కాసేపటికి పరిస్థితి విషమించింది. సీత మేనమామ, పెత్తల్లి లాభం లేదు దింపెయ్యమన్నారు. సుందరం తల పట్టుకున్నాడు. వేణు కాళ్ళ వైపు వెళ్ళాడు. ఇద్దరూ కలిసి అరుబైట చాపమీద దక్షిణ ముఖంగా తల్లిని పడుకోబెట్టారు. సుందరం తల్లి నోట్లో తులసి తీర్థం పోశాడు. అతి కష్టంమీద ఒక గుటక పడిందేమో' ఆవిడ ప్రాణం అనంతంలో కలిసి పోయింది.

అందరూ గొల్లుమన్నారు'

"అమ్మా ' గుండె లవిసిపోయేలా రోదిస్తోంది సీత.

"మాట్లాడమ్మా' అప్పుడే ఏం తొందరై పోయిందమ్మా నీకు . నన్ను నిర్దాక్షిణ్యంగా వదిలేసి వెళ్ళిపోయావే. అంటూ ఏడుస్తోంది

"సీతా ఊరుకో' కడసారి నువ్వు చూడ గలిగావు ఆ జ్ఞాపకాన్ని మనసులో భద్రపరుచుకో మీ అమ్మగారు నీ మనసులో చిరంజీవిగా వుంటారు' వూరుకో. "సీతని ఓదార్చాడు విష్ణు.

తెల్లవారి శవం వెళ్ళేదాకా ఎవరు ఏడుస్తున్నారో, ఎవరు తనని ఓదారుస్తున్నారో స్పృహ లేకుండానే గడిపింది సీత. శవాన్ని తీసుకు పోతున్నపుడు సీతని ఎవరూ పట్టలేక పోయారు "వదలండి, అమ్మ మరి

ఈ 'వేమన' పద్యాలు



పాదమున నడుచు నరుడట
లేదనగా భూమిదిరుగు లెస్సగ తనకే
యేదైన హాని వచ్చిన
సాధన పాదంబు నడువ జరుగదు వేమా

నాకు కనబడదు! మరి సీతా అని పిలవదు మళ్లీ చూస్తాను!" అంటూ శవం వెనక పరిగెత్తింది.

విష్ణు, వనజ కలిసి బలవంతంగా వెనక్కి లాక్కొచ్చారు సీతని. సీత ఏడుపుకి అంతు లేకుండా పోయింది అందరూ స్నానాలు చేశారు. సీతని బలవంతంగా లాక్కెళ్లి స్నానం చేయించారు కాఫీ యివ్వబోతే ససేమిరా వద్దంది సీత! విష్ణు బలవంతం మీద ఎలాగో తాగింది! అది వెంటనే వాంతి అయిపోయింది

విష్ణు యింక ఊరుకోలేక పోయాడు! గదిలో పక్క వేసి, ఫాన్ వేసి, సీతని లాక్కొచ్చాడు

"సీతా! నా ముఖం చూసి చెప్పు, మీ అమ్మగారు తప్ప యింకెవరూ లేరా నీకు? నేను, పిల్లలు ఏమయిపోతా మనుకున్నావ్? కాసేపు పడుకో .."

అనురాగపు టంచుల్లో

అంటూ బలవంతంగా పడుకో బెట్టాడు.

ఎలాగో ఓ పావు గంట పడుకుంది సీత. మరి పడుకోలేక లేచి బైటి కొచ్చింది. వంటింటివేపు నడుస్తున్నదల్లా వంటింట్లోంచి వినబడుతున్న మాటలు విని ఆగి పోయింది.

వంట చేస్తూ మాట్లాడుకుంటున్నారు, కాత్యాయనీ, లక్ష్మీ.

"మొత్తానికి కోడళ్లం మనం గుర్తు రాలేదు, చూడు!" అంటోంది కాత్యాయని.

"కోడళ్లెందు కనుకుంటున్నావ్, తద్దినం వంటలు వండడానికే...." అంది లక్ష్మి.

"ముందుగా ఆ మాట బైట పెడితే మేమెక్కడ పడనివ్వమనో గాబోలు చచ్చే క్షణం దాకా చెప్పలేదు చూడు, ముసలావిడ " అంది కాత్యాయని.

సీత నివ్వెర పోయింది! మరి వంటింట్లోకి వెళ్లే ప్రయత్నం మానుకుని వెనుదిరిగి సావిట్లోకి వెళ్లబోయి, మళ్లీ ఆగిపోయింది

"మొత్తానికి చివరి క్షణంలో వచ్చి ఐదు తులాలు జాక్‌పాట్ కొట్టేసింది చూడు, నీ చెల్లెలు! నువ్వో వున్నావు. " అంటున్నాడు నాగేంద్ర.

బాగుంది, నేనేం కలగన్నానా? ఇంకా అమ్మ పోయాక అన్నయ్యేమైనా జవహరీ గురించి ఎత్తుతాడేమో, అమ్మ గుర్తుగా నాక్కావాలిరా అనడుగుదామను కున్నాను గాని! ఐనా, ఆవిడకి మొదట్నుంచీ అదంటేనే పక్షపాత బుద్ధి లెండి.. " అంది వనజ

'మీ మరిది చూడు, ఎంచక్కా పక్క వేసి ఆవిణ్ని పడుకో బెట్టాడో ."

"అయ్యో, అంత మాలక్ష్మిని వెంట బెట్టుకొస్తున్న పెళ్లానికి ఆ మాత్రం చెయ్యొద్దుటండీ... మీ మగాళ్లంతా యింతే"

"అయితే నీకో చిల్లిగవ్వ కూడా రాలేదు గదా.... నేన్నిన్ను తిడుతున్నానటోయ్

"మీరు వేరు ."

సీత తల గిర్రున తిరిగింది ఆ క్షణంలో సీత కనిపించింది యీ పయోముఖ విషకుంభాల మధ్య నించి సుదూర తీరాలకి వెళ్లిపోయిన తల్లి ఎంత అదృష్టవంతురాలా అని!

పన్నెండో రోజు దాకా క్షణం ఒక యుగంగా గడిపింది సీత. పన్నెండో రోజు భోజనాలయాక, బైల్దేరబోతూ, సుందరం దగ్గరకి వెళ్లింది. తను తెచ్చిన నెక్లెస్ అతని చేతుల్లో పెట్టి వంగి నమస్కారం చేసింది.

"చివరి క్షణాల్లో అమ్మని నొప్పించలేక తీసుకున్నాను గాని యిది నాకు వద్దన్నయ్యా! అమ్మ ఎక్కడున్నా యీ పిచ్చి సీతని మర్చిపోదు! ఆశీర్వదిస్తూనే వుంటుంది. ఆ నమ్మకం కలిగించే బలం చాలు నాకు!" అంది.

ఈ పన్నెండు రోజుల్లో గడించిన అనుభవాలతో కలిగిన గాంభీర్యంతో కొత్త సీతగా బైటి కొచ్చింది. తాను పుట్టి, పెరిగిన ఆ యింటిని మనసారా మరో సారి చూసుకుంది. భర్త, పిల్లలతో కలిసి తన యింటికి వచ్చేసింది.

ఆ రాత్రి నిద్ర పట్టని అశాంతిలో విష్ణు దగ్గరకి తీసుకున్నప్పుడు మాత్రం, మేకపోతు గాంభీర్య మంతా కరిగిపోగా, అతనికి హత్తుకు పోయి వెక్కి వెక్కి ఏడ్చింది.

"నాకింకా చాలా మంది ఉన్నారనుకున్నానండీ.... కానీ ఎవ్వరూ లేరు, మీరు తప్ప!" అంది.

విష్ణు ఏమీ మాట్లాడలేదు. సీతని మరింత ఓదారుస్తున్నట్టు గుండెలకి హత్తుకున్నాడు. కానీ మనసులో మాత్రం అనుకున్నాడు – "అనురాగ శిఖరాన్ని అధిరోహించి అంచున నిలబడి చూస్తే అవలి వైపు ధన దాహపు టగాధం కనిపిస్తుంది. దానిలో పడని మనం ధన్యులం సీతా!" □



నైజాం శ్రీకృష్ణా ఎంటర్ప్రైజెస్, సీడెడ్ RM కంబైన్స్,



(గత సంచిక తరువాయి)

అన్నట్టుగానే పురమాయించిన వీణ బొబ్బిలినుండి వచ్చింది. గురువుగారికి గురుదక్షిణ యిచ్చి వీణను తాకినపుడు ఆమె శరీరం ఝల్లుమంది. ఆనందంతో పులకరించింది. ఇన్నాళ్ళూ ఊహల్లో నిలిచిన అపురూప వాద్యం చేతికొచ్చింది.. ఇది కలా, నిజమా అన్నట్టు చేత్తో అపురూపంగా వీణను తడిమింది.

ఆమె ఆరాటం చూసి తల్లిదండ్రులకు కళ్ళనీళ్ళు తిరిగాయి అమ్మాయిలో కోరికను ఇంతగా తొక్కిపెట్టామా అని కొంచెం బాధపడ్డారు. ఆ భావన కొద్దిగా వారి హృదయంలో అలజడిని రేపింది.ఇద్దరూ కలిసి ఒకేసారి ఇలా అన్నారు "ఇంక శ్రద్ధగా వాయించుకోమ్మా. ఇంకెప్పుడునిన్ను ఆటంకపరచం."

"అమ్మా! నీ కోరిక తీరిందికదూ? ఇంక రోజూ నాకు చదువుతో పాటు నువ్వు నేర్చుకున్న సంగీతాన్ని వినిపించాలి." అని ప్రయివేటుమాస్టారు అన్నారు. ఆయన ప్రోత్సాహంవల్లనే ఇంతజరిగింది అనే కృతజ్ఞత ఆమె మనసులో నిండింది. వెంటనే ఆయనకు పాదాభివందనం చేసింది.

ఇలా కల్యాణి బాల్యం వీడింది. విరిసీ విరియని మొగ్గలాంటి సౌందర్యం. ఆ రోజుతో ఆమెకు కీర్తనలు చిన్నచిన్నవి అయినాయి. కొద్దిగా కష్టమైనవి రాగస్వరూపాన్ని స్పష్టంగా ప్రతిబింబించే విళంబ కాల కీర్తనలు మొదలు పెడతారు.

ముందుగా గురువుగారిలా అన్నారు.

"అమ్మా నీకు తాళాలన్నీ క్షుణ్ణంగా నేర్పాను. 35 తాళాల పథకం వేయడం నేర్పాను. 72 మేళకర్తల చక్రం ఎలావేయాలో నేర్పాను. జనకజన్యరాగాలు వివరణ మొదలైనవి చెప్పాను. నువ్వింతవరకూ శ్రద్ధగా సాధనచేసి ప్రారంభదశను దాటావు. ఇంకకీర్తన వాయించడం వచ్చింది. ఇంకనుండి నువ్వు సంగీతాన్ని తపస్సుగా భావించాలి. అప్పుడే కళామతల్లి కరుణాకటాక్షం కలుగుతుంది."

"నాకీమాత్రం అంటిందంటే అది మీరు నాపై తీసుకున్న శ్రద్ధే గురువుగారు. ఓపికతో అంతదూరం నుండి వచ్చారు.వచ్చిన వరకు నాపై శ్రద్ధ తీసుకున్నారు. నాచే సాధన చేయించారు." అని నమస్కరించింది.

ఆలా (రాగం) సౌరాష్ట్రంలోని గణపతి కీర్తనతో మొదలైంది ఆమె సంగీత తపస్సు. ఇంకో మూడు సంవత్సరాలు నిరాటంకంగా ఆమె సంగీతం కొనసాగింది

ఇప్పుడామె తొలియవ్వనంలోకి అడుగుపెట్టిన బంగారుబొమ్మ.

తాము ఎన్నడూ వినని చక్కని కీర్తనలు, భావయుక్తంగా చీకటితో లేచి సాధన చేస్తోంటే తల్లీతండ్రి ఎంతో సంతోషించారు. ఆ గానమాధుర్యంతో ఇల్లు మార్మోగేది. ఆమె కష్టపడి సాధన చేయడం, ఎలాగో ఏ రోజుది ఆ రోజు పూర్తి చేయడం గమనించారు ఆమె తండ్రి. ఆయన ఏమనుకున్నారో ఏమో సంబంధాలు చూడటం తగ్గించారు.

ఇటుచూస్తే పిల్ల పూర్తిగా అందులో లీనమైంది ఇటువంటి పిల్లని వివాహమనే కూపంలో తోయడం ఎందుకో నచ్చలేదు. మాష్టారు అన్నట్టు అది మూఢాచారంలాగే తోచింది. అది ఇంట్లో ఉన్నంతవరకే తోచేది బయటకు వెళ్ళగానే అమ్మాయికి వివాహం చేయరా అని అంతా అడిగేవారు. "నీ కెటూ వంశాంకురం పుట్టేయోగంలేదు. అమ్మాయికి పదహారేళ్ళు వచ్చాయి. ఆమెకు పెళ్ళిచేసి ఆమె సంతానాన్ని దగ్గరుంచుకో." అని పెద్దవారు సలహాఇచ్చేవారు.

మళ్ళీ ఇంటికొచ్చే సరికి వీణ చేత పుచ్చుకున్న కూతురు కన్పించేది..వారి హితోపదేశాలు గాలికెగిరి పోయేవి.

"మంగా అమ్మాయి విద్యకు ఆటంకం కలిగించడం మంచిదంటావా?" అని భార్యను అడిగేవారు.

"ఎటూ ఈ దారి తొక్కాంకద! మన బంధువుల ఇళ్ళలో కూడా ఆలస్యంగా వివాహం అయిన వారున్నారు. ఇంకో సంవత్సరం కానీయండి. అప్పుడు చూద్దాం?"

"అమ్మాయి వీణ చక్కగా నేర్చుకుంటున్నది. దాని విద్యకు సరిపోయిన సంబంధం చేస్తాను. బాగా చదువుకున్న కుఱ్ఱవాడికే ఇచ్చి చేస్తాను" అని అడిగిన బంధువులకు చెప్పారు రమణమూర్తిగారు. శ్రేయోభిలాషులు మాత్రం-

"పోనీ నీకూతురైనా మనింట్లో విద్య నేర్చింది. సంతోషం" అన్నారు. మంచివారినే తన పరిసరాల్లో మసలనిచ్చే రమణమూర్తిగారికి విరోధులు తక్కువ.

మాష్టారు ప్రోత్సాహం వలన చదువు కూడా చక్కగా అబ్బింది. అందువలన

జరిగిన కథ –2:– వసంత తన భర్త భానుమూర్తి ప్రోత్సాహంతో గురుకుల వాస పద్ధతిన ప్రారంభించిన స్కూలులో వీణ కచేరి చేయడానికై తన స్నేహితురాలు లలితను ఆహ్వానిస్తుంది. లలిత వీణ కచేరి విన్న వారంతా ఆమెని ప్రశంసిస్తారు. వసంత లలితకు కళ్యాణి కథను చెప్పడం ప్రారంభిస్తుంది. కళ్యాణి అయినింటి ఆడబడుచు. అక్షరాభ్యాసం రోజున సరస్వతీ దేవిని పూజిస్తున్న కళ్యాణి దృష్టి ఆ దేవి చేతిలోని వీణపై పడింది. అప్పటి నుండి ఆ అమ్మాయికి తనూ వీణ నేర్చుకోవాలనే కోరిక బలపడ సాగింది. ఎలాగయితేనేం తన పంతం నెగ్గించుకొంది కళ్యాణి. ఆమె తల్లిదండ్రులు ఆమెకు వీణ నేర్పించడానికి అంగీకరించటమే గాకుండా ఓ గురువుని కూడా కుదుర్చుతారు. ఆయన రోజు ఇంటికి వచ్చి కళ్యాణికి వీణ నేర్పుతుంటాడు.



కీర్తనలలో పొందుపరచిన కఠినమైన సాహిత్యాన్ని కూడా పలుకుతోందామె గొంతు.

కల్యాణి గురువు మంచి మంచి కచేరీలు విజయనగరం, విశాఖపట్నంలలో జరిగినపుడు ఆమెను వెంట పెట్టుకొని వెళ్ళేవారు.

అప్పుడు కల్యాణితో తల్లి కూడా వెళ్ళేది. దగ్గరే ఉన్న పట్నవాసం నాగరికతకి పల్లెలోని మూర్ఖత్వానికి గల తేడాను గమనించేది.

"అమ్మాయ్! ఎప్పుడు వంటావార్పు తప్ప ఇంకేం తెలియదే! చూడు ఇక్కడ ఆడపిల్లలు కూడా మగపిల్లలతో సమానంగా చదువుకుంటున్నారు. వండి వార్చి నడుములు పడిపోడం మాత్రమే తెలుసునాకు. కాస్త ముఖం కడుక్కొని, తయారవడం నీతో వస్తున్నాను కనుక అలవాటైంది". అనేది.

"అంతేకాదమ్మా! చూశావా మన బంధువులు పల్లెలో వారైతే ఏం సంగీతం అని ఈసడించేవారు. వీళ్ళు చూడు మనకెంత ప్రోత్సాహంగా మాట్లాడుతున్నారో? చేస్తున్నారో? పైగా మనం గనుక మాష్టరు గారికి ఏలోటూ లేకుండా, చక్కగా బండి, సంవత్సర గ్రాసం, ఇంకా ఏవో పెడ్తున్నారంట. ఇక్కడ మహారాజు గారి సత్రపు భోజనంతో నే చాలా మంది నేర్చుకొంటున్నారుట."

"అవునమ్మా! మన గురువుగారు మాత్రం మన ఆస్తిపాస్తులు చూసి వస్తున్నారంటావా? ఎంత మాత్రం కాదు. ఆయన గొప్ప విద్వాంసులు. మంచి ఆస్తికలవారే.... అతి బీదస్థితిలో ఉన్న విద్యార్థులకు భోజన వసతి సదుపాయాలు చేసి విద్యనేర్పేవారు. ఇలా చాలామంది ఆయన చేతిలో విద్వాంసులుగా రాణించారు. ఆయన సహృదయత తెలిసి ఎంతో మంది విద్యార్థులు ఆయనను వెతుక్కొచ్చి మరీ చేరతారు. వృద్ధాప్యంలో ఆయన పెద్దగా నిలవ చేయలేక పోయారు. శిష్యుల భక్తిశ్రద్ధలే ఆయనకు తరగని ఆస్థి."

"అవునమ్మా! మర్మం విడిచి ఈ విద్య చెప్పేవారే చ్చాలా అరుదు. మిమ్మల్ని కచేరీలకు , పోటీలకు ఇలా తీసుకు వస్తున్నారంటే నిజంగా మీరెంత ఇచ్చినా ఆయనకు ఋణపడినట్లే".

కల్యాణికి చెప్పేసరికే ఆయనకు వృద్ధాప్యం వచ్చింది. అయినా శక్తి వంచన లేకుండా ఓర్చుకుని వచ్చేవారు.

ఆయన దగ్గర నేర్చుకున్న ఒకే ఒక్క ఆడపిల్ల కల్యాణి. మగ పిల్లలయితే ఎంతో శ్రమకు ఓర్చి తెల్లారు ఝామున లేచేవారు. చలిలో నీటిలో నిలబడి స్వరస్థానాలను పట్టేవారు. గాత్రాన్ని శృతి పక్వంగా ఉంచుకోడానికి ఎంతో ప్రయాస పడేవారు. తాళంలను తప్పకుండా ఉండడానికి పదేపదే వేసే వారు. తనకి ఎన్నో సపర్యలు చేసేవారు.

కల్యాణి వారికి భిన్నంగా తెల్లగా నాజూగ్గా ఉండేది. దుస్తులు తెలుపు రంగువి తప్ప మరే ఇతరరంగులూ కట్టేదికాదు. ఎంత సాధన చేసినా చేసినట్లే కనిపించేదికాదు. ఆయన కళ్ళముందే యవ్వన దశలోకి వచ్చింది. మెట్రిక్కు పాసయింది. రమణమూర్తి గారు చదివిస్తే ఎంత పెద్ద చదువులైనా చదవగలిగేట్టుంది.

రసరాగ వాహిని

అయినా ప్రయివేటు మాష్టరు గారు అమెపై మమకారం విడలేక పోయారు. లోకజ్ఞానానికి సంబంధించినవి సాహిత్యపు విలువలు కలిగినవి తెచ్చి ఇచ్చేవారు. అమె పాట వీణ విని వెళ్ళేవారు.

ఉన్నట్టుండి గురువు వారం రోజులు రాలేదు. కల్యాణి కాలుగాలిన పిల్లిలా ఇంట్లోంచి బైటికి, బైటి నుండి ఇంట్లోకి తిరగసాగింది. అమెకి త్యాగరాజు, దీక్షితారు, శ్యామ శాస్త్రి మొదలైన వారి కీర్తనలు వచ్చును. కీర్తనను స్వర సంచారాన్ని చూసి వాయించే నేర్పు వచ్చింది. ఇక పోతే అష్టపదులు, తరంగాలు, జావళీలు, పదాలు మొదలైనవి చెప్పలేదు. రాగం స్వయంగా బెదురుతూనైనా వాయిస్తోంది. స్వరం వేస్తోంది. ఎంతో ప్రోత్సహించే గురువుగారు ఎందుకు రాలేదో నని పరిపరి విధాలుగా ఆలోచిస్తోంది.

ఇంకో వారం గడిచింది. కల్యాణి తండ్రి స్వయంగా వెళ్ళి చూసి వచ్చారు. గురువుగారికి జబ్బు చేసింది. అందులో వృద్ధులు. బాగా డీలా పడ్డారు. ఈ వార్త ఎవరిచేతో కబురు పంపగా విన్నది కల్యాణి.

"నాన్నగారూ! ఒక్క సారి మీరు చూసిరండి." అని తండ్రితో అన్నది.

'మీరు కూడా రండమ్మా! అందరం వెళ్ళి చూసి వద్దాం" అన్నారు.

అమెకి గురువు ఇల్లు ఒక పవిత్రమైన ప్రదేశంలా తోచింది. అంతా సంగీత మయమే! అయన శిష్యులు అయనకు సకలోపచారాలు చేస్తున్నారు.

కుశల ప్రశ్నలు అయాయి. చిన్న బోయిన కల్యాణి ముఖం చూసి అయన ప్రేమగా-

"అమ్మా! దిగులు పడక! నాకు తగ్గగానే వస్తాను. అంత వరకూ ఎలాగో సాధన చేయి." ఇంటికి వస్తూ కల్యాణి పరిపరి విధాలుగా అనుకొంది.

"అయ్యో నేను అడపిల్లను గనుక కదా గురువుగారి వెంబడే ఉండి పరిచర్యలు చేయలేక పోయాను. సంగీతం నేర్పించడమే అబ్బురం! ఇంక గురువు ఇంట ఉండనిస్తారా? తనకున్న ధనం చూసి తనచే పరిచర్యలు చేయనిస్తారా?"

రెండు రోజుల వరకూ బలహీనంగా ఉన్న గురువే అమె కళ్ళలో మెదిలారు

ఇలా నెల రోజులు గడిచాయి. దగ్గర గురువు లెవరూ లేరు. అమెకు వీణ వాయించనిదే తోచదు.

అయన రోజూ వచ్చే సమయానికి వీణ చేత బుచ్చుకొనేది. అయన ఎదురుగా ఉన్నట్లే ఊహించుకొనేది. ఎంతగా సాధన చేసినా గురువు లేని వెలితి వెలితే! అదే అమెని కృంగదీసేది. ఎంత సమయం వాయించినా అమెకి తృప్తి ఉండేది కాదు

ఇంకో నెల కూడా అలాగే గడిచింది. రమణమూర్తి గారు కూతురు వాలకం కనిపెట్టాడు అమె దిగులుగా తిరిగితే అయన తట్టుకోలేడు. గురువుగారికి కబురు చేశారు. అయన అరోగ్యంగా ఉన్నారో లేదో, లేకపోతే అయన శిష్యులనెవరినైనా పంపమని మనిషితో చెప్పి మరీ పంపారు.

వారం రోజుల తర్వాత కబురు వచ్చింది. బండి పంపమన్న మాట ఒక్కటే వచ్చిన మనిషి చెప్పాడు. ఆ ఒక్క మాటకే కల్యాణికి చెప్పరాని అనందం కలిగింది.

ఎడ్ల బండిని జాగ్రత్తగా నడపమని వెళ్ళేప్పుడు బండివాడికి మరీ మరీ చెప్పింది.

గురువు గారి ప్రయాణంలో అలసివస్తారని అయనకన్నీ సిద్ధం చేసింది. ఇంట్లోంచి బైటికి బైటి నుండి ఇంట్లోకి కాలుగాలిన పిల్లిలా తిరగసాగింది.

ఎలాగైతేనేం బండి శబ్దం వినవచ్చింది. అతృతగా వీధిలోకెళ్ళిన కల్యాణికి గురువుగారు కాదుకన్పించింది. ఎవరో కొత్త వ్యక్తి. అది యువకుడు. బండినడిపే మనిషంత మోటుగానూ ఉన్న అమనిషిని చూసి నిరాశ చెందింది. నోటమాట రాక అలాగే నిలబడి పోయింది.

గురువుగారు వచ్చారేమో నని ఇవతలకు వచ్చిన మంగ, అరుగు మీదున్న కూతుర్ని చూసింది

"ఏమే! అలా బొమ్మలా నిలబడ్డావు?" అని అడిగింది 'బండి దిగి నిలబడ్డ యువకుడ్ని చూసింది.

నీరుకావిరంగు పంచ, లాల్చీ ధరించాడు. ఛామనచాయ ముఖం. బలిష్టమైన శరీరం. ఒడ్డూ పొడుగూ భారిగా ఉన్నా ముఖంలో లేతదనం తొంగి చూస్తోంది.

"మీరేనామ్మా, రమణమూర్తిగారి భార్య? కల్యాణంటే ఈవిడేనా?" అని ముఖమాటం లేకుండా అడిగాడు. అది కల్యాణి వైపు నిర్భయంగా తేరిపార చూసి మరీ అడిగాడు.

అవునని తలూపింది విధిలేక కల్యాణి.

"ఏం బాబూ! అయనకి అరోగ్యం ఇంకా తగ్గలేదా? ముందు లోపలికి రానాయనా" అని లోపలకి పిలిచింది.

ఉస్సురని నిట్టూరుస్తూ మధ్యహాల్లోకి వెళ్ళి కూలబడింది కల్యాణి.

'అయ్యో గురువుగారు ఎలా ఉన్నారని అతడ్ని అడగలేదు! అయినా ఏంటబ్బా, అచ్చం బండి నాయుడిలా ఉన్నాడు. ఇతను తప్ప ఎవరూ కబురు పంపడానికి దొరకలేదా? కొట్టినట్టు మాట్లాడతాడు" అనుకుంది.

"అమ్మా" అని అప్రయత్నంగానే తల్లిని కేకేసింది. అమె అరాటం నిలవనీయలేదు.

మంగ లోపలికి వచ్చి-

"చూడు కల్యాణి! ఈ ఉత్తరం మీ గురువుగారు పంపారు." తీసి చదివింది కల్యాణి.

కార్టూనిస్టులకు సూచనలు !

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.
- ★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !
- ★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ **మీదే** పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

రసరాగ వాహిని

చిరంజీవి కల్యాణికి మీ గురువు ఆశీర్వచనములు.

నా ఆరోగ్యం ఇంకా సరిగ్గాలేదు. నేను పంపిన ఈ కూర్మయ్య అతి యోగ్యుడు. మంచి విద్య ఉన్నవాడు. నువ్వు ప్రస్తుతం అతని దగ్గర నేర్చుకో నువ్వింకా వృద్ధిలోకి రావాలి. నీ విద్య పూర్తి కావాలి. నా అనారోగ్యం వలన నీ విద్యను ఒకదారికి తేలేక పోయానే అన్న చింత నన్ను క్రుంగదీస్తోంది. నా మాట మన్నించి నేనూ అతడూ ఒకటే అనుకుని భావించు.

ఆశీస్సులతో
నీ గురువు

పైకే బిగ్గరగా చదివింది.

"నిజమే కల్యాణి! మీ గురువు యోగ్యుడు కనుకే పంపి ఉంటారు". అన్న తీర్మానం ఏకగ్రీవంగా చేసింది మంగ.

"అతను చూస్తే అంత మొరటుగా ఉన్నాడు. చూస్తేనే భయంగా ఉంది ఎలాకూర్చోడం" అనుకుంది.

"ఇంకేం సందేహం పెట్టుకోక వెళ్ళు, అతడు వచ్చి అర్ధగంటవుతూంది" అంది మంగ.

"నీకేది వచ్చినా పట్టలేమమ్మా. పదినిముషాలు కూడా పట్టుమని ఆపలేదు. అర్ధగంటలాగుందా? నాకంటె నీకే సంగీతంపై ఆసక్తి ఉన్నట్టుంది." అని నడచింది.

తలవంచుకొని అతని ఎదురుగా కూర్చొంది. మౌనంగా వీణ చేతిలోకి తీసుకుంది.

"ఏం కీర్తన వాయిస్తావు?" మళ్ళీ ఇందాకటి నిర్మొహమాటమే అతడి గొంతులో. నెమ్మదిగా అంది కల్యాణి.

"ఏది వాయించ మంటారు?" తలెత్తే ధైర్యం చిక్కలేదు.

"నీకు బాగా వచ్చింది వాయించు!" అన్నాడు.

హిందోళరాగం కొంచెం సేపు వాయించి "సామజవరగమనా" కీర్తన అందుకొంది. కీర్తన వాయించి తనకు చేతనయినట్టుగా స్వరకల్పన వేయసాగింది.

"మాడు! స్వరకల్పన అంత చప్పగా ఉండకూడదు. ఏదో మొక్కుబడిగ వేస్తున్నట్టుంది. నేను పాడతాను. నువ్వు వాయించు." ఆజ్ఞాపించాడతడు. ఈ పరిస్థితి ఎప్పుడూ ఎదుర్కోలేదు. గురువుగారు ఇలా వాయించేప్పుడు ఎప్పుడూ మధ్యలో ఆపించలేదు. పైగా,

"ఫర్వాలేదమ్మా! విద్యంతా ఒక్క రోజులో రాదుకదా! అలవాటు అవాలి". అనేవారు. కొన్ని కొన్ని మెళకువలు నిదానంగా అర్థమయ్యేట్టు చెప్పేవారు.

ఒక్కసారిగా కోపం వచ్చి వీణ క్రింద పెట్టేసింది.


అతను శృతి సవరించుకొని గొంతెత్తగానే ఆమెకోపం అంతా ఎగిరి పోయింది. చక్కని లయతో తాళం నడుస్తోంది. గొంతులో సెలయేటి తుళ్ళింతకుండే స్వేచ్ఛ ఉంది. అతి సునాయాసంగా స్వరకల్పన చేస్తున్నాడు. కల్యాణి వీణ చేతిలోకి తీసుకొని అతడు పాడిందంతా వెంట వెంటనే పట్టుదలగా వాయించింది.

"హిందోళరాగంలో ఇన్ని విధాలైన సంగతులు వేయవచ్చునా? హిందోళరాగం ఇతని గొంతులో ఎంత అందాన్ని సంతరించుకొంది", అనుకుంది.

అతడే మాట్లాడాడు.

"చాలా! ఇంక వాయించలేవు. ఇప్పటికే పంతం మీద వాయించావు. నీ కృషి బాగుంది. ఇంకా లోతుకు వెళ్ళి రాగానికి అందం తేవాలి. ఎంత తరచి చూసినా ఇంకా మిగిలే ఉంటుందనుకో. సరే! ఇంకోదైనా కీర్తన పాడు" అని ఆమెకి మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదు.

(ఇంకా ఉంది)



కాశ్మీర్ రాజావారి క్రికెట్ అభిరుచి

ఆటల్లో రాజా ఆట 'క్రికెట్' అంటారు ఆధునిక, నాగరిక క్రీడా సమాజములో ప్రత్యేక గుర్తింపు పొందాలంటే క్రికెట్ ఆటలో ప్రవేశము లేక పోయిన, నిబంధనములు తెలియక పోయిన ఆట తెల్సినట్లుగా, ఆసక్తి యున్నట్లుగా నటించుట, క్రికెట్ పోటీలు తిలకించుట, క్రికెట్ ఆటగాళ్ళ గురించి, పోటీలో స్కోరు గురించి చర్చించుట అవసరము మనలో అనేకులకు యీ దురలవాటు కలదు. మనము ప్రత్యక్షముగా యిటువంటి వారిని అనేకులను చూస్తున్నాము మన మహిళా లోకములో కూడా యీ అలవాటు కనిపిస్తూంది ఇది ఆంగ్లేయుల నుండి అలవడిన వాటిలో ఒకటి. అనేక మంది రాజులు, ఉన్నత అధికారులు, అధినేతలు, పెద్దలు తమకు కూడా క్రికెట్ ఆటలో ప్రవేశం యున్నట్లుగా తెల్పుటకు అప్పుడప్పుడు ప్రదర్శన పోటీలలో ఆడుట కలదు

అట్టి వారిలో యిది వరకు కాశ్మీరు సంస్థాన మహారాజా ఒకరు. వారి క్రికెట్ ఆటలో గల ప్రవేశం గురించి 'ది మాన్యూయల్ ఆఫ్ యిండియన్ క్రికెట్' అనే పుస్తకములో రచయిత మిహెర్ బోస్ వ్యంగ్యంగా తెల్పారు. పాపం కాశ్మీరు మహారాజా వార్కి క్రికెట్ ఆడాలనే సరదా యున్నది తమ రాజ ఠీవికి తగినట్లుగా, సామాన్యునిగా కనిపించకుండా ఎంతో దర్పముతో క్రికెట్ ఆటకు వచ్చేవారు. సాయంత్రం 3 గంటలకు సకల రాజ హంగులు సేవకులతో ప్రత్యేక వాహనములో క్రికెట్ ఆడుటకు వెళ్ళేవారు. వారు క్రీడాంగణములో ప్రవేశించగానే రాజ లాంఛనముగా అక్కడ యున్న ప్రత్యేక బ్యాండ్ బృందం కాశ్మీరు జాతీయగీతం (సంస్థాన) ఆలాపన చేసే వారు. రాజాగార్కి ప్రత్యేక గుడారం యుండేది. రాజాగారి కోసం నగర పెద్దలు వేచియుండేవారు వారివద్ద 'సలాం' లు అందుకొని రాజా గారు తన గుడారములో ప్రవేశించి 'డ్రస్' అయేవారు కొంచెం అప్పుడు ఆడుచున్న పెద్దల ఆట తిలకించుచు, తీక్షణముగా 'హుక్కా' పీల్చేవారు. ఎండ తగ్గిన తర్వాత 4–30 గం లకు బ్యాటింగు చేయుటకు నిర్ణయించుకొనే వారు. వారి ప్రత్యేక సిబ్బంది 'ప్యాడ్లు' కాళ్ళకు కట్టేవారు చేతులకు 'గ్లౌవ్స్' తొడిగించేవారు రాజా వారు నిలబడి కొంత సేపు అటు యిటు తిరిగే వారు అప్పుడు బ్యాటింగు చేయుచున్న వ్యక్తి 'అవుటు' అయేవాడు రాజా వారు హుందాగా చేతిలో బ్యాటు లేకుండా వికెట్ల వైపు వెళ్లేవారు. వారి వెనుక వారి సిబ్బంది బ్యాట్ పుచ్చుకొని వెళ్ళేవారు రాజావారు తమ 'తలపాగ' మాత్రము తీసేవారు కాదు వికెట్టు వద్ద 'బ్యాట్' తీసుకొని నిలబడేవారు బౌలరు నెమ్మదిగా బంతి బౌలు చేసేవాడు బంతి 'స్టమ్స్' కు తగిలిన 'అవుటు' అయినట్లుగా రిఫరీ ప్రకటించే వాడు కాదు 'నో బాల్'గా నిర్ణయం యిచ్చేవాడు. అలాగా 15–20 నిమిషాలు రాజావారు బ్యాటింగ్ చేసేవారు రాజావారు యిక ఆట నుంచి విరమించు కోదలచి నప్పుడు 'ఎల్ బిడబ్ల్యు' గా నిర్ణయము యిచ్చే వాడు రిఫరీ! రాజావారు బౌలింగు, ఫీల్డింగు చేయరు ఇక రాజావారు ఎన్ని పరుగులు చేసారు అనేది గాదు, స్కోరు షీట్‌లో 50కు పైగా పరుగులు రికార్డు చేసేవారు ఒక్కొక్క సారి 'సెంచరీ'లు కూడా యుండేవి రాజా వారు ప్రతి రోజు కొన్ని 'సిక్సర్లు' కూడా చేసే వారు!

అందుకే క్రికెట్ ఆటను మనము రాజాఆట అని పిలుస్తున్నాము అనిపిస్తూంది

–ముకరమ్



దూరదర్శనం

లత

అప్నా 'ఉత్సవ్'- అనేక మంది కళాకారులూ కళాప్రక్రియలూ చూపించే ఉత్సవ గుచ్ఛం - సాంస్కృతిక ధార. ఢిల్లీకి కళాప్రియులు వచ్చారు 4 వేల 'మంది కళాకారులు పాల్గొంటారు 'అని కమలేశ్‌జీ వ్యాఖ్యానించారు మొదట. ఆ ప్రదేశం పేరు కళానగర్ శ్రీ పి వి నరసింహారావు గారికి స్వాగతంగా ఘటనృత్యం - గంధర్వ నృత్యం - మణిపురి అస్సాం డాన్సర్ల మధ్య పి వి గారు పాపం ఎలాగో నడిచారు చప్పట్లు కొడుతూ మరి- ఒక పిల్ల వాడిని రాజకియంగా అంచుకుని కాస్త షో చేశారు పి వి గారు.

10 ఘటాలు ధరించిన నృత్యం సర్కస్ లా బాగుంది రాజస్థాన్ నృత్యం కాబొలు - జొహామనృత్యం - ఉత్సవ 'నృత్యం అన్నవి బాగున్నాయ్ - మరాటీ హరి కథ లాటివి - పళ్ళెం సర్కస్ - చిన్నిషహనాయ్- దక్షణ భారత•సన్నాయి తొక నృత్యం . ఖంగారు లేదు బంజారా నృత్యాన్నే అలా అంటారు మళ్ళీ దక్షిణాత్యుల వాద్యబృందం కన్నడిగుల - నృత్య నాటక - పులి ఆట - శూలాలు ధరించిన రాక్షస నృత్యం - జంతు నృత్యం - డ్రమ్ముల ధ్వని కోయ జంటల ఆటవిక నాట్య సింగారం కొద్ది కొద్దిగా చూపించారు' పి వి గారు ... పాపం కొద్దిగా భంగిమలు చూపించారు

వివిధ మతాలు, వివిధ సంస్కలు - వివిధ భాషలు - వివిధ నృతాలు - వివిధ గానాలు వైవిధ్య భారత దేశం యొక్క ప్రతినిధి నిజంగా ప్రధాన మంత్రి అంటే అతిశయోక్తి కాదు 6 55కి ప్రధాని కళానగరిలోకి ప్రవేశించారు. ఆయనే కుర్చీ తెచ్చి భార్యకు వేసి చిన్న షివత్రీ ప్రదర్శించారు నాలుగు వేల మంది కళాకారులు కాగడాలతో వస్తుంటే దేవలోకంలా సుధవ్యలా సుందరంగా ఉంది. గాలిలోంచి ప్రత్యక్ష మయిన సరస్వతి అక్కడఉంది. వినాయక నృత్యం ప్రారంభంలో ఉండి పూర్వ రాజోత్సవాన్ని గుర్తు తెస్తున్నది- జీవన నృత్యం - జీవిత ఉత్సవం - స్త్రీ పురుషుల వలిత నృత్యాలు - సమానత్వాన్ని జంతు నృత్యాలు మనిషిలో జాంతవ ప్రకృతినీ చాటు తున్నాయ్- ఈ విధంగా కళాకారులతో ధరిత్రి పవిత్ర అయింది- గరగ ధరించిన జానపద స్త్రీల అడుగులు తడబడ్డయి ఆ మహోత్సవ సంరంభానికి - కాని ఎవరికి క్లోజప్ లేక సంతగా ఉంది కెమెరా మాన్ అశ్రద్ధ అది.

లాంగ్ షాట్‌లో వివరాలు కలిసి పోతున్నాయి- కర్రలమీద నడిచే నృత్యమే అందాం కాని కర్రలకి క్లోజప్ ఎందుకు పాత కోటల్లో రాజుల బొమ్మల మేకప్పుతో కత్తి తిప్పటం నృత్యం అవుతుందా? ఏమో మరి భరత మునిని అడగాల్సిందే - మాట్లాడితే వివిధతామే ఏక్‌తా - అంటున్నారు.

అది బాగుంది - ఇడ- సింగళ. సంకల్ప వికల్ప - నిర్వికల్ప అంటూ కమలేష్ జీ వ్యాఖ్యానం వేదాంత పరంగా నృత్యం అంటే వికల్పం అనిపించేట్టు పెద్ద మాటలతో బ్రహ్మాండంగా ఉంది. దృశ్యం అలుక్కు పోయింది. దొమ్మరి మొగ్గలు తప్ప - గుర్రం - వృషభం మొదలయినవీ పులీ క్లోజప్‌లో కెమెరామన్ పొరపాటు వల్ల మనిషి కాళ్ళతో కనిపించినయ్. అరె ఇవి మనుషులే అన్నారు పిల్లలు.

ఛత్ర విశేషాల వల్ల రాచరికం జ్ఞాపకం వచ్చి ప్రాణం హాయిగాఉంది పాడు మాబొక్రసిని మర్చి పోతాం కొన్ని క్షణాలు - శివుడు శాస్త్రీయ నృత్యం చెయకుండా కుప్పి గంతులు వేయటం అన్యాయం - జావా సుమత్రా వాళ్ళ మధ్య పెద్ద కాగితపు కొంగ దేనికో అర్ధం అవటం లేదు కనీసం శాంతి పావురం కూడా కాదు. శ్వేత వరాహ కల్పంలో ఇదే గొప్పది కాదు గదా? పెదకాకానిలో దెయ్యం పట్టిన వాళ్ళ లాగా కొందరు అడ పిల్లలు విరబోసుకుని గంతులేశారు ఇది నృత్యమేనా? ఆట గుర్రాలూ కర్ర సామూ పరవాలేదు - మార్షల్ ఆర్ట్సు కళల కిందకి రావా?- ఏసియాడ్ క్రిడలలో చూపించే నృత్యాలతో పోలిస్తే వద్దు లెండి - డైరెక్టరు లేనట్టున్నాడు మందు కొట్టిన రాక్షస వీరులు జమాయించి గంతు లేశారు- కమలేశ్‌జీ వ్యాఖ్యానం ఆగిపోయింది పాపం. 7-35కి పది మంది వేణు వాదకులు ఎవరికి తోచినట్లు వాళ్ళు వాయించారు భారత దేశపు ప్రఖ్యాత రోప్‌ట్రిక్ లేదుగాని కర్రా కుండా ఫట్ చూపించారు- సంజీవ పర్వతం మోస్తున్న ఆంజనేయ స్వామి బొమ్మ ఒకాయన తొందరగా గిరాడు అక్కడ కక్కడే - అలాగే ఏనుగుల బొమ్మలూను

ప్రధాని కళా కారులకి స్వాగతం అని వెంటనే ధన్యవాద్ అని అక్కడి నుంచి పారి పోయినారు

రాత్రి 10.30కి హోలీ అనే టి.వి పిక్చరు వచ్చింది. స్టూడెంట్స్ హాస్టల్‌లో బ్రౌన్ షుగర్ మద్యంలాంటి మత్తు పదార్థాలకి అలవాటయి గ్రూపులుగా ...ఉపోతారు ఒక గ్రూపు ఎల్లవాడు ఆత్మహత్య చెసుకుంటాడు అనంతరం ఆనందంగా హోలీ చేసుకుంటారు. నేటి యువతరానికి ప్రతిబింబం ఈ కథ ప్రయోజనాత్మకమైన చిత్రం పిల్లవాడి ఆత్మహత్యకు కారణం అయిన వాళ్ళ మిద హోలీ చల్లుతారు అరోజు హోలీ పండుగ.

ఆదివారం (9-11-86) నాడు యోగాన్ని గురించి చాలా రోజుల్నించి చెప్ప టైము వేస్టు చేస్తున్నారు యోగం యోగాసనాలూ గురుముఖతా రావడమే కష్టం ఇక టి వి లో వస్తాయా? నమ్మకం లేదు నాకు!

10 గంటలకు "అప్పూ మరియు పప్పూ" పిల్లల సిరియల్ కొత్తది ప్రారంబించారు- జంతువులతో ఈ సీరియల్ పిల్లలు అనందిస్తారు అప్పూ అంటే ఏనుగు పప్పూ పిల్లవాడు. ఇంతవరకూ వచ్చే సరికి కరెంటు పోయింది. సరిగ్గా ఆదివారం నాడు కరెంటు పీకటంలో అంతరార్థం ఏదో ఉంది ప్రతివారం ఇదే అవస్త మంచి సినిమా వస్తుంటే పోతుంది ఇది కావాలని చేస్తున్నట్టు ఉంది గాని నగరంలో ట్రాన్స్ ఫార్మర్లు ప్రతి వారం చెడి పోతయ్యా? ఎలక్ట్రిసిటి బోర్డు వారు ఆదా చేయటంలో ఇదో మార్గం- ఆదా అయిన కరెంటు ఏమవుతోందో? ఆ భగవంతుడికే తెలియాలి

10 గంటలకు పోయిన కరెంటు 5-30కి వచ్చింది అప్పుడు ఆడపిల్లల ఆట. అధి చెడుగుడులా ఉంది. ప్రత్యేకం వ్రాసేందుకు ఏమి లేదు స్త్రీత్వం పోగొట్టు కున్న మోటు ఆడపిల్లలు తప్ప - చెడుగుడూ కుస్తీ ఆడపిల్లలకి నచ్చవని నా సొంత అభిప్రాయం- క్షమించాలి మరి వాళ్ళు పంజాబీలు

5-45కి 'దాసి' అనే సినిమా చూపించారు కి శే సంజీవ్ కుమార్ - రేఖా - మౌసమి ఛటర్జీ - ముఖ్య పాత్రలుగా చక్కని కథా విధాన సంగిత ప్రధాన చిత్రం సర్వులూ చూసి ఆనందించ తగింది రచయిత పేరు ఏదో వేశారు గాని అనంత గోపాల షెవడె నవల అది సినిమాల్లో ఇలాటి కాపి కొట్టటం మామూలే గాని షెవడే లాటి ప్రసిద్ధ రచయితకి అదే గతి పట్టడం - అదే గతి పట్టిన నాకు చాలా ఆనందంగా ఉంది - సినిమా ఇంట్రవెల్ అవచ్చు 'ననుకుంటాను టి. వి సినిమా ఇంట్రవెల్‌లో ఢిల్లీలో జరుగుతున్న కళోత్సవాలు చూపించారు. ఎనౌన్సరు యె ఆంధ్ర ప్రదేశ్ నాట్యమే బహుత్ పాపులర్ హై - రాధా కృష్ణ . అన్నాడు పాపం చామూర ముష్టికుల లాటి పదిమంది అరుస్తూ గంతులు వేశారు తెలుగు కాదు ఏదో అరుపుల బాష పాపం ఎనౌన్సరు క్లోజింగ్ ఎనౌన్స్ మెంటు ఇస్తు 'రాధా కహాహై' అన్నాడు ఒకడు ముందుకు వచ్చి గోకుల్ మే హై' అని సమాధానం చెప్పాడు

'ఓ కషన్ ?'

కషన్ యమునా మే హై అన్నాడు అతడు అది ఆంధ్రుల నాట్యం □

శిల్పి

కప్పగంతుల మల్లికార్జునరావు

రెండు కారుల్లో అనుచరులు వెంట రాగా అట్టహాసంగా కారు దిగాడు యమ్మెల్లే శేఖర్ లాయర్ వెంకట్రామయ్య ఆ అట్టహాసాన్ని చూచాడు

రోటరి క్లబ్ సభ్యులు అతనికి స్వాగతం చెప్పుతున్నారు అనుచరులు యమ్మెల్లే శేఖర్ జిందాబాద్ అని నినాదాలు చేసేరు

నిన్న మొన్నటి దాకా శేఖర్ యీ కార్యక్రమంలో పాల్గొనే అనేక మంది యువకుల్లో వొకడు వక్తృత్వ పోటీల్లో వ్యాస రచన పోటీలో ఎన్నోసార్లు యీ వేదిక మీదే బహుమతులు స్వీకరించాడు ఆ ఊళ్లోని కాలేజీల్లోకల్లా వొక సబ్జక్టులో ఫస్టు మార్కు వచ్చినందుకు మెరిట్ స్కాలర్‌షిప్‌ను పొందాడు

తనకి నమస్కారాలు పెట్టిన యువకుడు, యీ వాళ గాలి వాటంలో పడి యమ్మెల్లే అయి కూర్చున్నాడు తను అతనికి మర్యాదలు చేసి ఆహ్వానించాలా?

అలా ఆలోచించిన వెంకట్రామయ్యకు యింతలో తన బాధ్యత గుర్తుకొచ్చింది

రోటరి క్లబ్ ఏటేటా నిర్వహించే యీ స్కాలర్‌షిప్ ప్రధానోత్సవ సభ ముఖ్య నిర్వాహకుడు తను యీ సంవత్సరం సభకు అధ్యక్షత వహించటానికి ఆహ్వానించబడ్డ అతిధి శేఖర్

స్వాగతం మిస్టర్ శేఖర్ నాలుగడుగులు ముందుకు వేసి శేఖర్‌కి ఎదురు వెళ్లి ఆహ్వానించాడు వెంకట్రామయ్య

శేఖర్ నవ్వుతూ హుందాగా తల పంకించాడు,

ముఖ్య అతిధి, సన్మానితురాలు వచ్చిందా?

వచ్చింది

మన ఊరి అమ్మాయి అయ్యేయస్ ఫస్ట్ వచ్చిందా? నాకు తెలియని ఆ సుబ్బలక్ష్మి ఎవరండి? ముందుకు నడుస్తూనే అడిగాడు శేఖర్

చూస్తారుగా తొందరెందుకు?

శేఖర్‌కి అయ్యేయెస్ ఆఫీసర్ కావాలన్న కోరిక చిన్నప్పటి నుంచి వుంది ఆ దృష్టితోనే చదివేడు అయ్యేయస్ పరీక్షలకు చాలా సార్లు కూర్చున్నాడు

ప్రతిసారి రిటన్ పాసయ్యేవాడు కానీ ఫైనల్ సెలక్షన్ కొద్దిలో తప్పిపోయేది అన్ని ఛాన్సులు అయిపోయాక చేసేది లేక లెక్చరర్ ఉద్యోగంలో చేరేడు

లెక్చరర్ ఉద్యోగం చేస్తుండగానే ఎన్నికలొచ్చాయి కొత్తగా పెట్టిన పార్టీ టిక్కెట్టుకు సర్దాగా అప్లయి చేసేడు టిక్కెట్టు దొరికింది అంతే కాదు ఆ పార్టీ నాయకుడికి అనుకూలంగా వీచిన గాలిలో తొసుకుపోయి యమ్మెల్లే కూడా అయ్యాడు మంత్రికూడా అయ్యేవాడే కాని కుల ప్రాతినిధ్యాలలో తేడా వచ్చి అది కాస్తా తప్పి పోయింది అయినా నాయకుడికి యిష్టుడైన వాళ్లల్లో అతనూ వొకడు

శేఖర్ సభ జరిగే హాలులోకి ప్రవేశించాడు హాలుకిక్కిరిసి వుంది

తను ప్రవేశించగానే జనం జయ జయ ధ్వానాలు చేస్తారని ఆశించాడతను చెయ్యకపోవటంతో వెనక్కి తిరిగి అనుచరుల వైపు చూచాడు,

అనుచరులు అతనికి జై కొడుతూ నినాదాలు చేసేర్రు

వెంకట్రామయ్యగారూ మీరు అప్పటి నుంచి యిప్పటిదాకా యీ కార్యక్రమాన్ని అత్యంత జయప్రదంగా నిర్వహిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందండి ప్రభుత్వ సహకారం ఏమన్నా కావాలంటే చెప్పండి ప్రయత్నిస్తాను

వెంకట్రామయ్య నవ్వుకొన్నాడు

రాజకీయాలే మనిషి మనసును బుద్ధిని పెడత్రోవ పట్టిస్తాయి రాజకీయాధికారం కూడా లభిస్తే మనిషి భ్రష్టుడవుతాడనటానికి యిది నిదర్శనం కాదూ?

వెంకట్రామయ్య కూడా యువకుడే ధనవంతుడు తండ్రి వృత్తికి లా చదివి వారసుడయ్యాడు లాయర్‌గా బాగా సంపాదిస్తున్నాడు

చిన్నతనం నుంచి అతనికి సమాజ సేవ చేయాలన్న తపనే వుంది

పెద్దయ్యాక రోటరి సంస్థలో చేరి సాధ్యమయినన్ని సమాజ కార్యక్రమాలను చేపట్టేడు అందులో వొక భాగంగా విద్యార్థులకు ప్రతిభావంతులకు అనేక రంగాలలో స్కాలర్‌షిప్ యిచ్చే కార్యక్రమాన్ని ప్లాన్ చేసి రోటరి పక్షాన అమలు పర్చేడు

యింతింతై వటుడింతయై అన్నట్లు ఆ కార్యక్రమం పెరిగి పెరిగి యిప్పుడు వొక పెద్ద పండుగలా జరుపుకొనే స్థాయికి చేరింది ఊరికి విశిష్ట గౌరవాన్ని తీసుకొచ్చిన వ్యక్తికి సన్మానం చేయటం అన్న కార్యక్రమం యీ సంవత్సరమే ప్రవేశ పెట్టబడింది,

అలా మొదటిసారిగా సన్మానించబడుతున్న వ్యక్తి వొ యువతి

అయ్యేయస్ ఆఫీసర్‌గా సెలక్ట్ కాబడటం వొక గొప్పా? ఊళ్లో యిందరు ప్రముఖులు వుండగా ఆ అమ్మాయికి ఎవరికో సన్మానం చెయ్యటం ఉచితమా? యింతకి ఆ సుబ్బలక్ష్మి అసలు ఎవరుట? కొందరు అలా విమర్శించిన వారు కూడా లేకపోలేదు

నీకు తెల్సుగా మిస్టర్ శేఖర్! స్వచ్ఛంద సేవ చేసే వారు ప్రభుత్వ సహాయాన్ని ఆశిస్తారా?

పోనియండి ముఖ్య అతిధి ఏది? ఆ అమ్మాయిని నాకు వొకసారి పరిచయం చెయ్యరా?

ఆమె యింకా రాలేదు రాగానే పరిచయం చేస్తాను రమ్మని కబురు చేసేను

వచ్చిందన్నారిందాక?

వచ్చింది. వచ్చి అదుగో ఆ యింట్లో వుంది

వెంకట్రామయ్య వేలు చూపిన వైపు చూచాడు శేఖర్

ఆ యిల్లు మీ రోటరి హాలు స్వీపర్ చంద్రమ్మ వుండే ఔట్ హవుస్ కదూ?

అవును

అంటే సన్మానితురాలు సుబ్బలక్ష్మి

యు ఆర్ రైట్ మిస్టర్ శేఖర్ మీ ఊహ సరైనదే

శేఖర్ దిగ్భ్రమ చెందేడు! ఆలోచనలో పడ్డాడు

★ ★ ★

సుబ్బులూ! యివాళ రోటరి హాలులో నా ఉపన్యాసం వుంది వినటానికి రా నువ్వుండేది అక్కడేగా అన్నట్లు చప్పట్లు కొట్టాలేవ్

చిన్నబాబుగారు అలా ఎల్పేసరికి సుబ్బులు ఉబ్బి తబ్బిబ్బయింది

తను పని ఎల్లు చదువు సంధ్యలు లేనిది

చిన్నబాబు యజమాని దర్జాగా దొరబాబులా వుంటాడు

అట్టాగేనండి మా అమ్మమ్మనడిగి వత్తా

ఫస్ట్ ప్రయిజు నాదేనే నాలాగా మాట్లాడే వాళ్లెవరున్నారు?

చిన్నబాబుకు పని ఎల్లు దగ్గరయినా తనని తాను పొగుడుకోటం సర్దా తనని యితరులు పొగుడుతుంటే మరింత థ్రిల్

సుబ్బులు యింటికొచ్చేసరికి అమ్మమ్మ హడావుడిగా వుంది

సుబ్బులూ హాల్లో బల్లలు కుర్చీలు సర్దాలి కాస్త సాయం పట్టవే తల్లీ

మా సన్నబాబుగారు యీడ సభలో మాట్లాడతారట నేనూ యింటాను

అమ్మమ్మ కాదనలేదు కానీ వొక్క మాట అంది

అల్లు మాట్లాడేదేందో నాకే అరదం కాదే నీకేం అరదమయి సత్తుంది

ఎందుకర్థం కాదు? పట్టుదలగా విన్నది

చాలా మంది పిల్లలు మాట్లాడేరు అందరూ సుబ్బులు యీడు వాళ్లే

చిన్నబాబు బాగానే మాట్లాడేడు కానీ అంత కన్నా బాగా వొక అమ్మాయి మాట్లాడింది వక్తృత్వ పోటీలో ఆ అమ్మాయికే బహుమతి వచ్చింది చిన్నబాబుకి రెండో బహుమతి వచ్చింది

నా ఉపన్యాసం ఎలా వుంది? మర్నాడు పనిలోకి వెళ్లినప్పుడు చిన్నబాబు సుబ్బుల్ని అడిగేడు

బాగుంది కానీ ఆ అమ్మాయెవరో మీకన్నా బాగా మాట్లాడింది సినబాబూ? అంత సన్న పిల్లకి అన్నన్ని ఆలోసనలు, మాటలు, ఎట్టా వచ్చాయో?

చిన్నబాబుకు సుబ్బులు మీద కోపం వచ్చింది.

'చదువు రాని మొద్దువి నీకవన్నీ చెప్పినా తెలియవులే. నిన్ను పిలవటం అసలు నా బుద్ధి తక్కువ'

సుబ్బులు చిన్నబాబు తిట్టినందుకు బాధ పడలేదు. ఆలోచించింది.

'అమ్మమ్మా. నేనూ సదువుకొంటానే' యింటి కొచ్చాక అమ్మమ్మతో అంది

'సదూకొంటావా? నువ్వు? నీకి బుద్దెందుకు పుట్టిందే యిప్పుడు?'

చిన్నబాబుతో జరిగిందంతా చెప్పింది సుబ్బులు

'అయితే సినబాబునే సదువు కూడా చెప్పమను'.

మర్నాడు పని అయ్యాక చినబాబును పట్టుకొంది సుబ్బులు

'ఏమిటి? నువ్వు చదువుకొంటావా? నీకు నేను చదువు చెప్పాలా? నాకేం పని లేదనుకొన్నావా? నేనంటే నీకంత లోకువయిపోయిందా? అయినా అంట్లు తోముకునే నీకు చదువేం వస్తుంది? పాచి పని చేసుకు బతక్క అసలు చదువెందుకంట నీకు?'

యీసారి సుబ్బులు ఏడుస్తూ యింటి కొచ్చింది. అమ్మమ్మ ఎంత ఓదార్చినా ఆమెకు దుఃఖం తగ్గలేదు

'ఏం? అంట్లు తోముకునే వాళ్ళు సదువుకో కూడదా? సదువుకొన్న వోళ్ళు అంట్లు తోమటం లేదా ఏం? నేను పనికి వెళ్ళకపోతే, సినబాబుగారి అమ్మగోరు అంట్లు తోముకోదా? ఆమె సదువు కొందిగా? అసలు సదువుకు పాసి పనికి సంబంధ మేంటంట? నేను అంట్లు తోముతా. పాసి పని సేత్తా. సదువుకొంటాను కూడా సదువుకొన్నాక కూడా ఆ పనులు సేత్తా తప్పేంది?'

'అట్టాగే సేద్దువుగాని లేవే ముందు ఏడుపు ఆపు.'

'నేను ఆపను. నాకు సదూ సెప్పుత్తానంటే తప్ప ఆపను'.

అమ్మమ్మ యిరకాటంలో పడింది ఏం చెయ్యాలో తోచలేదు

సుబ్బులుకు చదువు చెప్పించకుండా పనిలో దించి తాను పొరపాటు చేసేనేమోననిపించిం దామెకు.

తనకు మాత్రం సుబ్బులు కాక ఎవరున్నారు?



భర్త లేదు. కూతురు అల్లుడు అర్థాంతరంగా చనిపోయారు

దయతల్చి ఆ శ్రీధరుగారు యీ పనిని తనకివ్వబట్టి సరిపోయింది కానీ లేకపోతే తను సుబ్బుల్తో ముష్టెత్తుకోవాల్సి వచ్చేది కాదూ?

ముసలాయన వాచ్‌మెన్. కానీ ఆడది తను? తనకు ఆ ఉద్యోగం యివ్వటం ఎలా?

'నువ్వు వాచ్ వుమెన్‌వి స్వీపర్‌వి హాలును చూచుకో' శ్రీధరు గారు ఆలోచించి చివరికి నిర్ణయించారు.

అలా తనకు జీవన భృతి నిలిచింది

కానీ సుబ్బులు ఆడపిల్ల. తను ముసలిదయిపోతున్నది

తన తర్వాత సుబ్బులుకు ఆధారం ఏమిటి?

పెళ్లి చెయ్యాలి. పెళ్లి చేయాలంటే డబ్బు కావాలి.

తను సంపాదించేదానిలో ఎంతని కూడబెట్టగలదు?

అందుకే అవకాశం దొరకగానే సుబ్బుల్ని పనిలో పెట్టింది సుబ్బులు పెళ్లి కోసం డబ్బు పోగు చేస్తోంది

ఆ రోజు చదువుకుంటానని సుబ్బులు అంటే ఎలా వుండేదో? కానీ యిప్పుడంటోంది. యిప్పుడు సుబ్బులికి పద్నాలుగేళ్లు వచ్చాయి

పెళ్లా? చదువా?

'పెళ్లి ఎప్పుడన్నా సేసుకోవచ్చు. నేను ముందర సదువుకుంటా' తెగేసి చెప్పింది సుబ్బులు.

'కానీ యిప్పుడెలాగే? సదువెవరు సెప్తారు? బళ్లోకి రానిత్తారా?'

'రానిచ్చి నా నేను బళ్లోకి పోను. కానీ నేను సదువుకొంటా'

బళ్లోకి పోకుండా చదువుకోటం ఎలా సాధ్యమో అమ్మమ్మకు అర్థం కాలేదు

'ఉండవే నీ బండ బడ శ్రీధరుగారితో సెప్తానుండు'.

★ ★ ★

'అంటే- మా యింట్లో పని పిల్ల సుబ్బులే యీ సుబ్బలక్ష్మా?'

'అవును మానసికంగా, బౌద్ధికంగా మాత్రం ఆ సుబ్బులు యీ సుబ్బలక్ష్మి వొకటి కాదు-'

'కానీ అదెలా సాధ్యం? నేను నమ్మలేకుండా వున్నాను' శేఖర్ అన్నాడు.

'పట్టుదల వుంటే సాధ్యం కానిది వుంటుందా శేఖర్?'

అలా అంటుంటే వెంకట్రామయ్యకు సుబ్బులు పట్టుదల, దీక్ష గుర్తుకొచ్చాయి

★ ★ ★

అమ్మమ్మ చెప్పిందంతా విని సుబ్బుల్ని పిల్చి పరీక్షించాడు శ్రీధరుగారు.

సుబ్బులులాంటి పిల్లకు విద్య చెప్పటం కన్నా మించిన సమాజ సేవ ఏముంది?

'సుబ్బులూ. నీకు చదువు నేను చెప్తాను.'

'మీరా బాబుగోరూ. మీకు తీరికేడుంటుంది?'

'తీరిక వుండదు అవ్వా. తీరిక చేసుకుంటే

జీవితం

జనన మరణాలు
వెలుగు చీకట్లులు
సుఖ దుఃఖాలు
కలల కన్నీళ్ళు
ఆశలు ఆవేశాల మధ్య
కదిలేదే మానవ జీవితం!

–కె. వి. శివరామకృష్ణ

శిల్పి

వుంటుంది నిద్రా కాలం తగ్గిస్తే తీరిక చిక్కదూ!'

సుబ్బులు ఏకసంథాగ్రాహి. యిలా చెప్తే అలా గ్రహించేది

'సుబ్బులూ మన పెద్దలు వాక్కును తపస్సు అన్నారు. స్వచ్ఛంగా మాట్లాడటం నేర్చుకో-'

శ్రీధరుగారిని చూచి అతనిలా స్వచ్ఛంగా మాట్లాడటం నేర్చుకొంది. చదవటం, రాయటం, చిన్న చిన్న లెక్కలు చేయటం వచ్చాయి.

'యీ చదువు చాలా సుబ్బులూ?'

'చదువుకు చాలటం ఎక్కడ వుంటుంది మాస్టారూ. నేను శేఖర్‌లా చదవాలి. కాదు, శేఖర్‌కన్నా ఎక్కువ చదవ్వాలి: అతనికన్నా బాగా ఉపన్యాసం యివ్వగలగాలి. యిన్నేళ్లు నేను నష్టపోయినదాన్ని పూడ్చుకొని అతనితో పాటు చదువులో కల్సిపోవాలి మాస్టారూ. ఎలాగో మార్గం చెప్పరూ?'

'మెట్రిక్‌కు కట్టి చదువు సుబ్బులూ'

మెట్రిక్ సులభంగా పాసయింది. శ్రీధరుగారే శిక్షణనిచ్చారు

'యింక కాలేజీలో చేరదల్చుకొంటే చేరు సుబ్బులూ. బీదవారికిచ్చే స్కాలర్‌షిప్‌ను కూడా యిస్తాము.

'వద్దు మాస్టారూ పని చేస్తూ చదవాలి నేను. పైగా నేను చదువుతున్నట్లు ఎవరికి తెలియ కూడదు పొగడ్తలు, పబ్లిసిటీలంటే నాకు యిష్టం లేదు అవి మనిషి ఎదుగుదలకు మేకును కొట్తాయని మీరే కదా చెప్పేరు?'

'ఆ మాట నిజమే. కానీ నువ్వు యింకా పాచి పని చేస్తావా? నీకు వయసు వచ్చిందని మర్చిపోకు సుబ్బులూ.'

తన వయసును, దానితో పాటు పెరుగుతున్న వొంపు సొంపుల్ని అమె అప్పుడు గుర్తించింది.

అందుకే కాబోలు! శేఖర్ తననీ మధ్య అదో రకంగా చూస్తున్నాడు.

శేఖర్ వొక్కడేనా? వీధిలో ఎదురైన ప్రతి వాడూ చూస్తున్నాడు కదా!

'అయితే మీరే నాకేదన్నా మరో పని చూపించండి మాస్టారూ'

'శ్రీధర్ని పర్మనెంట్‌గా మాస్టర్ని చేసేసేవ్?'

'మీరు నాకెప్పుడూ గురువులే మాస్టారూ. పూజనీయ గురువులే'

శ్రీధరుగారు ఆమెకు పని చూపించాడు

సుబ్బులు డిగ్రీ సంపాదించింది విజ్ఞానాన్ని వృద్ధి చేసుకొంది

'యిప్పుడు నువ్వు కోరుకుంటే మంచి ఉద్యోగమే చిక్కుతుంది సుబ్బులూ నువ్వు వెనకబడిన కులానికి చెందినదానివి కనుక ఉద్యోగం చిక్కటం సులభం కూడా-'

'కానీ నేను కులాన్ని ఉద్యోగ సంపాదనకు ఉపయోగించుకోను మాస్టారూ. నా మెరిట్ మీదనే ఆధారపడ్తాను యింకో విషయం మాస్టారూ మీరేమనుకోనంటే నా మనసులో కోరిక చెప్తాను '

చెప్పు సుబ్బులూ'

ఆమె కోరిక విని శ్రీధరుగారు ఆశ్చర్యపోయాడు. ఆనందించాడు.

'నీ లక్ష్యం మంచిదే సుబ్బులూ. కానీ దాన్ని సాధించటం మాత్రం అంత సులభం కాదు. పట్టుదల, పరిశ్రమ ..

'నాకు ఆ రెండూ వున్నాయి మాస్టారూ. యమ్మే చదువుతాను కానీ నా లక్ష్య సాధనకు యిప్పటి నుంచే పరిశ్రమిస్తాను.'

'కాని యిక నీకు కోచింగ్ యిచ్చే శక్తి నాకు లేదు సుబ్బులూ. ఎక్కడ కోచింగ్ తీసుకుంటావు-'

'సెల్ఫ్ కోచింగ్ మాస్టారూ. మీరు సందేహాలు అప్పుడప్పుడూ తీర్చండి. మార్గదర్శనం చెయ్యండి చాలు'.

సుబ్బులు రెండు సంవత్సరాలపాటు సర్వాన్ని మర్చిపోయి పరిశ్రమించింది.

ఎన్నెన్ని పుస్తకాలు చదివిందో? పత్రికలను తిరగేసిందో?

ఆమెతో చర్చించటం శ్రీధరుగారికే అసాధ్యమనిపించేది!

'యిక నీకు నేను గురువును కాను సుబ్బులూ. నువ్వే నాకు గురువులా కన్పిస్తున్నావు. ఎంతలో ఎంత బౌద్ధికంగా ఎదిగిపోయావు సుబ్బులూ? నీ లక్ష్యాన్ని నువ్వు తప్పక సాధిస్తావు'

సుబ్బులు యమ్మే పాసయింది. అయ్యేయస్‌కు కూడా కూర్చుంది కానీ రిటన్‌లో తప్పిపోయింది.

'యీ వోటమి వచ్చే సంవత్సరం రాబోయే విజయానికి పునాది మాస్టారూ. అనుభవం వచ్చింది కదా?'.

'గుడ్. కానీ ఎంత సేపు చదువు రంధేనా? మీ అమ్మమ్మ నీ పెళ్లి విషయంలో బెంగ పడ్తోంది. పెద్దదయిపోతున్నది కదా? నీ పెళ్లి చూడాలని ఆమె కోరిక'

సుబ్బులు నవ్వింది.

'అమ్మమ్మ కోరికను కూడా నెరవేరుస్తాను మాస్టారు. కానీ యిప్పుడు నా పెళ్లి వొక సమస్య అంటారా? నా కన్నా పెద్ద వారు- మీరింకా ఎందుకు పెళ్లి చేసుకోలేదు? కారణం తెల్సుకోవచ్చా మాస్టారూ?

'చేసుకోవాలనే వుంది సుబ్బులూ. కానీ నా అభిరుచులకు ఆశయాలకు సరిపడ్డ వ్యక్తి చిక్కాలి కదా? అన్వేషిస్తున్నాను'

'నేను కూడా నాకు సరిపడే వ్యక్తిని అన్వేషించి లక్ష్యసాధన పూర్తి కాగానే పెళ్లి చేసుకుంటాను మాస్టారూ. అమ్మమ్మకు అలా నచ్చ చెప్పండి'

ఆ మరుసటి సంవత్సరం అన్ని అంచెలను అవలీలగా దాటి ఆమె అయ్యేయస్ టాప్‌రేంకర్‌గా పాసయింది.

★ ★ ★

హాలు వొక్కసారిగా చప్పట్లతో మారు మోగింది.

సుబ్బలక్ష్మి తన అమ్మమ్మ చంద్రమ్మను నడిపించుకుంటూ హాలులోకి ప్రవేశించింది.

శేఖర్ సుబ్బలక్ష్మిని చూచాడు కానీ మాట్లాడలేదు.

'చిన్నబ్బాబుగారూ బాగున్నారా?' సుబ్బలక్ష్మి పక్కన కూర్చుంటూ శేఖర్‌ని పలకరించింది.

'సుబ్బులూ సుబ్బలక్ష్మి అంటే నువ్వేనా?'

సభా ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నాడు వెంకట్రామయ్య

'నేనే చినబాబూ యిదంతా మి దయే'

ఆ పొగడ్తను నిజమనుకొని శేఖర్ గర్వపడ్డాడు

'నేను యమ్మెల్లేనయ్యాను తెల్సా? మంత్రిని కూడా కావల్సింది కొద్దిలో తప్పిపోయింది త్వరలో అయి తీరుతాను నీకేదన్నా సహాయం కావాలంటే అడుగు ఎంతైనా నువ్వు ఉద్యోగినివి. మేము ప్రజా ప్రతినిధులమైన మంత్రులం ఏమంటావు?'

'అప్పటికి యిప్పటికి మిరేమి మారలేదు చినబాబూ' నవ్వుతూ అంది సుబ్బలక్ష్మి

ఇంతలో వెంకట్రామయ్య అతిధులందరినీ వొక్కొక్కరిని వేదిక మిదకి ఆహ్వానించాడు వేదిక మీదికి వస్తూ తను అనుచరులను పిల్చి శేఖర్ ఏమో చెప్పేడు

మన నగరంలో వివిధ రంగాలలో ప్రతిభావంతు లయిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యిచ్చే కార్యక్రమాన్ని మా రోటరి క్లబ్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న విషయం మికందరికి తెల్సిందే. అయితే యీ సంవత్సరం జరుగుతున్న యీ సభకు వొక ప్రత్యేకత వుంది. యీనాటి సభకు అధ్యక్షత వహిస్తున్న శ్రీ శేఖర్ గతంలో అనేక మార్లు యీ వేదిక మిద స్కాలర్‌షిప్పులను, బహుమతులను అందుకొన్న యువకుడు. అలాగే యీనాటి సన్మానితురాలు, మా రోటరి హాలు వాచ్ వుమెన్ చంద్రమ్మ మనమరాలు. యిక్కడ జరిగే యీ కార్యక్రమాలను చూచి ప్రతిభావంతురాలై చదువుకొని ఉన్నత దశకు వచ్చింది. ఆమె స్కూలు మొహం చూడలేదు స్వయం కృషితో చదివింది. నేనొకసారి ఆమెకు బీద వారికిచ్చే స్కాలర్‌షిప్పు యిస్తానన్నాను ఆమె తిరస్కరించింది కుల రీత్యానూ ఆర్థికంగానూ కూడా నిజంగా వెనకబడి వున్నప్పటికి సుబ్బలక్ష్మిగారు ప్రభుత్వం యిచ్చే రిజర్వేషన్లను ఆశించలేదు. కులాన్నే పేర్కొనలేదు కేవలం మెరిట్ మిద ప్రధ మ రాలుగా అయ్యేయస్‌లో ఎన్నిక కాబడ్డ ఆమెను సన్మానించటం- ప్రతిభను, స్వయం కృషిని, ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదలను సన్మానించటంలా మేము భావిస్తున్నాము'.

అంతా కరతాళ ధ్వనులు చేసేరు.

ఆ తర్వాత శేఖర్ అధ్యక్షోపన్యాసం చేసేడు.

చిన్న తనం నుంచి తను ఎన్ని రంగాలలో ఎలా కృషి చేసింది చెప్పుకొన్నాడు. యీ రోటరి క్లబ్ ఫంక్షన్‌లో తను ఎన్నెన్ని బహుమతులు పొందింది వివరంగా చెప్పేడు.

'మా పార్టీ యువకులది. మా ప్రభుత్వం యువకులది. యువత కోసం మా పార్టీ, ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది' అంటూ ఆ వివరాలు చెప్పుకొచ్చాడు.

చివరికి అసలు విషయంలోకి వచ్చాడు

'యీ సభకు వొక ప్రత్యేకత వుందని శ్రీ వెంకట్రామయ్యగారు ప్రకటించారు. అందుకే నేనీ సభలో వొక ప్రత్యేక ప్రకటన చేయదల్చుకొన్నాను.

'నాకు విద్యకు కొరత లేదు ప్రతిభకు కొరత లేదు. ధనానికి కొరత లేదు. చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేసి ప్రజా సేవ చేయాలన్న కోరికతో రాజకీయాల్లోకి దిగేను. రేపో మాపో రాజకీయాధికారాన్ని సంపాదిస్తానన్న విశ్వాసం నాకుంది అందుకు మి ఆశీర్వచనాన్ని కోరుతున్నాను' అనుచరులంతా చప్పట్లు కొట్టి జయ జయధ్వానాలు చేసేరు

'యిన్ని వున్నా నాకు తృప్తి లేదు. ఏదో కొరత. ఏమో చేయాలన్న తపన. ఆ కొరత ఏమిటో యీ సభకు వచ్చాక తెల్సుకొన్నాను.

'సన్మానితురాలు సుబ్బలక్ష్మి వొకప్పుడు మా యింట్లో పని మనిషిగా పని చేసింది కులం చేత, డబ్బు చేత కూడా ఆమె బీదదే అయినా ఆమె తన పట్టుదలతో చదువుకొని పరీక్షలు పాసయింది అది ఆమె కృషి ఫలితం. కానీ సమాజానికి అలాంటి వారిని యింకాపైకి తీసుకుపోవాల్సిన బాధ్యత వుందని నేను నమ్ముతున్నాను ఉద్యోగాలివ్వంగానే సరి కాదు వారిని సంఘంలోని ఉన్నత వర్గాల వారు తమలో కలుపుకోవాలి. అప్పుడే సమానత్వం వస్తుంది'

అనుచరులు మళ్లీ చప్పట్లు కొట్టి 'జై'లు కొట్టేరు

'అంచేత నేనో నిర్ణయానికొచ్చాను. సుబ్బలక్ష్మి గారికి సన్మానం జరిగేక నా నిర్ణయాన్ని ప్రకటిస్తాను '

'సంఘ సంస్కర్త-శేఖర్-జిందాబాద్'

ఆ తర్వాత సుబ్బలక్ష్మికి సన్మానం జరిగింది యువతీ యువకులు కొందరు ఆమెను పొగడుతూ మాట్లాడేరు.

యిక తర్వాత మాట్లాడవల్సింది సుబ్బలక్ష్మి. అంతా ఆమెను వినటానికి ఉత్సాహంగా వున్నారు

'యిప్పుడు నేను నా నిర్ణయాన్ని ప్రకటిస్తాను ఏ సామాజిక ఆర్థిక పట్టింపుల్ని పాటించకుండా, పైసా కట్నం ఆశించకుండా సుబ్బలక్ష్మిని వివాహం చేసుకోటానికి నిర్ణయించుకొన్నాను ఎప్పుడో- కాదు-యిప్పుడు-యీ వేదిక మిద. యీ క్షణంలో'.

హాలు హోరెత్తేలా అనుచరులు చప్పట్లు కొట్టేరు.

సుబ్బలక్ష్మి మాట్లాడటానికి లేచింది. హాలు నిశ్శబ్దమయింది.

'శేఖర్‌గారికి నన్ను గురించి ఎంత తెల్సునో, చిన్నతనం నుంచి ఆయన్ని గురించి నాకంత తెల్సు. ఆయన సంస్కరణాభిలాష నన్ను ముగ్ధురాలిని చేసింది కానీ నన్ను పెళ్లి చేసుకోటం ద్వారా ఆయన అభిలాష నెరవేరదేమోనని భయం... ఆర్థికంగా, సాంఘికంగా, బౌద్ధికంగా నాకన్నా వెనుకబడిన యువతులు ఎందరో వున్నారు. అలాంటి వారిని ఎంతమందినైనా నేను చూపగలను. వారిలో ఎవరో వొకరిని పెళ్లి చేసుకుంటే శేఖర్‌గారి సంస్కరణాభిలాషకు సాఫల్యత సిద్ధిస్తుంది

'అంటే నువ్వు నన్ను పెళ్లి చేసుకోటానికి అంగికరించవా?'

'నా అంగికారం ప్రశ్న కాదు మిరెవరిని ఉద్ధరించాలన్నది ప్రశ్న కాదంటారా శేఖర్‌బాబూ. కాగా నా భాగస్వామిని నేనేనాడో నిర్ణయించుకొన్నాను అతనికి అంగికారం కాకపోతే సమాజ సేవకి నన్ను అంకితం చేసుకొంటాను అంతే!'


'ఎవరో ఆ భాగస్వామి-?' ఎగతాళిగా అడిగాడు శేఖర్.


'ఎవరంటే- నన్ను యిలా మల్చిన శిల్పి- ప్లీడరు వెంకట్రామయ్యగారు'


శేఖర్ చివాలున కుర్చిలో నుంచి లేచి బయటికి వెళ్లిపోయాడు అనుచరవర్గం ఆయన్ని అనుసరించారు

మిగిలిన అసలు ప్రేక్షకులు వెంకట్రామయ్య వైపు చూచారు.

అతను నిశ్చలంగా నవ్వుతూ పూలదండను చేతిలోకి తీసికొన్నాడు □




స్వాతి
సపరివార పత్రిక
మీరెంతో కాలంగా ఎదురు
చూస్తున్న సీరియల్; ఈ సీరియల్‌కు
సాటి మరొకటి లేదనిపించే సీరియల్;
మిమ్మల్ని ప్రతివారం సంభ్రమాశ్చర్యా
ల్లో ముంచెత్తే సీరియల్ ; మేము
మాత్రమే అందించామని సగర్వంగా
చెప్పుకోగలిగిన సీరియల్
యువతుల
యుద్ధం
ప్రారంభమైంది.
సీరియల్ ప్రారంభ సంచిక మార్కెట్లో సిద్ధంగా వుంది.
—స్వాతి సపరివారపత్రిక
అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట
పి బి నెం339 విజయవాడ
520 002



(గత సంచిక తరువాయి)

హోటలు పక్కవీధిలో నే వుంది స్టూడియో . క్రింద ఒక షాపు , పైన ఫోటో స్టూడియో

తలవంచుకుని అతడి వెనకాలే మేడ మెట్లెక్కుతున్న సితకు తనేమిటో ఒక తెలియని వూబిలో దిగబడుతున్నట్లు, సాలెగూటిలోకి నడుస్తున్నట్లు భావన కలిగింది..

'హల్లో ప్రసాద్... ఏమిటిది. బాంకిలేదా యిలా వచ్చావ్ యీవేళప్పుడు " ఆ పలకరింపుతో సితకు పైప్రాణాలు పైనే పోతున్నట్లుంది

"అవునూ నా సంగతి సరే నువ్వేమిటి యీవేళప్పుడు యిక్కడున్నావ్. రెండో స్టూడియోలో పార్టనర్‌షిప్ వదిలేశావా?" ప్రసాద్ అడిగాడు

ఏమిలేదు . ఇక్కడ అర్జంటుగా యివ్వాల్సిన ఎన్‌లార్జ్‌మెంట్స్ వుంటే వుండిపొయ్యాను.' అంటూనే సితవైపు ప్రశ్నార్థకంగాచూశాడు రాము

"తను నా వుడ్‌బీ .. సీత .. సితా యితడే నా ఫ్రెండ్

సీత చేతులు జోడించింది

ప్రసాద్ నీక్కాబోయే శ్రీమతితో నా స్టూడియోకి ముందుగా రావడం చాలా సంతోషంరా అంటూనే కూర్చోమ్మా అన్నాడు ఎతతో

సితకిప్పటికి ధైర్యం వచ్చింది రోట్లో తలపెట్టి రోకటి పోటుకు బయపడ్డం ఎందుకు

జరిగేదేదో జరిగని అని ధైర్యం పుంజుకుని కూర్చుంది

ఏమిటి ఫోటో కేనా?

ప్రసాద్‌వైపు చూసి చిలిపిగా అడిగాడు రాము

ఏం చెప్పేమంటావన్నట్లు సితవైపు చూశాడు ప్రసాద్

నిజం చెప్పద్దన్నట్లు వేడికోలుగా చూసింది సిత అతడివైపు

క్షణం ఆగి చిన్నగా నవ్వుతూ ఒక్క స్నాప్ చాలు బస్ట్‌సైజు అన్నాడు చిన్నగా రహస్యం చెబుతున్నట్లు

నాకు తెల్సులేవోయి అంటూ

'చెల్లెమ్మా మివాళ్ళ పెళ్ళి చూపులకు ముందు మావాడికి నీ ఫోటో యివ్వలేదా? అన్నాడు.

లైట్స్ సరిచేసుకుంటూ

నువు పొరపాటు చేశావోయి ప్రసాద్ కనీసం పెళ్ళి చూపుల తర్వాతైనా మా వాళ్ళందరూ ఫోటో చూపమని అడుగుతున్నారు అంటూ ఫోటో ఒకటి వసూలు చేసుకోవలసింది డైరీలో పెట్టుకుని తిరగడానికి అని నవ్వాడు

సీతకు తనచుట్టూ ఏదో వలయం బిగుస్తుకుంటున్నట్లు భయంవేసింది కాని యింతదూరం వచ్చాక చెయ్యగలిగిందేముంది!

ప్రసాద్ అక్కడికెళ్ళి కాస్త ఆ తల్లో పూలు సర్దు కోలముఖం చక్కటి మొఖం ప్రొఫైల్ అయితే బాగుంటుంది

ఖంగారుపడింది సిత ప్రసాద్ వూరికినే పక్కనవచ్చి నిలబడు సలహా యిస్తున్నాడు

సితకు సింగిల్‌గా స్నాప్ బస్ట్ సైజు తీశాక,

ప్రసాద్ , నువ్వు యింకొంచెం జరగరా 'యిద్దరినీ కలిపి తీస్తాను పెళ్ళికి చక్కగా మౌంట్ అదివేసి ప్రెజంట్ ' అంటుండగా

అహఁ – హఁ వద్దండి ఛివాలున లేచింది సీత

ఏంటి మరి అంత కంగారు పడతారు' ఇది యిరవయ్యో శతాబ్దపు చివరి రోజులు ఒక్క ఫోటో పెళ్ళికి నాలుగు రోజులు ముందు తీయించుకుంటే ఏం కొంప మునగదు '

ఇదో రామూ మా పెళ్ళి ఫోటోలన్నీ నువ్వే తీ ఆల్బమ్‌లో పెట్టి ఆల్బం ప్రెజంట్ చెయ్యావోయి అది తప్పించుకోవాలనా ని పన్నాగం నవ్వుతూ అన్నాడు ప్రసాద్

అదెల్లాగో నువ్వు చెప్పకపోయినా చేస్తాను కాని పెళ్ళిలో ముందు

జరిగిన కథ –3:– డా సుధాపరిమళ దగ్గర నర్సుగా పని చేస్తుంటుంది లక్ష్మి. సుధా స్నేహితుడు డా శ్యామసుందర్ సరదాగా గడుపుదామని అక్కడకి వస్తాడు అతడు లక్ష్మిని చూసి 'సీతా' అని పిలుస్తాడు తన పేరు సీత కాదని చెబుతుంది లక్ష్మి తనకు ఎవరూ లేని లక్ష్మి డా సుధ ఇంట్లోనే వుంటుంది ఆ ఇంట్లో పనులన్నీ అమే చేస్తుంటుంది డా సుధకు ఇంకా పెళ్ళి కాలేదు శ్యామసుందర్ గారి మొదటి భార్య ఆత్మహత్య చేసుకొంటుంది రెండవ బార్య లేచి పోయింది డా సుధను వప్పించి లక్ష్మిని తన నర్సింగ్ హోంలో రెండు నెలలు నర్సుగా పని చేయడానికై కారులో తీసుకు వెళుతుంటాడు డా శ్యామసుందర్ దారిలో సీత గురించిన ఆలోచనలు అతన్ని గతంలోకి తీసుకు వెళ్తాయి తన అన్నయ్య కుదిర్చిన బ్యాంక్ ఉద్యోగి ప్రసాద్‌ను అతను అడిగిన కట్నం మూలంగా చేసుకోనంటుంది సీత అన్నా వదినలు ఆమె మాటలను తోసి పారేస్తారు చెల్లెలు పెళ్ళికి ఉన్న ఇల్లు కాస్తా షావుకారుకు పది వేలకు అమ్మటానికి బేరం కుదుర్చుకు వస్తాడు అన్న రంగారావు తర్వాత వారు తమ ప్రక్కింటి పూరింట్లోకి అద్దెకి వెళ్ళటానికి నిశ్చయించుకుంటారు వారి మాటలను విన్న సీత మరుసటి రోజు తన ఫ్రెండ్ విశాల దగ్గరకు వెళుతున్నానని చెప్పి విశాలను తీసికొని ప్రసాద్ దగ్గరకు వెళ్ళి అతన్ని మాట్లాడటానికి పిలిపిస్తుంది. తర్వాత ప్రసాద్, సీతలు హోటల్‌కి వెళ్ళినా మాట్లాడుకోవడం కుదరక పోవడంతో అతని ఫ్రెండ్ ఫోటో స్టూడియోకి వెళ్ళడానికి నిశ్చయించుకుంటారు

ప్రెజంటేషను యివ్వాలి కదరా దినికి చక్కగా టచింగ్యిచ్చి నీట్గా వేసిస్తాను

పైగా పెళ్ళి యీ పూర్తి కాకపోయి ఖుక్కడైనా అయితే కన్యాదానం కాగానే స్నాప్తీసి. తలంబ్రాలయి లేవకముందే ప్రింటువేసి ప్రెజెంట్ చేశేవాడిని

మన సాగర్లేదూ వాడి పెళ్ళిలో అంతే అంతా బిత్తరపొయ్యారనుకో.

రాముా మాట్లాడుతూనే వున్నాడు లైట్లు అరేంజి చేస్తూనే వున్నాడు.

చాలా చిన్నగదిగా వున్న ఆ గదిలో ఎటుపోవాలో తెలియక నిలబడిన సిత అతడు చెబుతున్నది వింటూ పక్కగా నిలబడ్డ ప్రసాద్

జస్ట్ ఒన్ మినిట్ అంటూ క్లిక్ కొట్టాకగాని ఫోటొ తిసినట్లు గమనించలేకపొయ్యాడు

సితకు బయమేసింది

ఏయ్ ఏం పనిరా అన్నాడు ప్రసాద్ ఆ తర్వాత

మాకు కాఫిగట్రా ఏమి యిప్పించవా రాకరాక వస్తే అన్నాడు

రాము స్నేహితుడు వుద్దేశం గమనించినట్లున్నాడు

వుండు యిది సర్దేసిన తర్వాత అతిథి మర్యాదలు అంటూ అవన్నీ సర్దేసి. 'ఇవ్వాళ పనికుర్రాడులేడు నేనేవెళ్ళి చెప్పేస్తాను హొటలు కుర్రాడికి అంటూ వెళ్ళి పొయ్యాడు అతడటు వెళ్ళగానే-


'ఫోటో తియించుకోడానికి వచ్చామని ఎందుకు చెప్పారు?" అడిగింది సిత

మరి ఏమి చెప్పమంటావ్ నాతో మాట్లాడ్డానికి వచ్చిందని చెప్పమంటావా లేక జాలీగా అలా ఫ్రెండ్స్ అందరి దగ్గరకూ వెళ్ళాలని వచ్చామని చెప్పమంటావా?

సిత మాట్లాడలేదు

అయినా పర్వాలేదులే ఆ ఫోటొలు వాడిప్పుడు డెవలప్ చేసి ప్రింట్ వేస్తాడనుకున్నావా ఏంలేదు మనకు పిల్లలు పుట్టి పెద్దవాళ్ళయినా లేదా నేనొచ్చి దగ్గర కూర్చుంటేనే ఆ నెగిటివ్ బయటకు తీసి ప్రింటు వేసేది

సితకెందుకో అతడలా అంటూంటె వెగటుగా అన్పించింది



ఒకటి ఒకటి మూడు

ఇంతకూ ఏం మాట్లాడాలనుకున్నావో యిప్పుడైనా చెబుతావా? రామూ ఖాళీ చేసిన కుర్చీలో తను కూర్చుంటూ మరో కుర్చీ సీతకు చూపించాడు

సీతకు అసలు ఎలా మొదలు పెట్టాలో తెలియటంలేదు దానికితోడే యీ అనుకోని సంఘటనలు

ప్రసాద్ తీసుకుంటున్న చనువు

చమటలు పోస్తున్నట్లయింది ఆ అమ్మాయికి

అతడే అన్నాడు మళ్ళీ-

అసలు నేనే మీ వూరు రావాలనుకుంటున్నాను అనుకోకుండా నువ్వే వచ్చేశావు

మా వూరా! ఎందుకు?

అతడు చిన్నగా నవ్వాడు

ఏమిటా ప్రశ్న అక్కడ నువ్వు వున్నంత కాలం రావాలనే అనిపిస్తుందిగా అయినా పెళ్ళి చూపులప్పుడు అంతమంది మీ వాళ్ళూ మా వాళ్ళూ వుంటే అసలు సరిగ్గా చూడలేకపోయ్యాను

అతడు తనను మళ్ళీ మళ్ళీ చూడాలనుకున్నాడా?

ఆశ్చర్యంగా తలెత్తి అతడి కళ్ళల్లోకి చూచింది

అదే కాదులే మరో ముఖ్యమైన పనికూడా వుంది ఆ పనిపేరు మీదవచ్చి చూడచ్చునుకున్నాను అతడు నవ్వాడు

ముఖ్యమైన పనా! ఏం పని అది?

అదే కట్నం విషయం కొంచెం నొచ్చుతూ అన్నాడు

కట్నమా! అంటే వద్దని చెప్పాలనా? ఆత్రుతగా అడిగింది సీత

అంతలో ఎన్నో ఆశల తరంగాలు వువ్వెత్తున లేచాయి

వద్దా! వద్దకపోతే మా చెల్లెలు పెళ్ళి ఎలా అవుతుంది? దానిక్కాదు దాని తాలూకూ డబ్బు తొందర్లో యిచ్చేస్తే మా చెల్లెలు అత్తగారూ వాళ్ళకు యిచ్చెయ్యాలి

ఇది అందితేగానీ పెళ్ళి పన్లు మొదలెట్టడానికి లేదని వాళ్ళు కబురుమీద కబురు పెడుతున్నారు

సీత నెత్తిన పెద్ద పిడుగు పడ్డట్లయింది

ఆశల తరువును మొదలంటా నరికినట్లుంది


ఉధృతంగా లేచిన కెరటం తీరం చేరకుండానే తిరిగిపోయినట్లు, ఆశల పర్వతం మించి పాతాళంలోకి పడ్డట్టు

సీత మాట్లాడలేదు

క్షణమాగి అతడే అన్నాడు

ఏం సీతా అలా అయిపొయ్యావ్? ఒంట్లో బాగులేదా?

సీత తనను తాను నిగ్రహించుకుంది



ఏంలేదు నా ఆరోగ్యం బానేవుంది కాని మనసే బాగుండలేదు మీతో మా యింటి పరిస్థితులు చెప్పి సాయం చెయ్యమని అడుగుదామని వచ్చాను

సీత క్షణం ఆగింది

ప్రసాద్ మాట్లాడలేదు ఏమిటో చెప్పనీ అని చూస్తున్నాడు చల్లకొచ్చి ముంత దాచడం ఎందుకనిపించింది సీతకు

నా పెళ్ళికోసం యీ కట్నం డబ్బుకోసం మా వాళ్ళు తాతలనాటినుండి వున్న ఆ యిల్లు కాస్తా అమ్మేస్తున్నారు

ఆ యిల్లు కూడా పోతే గుడ్డల కొట్టులో గుమాస్తా మా అన్నయ్య, అన్నయ్య, వదినా, పిల్లలు ఎక్కడుంటారు? ఏం తింటారు?

పైగా వదిన మెళ్ళో మంగళసూత్రం తాడు కూడా అమ్మి యీ పెళ్ళికి పెడుతోంది

అందుకని ,

అందుకని?

అందుకని కట్నం తీసుకోకుండా

ప్రసాద్ రెండు నిమిషాలు ఆ అమ్మాయి మొఖంలోకి తదేకంగా చూశాడు

సీత కళ్ళు చమర్చాయి

ఒక కన్నీటి చుక్క తామరపూరేకుమీద నుండ జారి పడడానికి సిద్ధంగా వున్న మంచు బిందువులా మెరుస్తోంది కనుకొలకులలో

ప్రసాద్‌కు ఆ కన్నీటిని తుడవాలని ఆ పిల్లను తన బాహువుల్లోకి తీసుకోవాలని అనిపించింది

అయినా మనిషి పరిస్థితులకు బానిస!

నిముషం అలాగే వుండి అతగాడు

మరి మా చెల్లెలు పెళ్ళి ఎలా చెద్దామంటావ్

ఆ స్వరంలో వ్యంగ్యం లేదు

కోపం అంతకంటే లేదు!

సీత ఆశ మళ్ళీ చిగురించింది

మీరు బాంకిలో వుద్యోగం చేస్తున్నారు కదా అప్పు యివ్వరా

పక్కున నవ్వాడు ప్రసాద్

ప్రశ్నార్థకంగా చూసింది సీత

ఏంలేదు మన మధ్యతరగతి కుటుంబాల్లో అప్పుపుట్టే అవకాశం ఎక్కడన్నా వున్నదంటే యింతదాకా వినియోగించుకోకుండా వుండే వెర్రివాళ్ళుంటారా అని

అయోమయంగా చూసింది సీత

బాంకిలో అప్పు ఎప్పుడో తీసుకున్నాను ఆ డబ్బుతోనే పెళ్ళికూతురుకు చీరలు కొనాలి మంగళసూత్రం అది ఏదో చేయించాలంటే అది ముందే తీసుకున్నాను

హతాశురాలయింది సీత

రెండు నిముషాలు అలాగే మౌనంగా వుంది

ఇంక అవకాశమే లేదంటారా?

అవకాశమే వుంటే అభిమానం చంపుకుని మధ్యవర్తి ద్వారా కట్నం విషయం ప్రస్తావనే ఎందుకు తెచ్చేవాడిని నాకు తండ్రి కూడా లేడు బేరసారాలు సాగించడానికి

లేదా నింద ఆయన మీద నెట్టడానికి

వరకట్నం దురాచారమని తెలియదా దాంతో నాలాంటి మధ్య కుటుంబం వాళ్ళే అయిన మీరూ నలిగిపోతారని తెలియదా కానీ ఏం చేయను?


అమ్మి చెల్లెలు పెళ్ళి చెయ్యడానికి మీ అన్నకు ఒక యిల్లు అయినా వుంది నాకది లేదుగా

మా చెల్లెల్నిస్తున్నవాళ్ళు అతడి వుద్యోగానికని కొన్నివేలు లంచం పెట్టాల్సి వచ్చింది అప్పుచేశారు

ఆ అప్పువింటే నాకళ్ళు తిరిగిపోయినయి అంత నావల్లకాదని బ్రతిమిలాడాను

దానికితోడు పెళ్ళి ఖర్చులు కొన్ని సంప్రదాయాలు మన మధ్య తరగతి వాళు వదిలేసుకొనూలేరు ఆచరించనూలేరు

ఆంధ్రప్రదేశ్ దేవాలయాల్లో సర్వోత్తముడైన పరమాత్మునికి వేయిరూపాల నీరాజనాలు - చిత్ర విచిత్ర రూపాలు తిరుమల - ఏడుకొండల మీద వైభవోపేతంగా వెలసిల్లిన




వేంకటేశ్వర స్వామి దేవాలయం - అనతి దూరంలోనే ఆకాశగంగ, పాప వినాశనం జల పాతాలు - పురాతనమైన వరాహస్వామి ఆలయం. తిరుపతి - ఏడు కొండల క్రింద వెలసిన పట్టణ తీరమున ఎన్నో దేవాలయాలు - తిరుచానూరులో వెలసిన పద్మావతి దేవి ఆలయం, గోవింద రాజ స్వామి ఆలయం, శ్రీకాళహస్తి, నారాయణవరం, కైలాస నాధుని కొండ తిరుపతికి 144 కి మీ దూరంలో యాత్రికుల మనోల్లాసానికి మనోజ్ఞమైన పరిసరాలలో హార్సిలి కొండలు

ఈ ఆలయాల ఆధ్యాత్మిక పిలుపు ఆంధ్రప్రదేశ్ నలుమూలల ప్రతిధ్వనించుచున్నది లేపాక్షిలో పేరు పొందిన పురాతన వీరభద్ర దేవాలయం. శ్రీశైలంలో రమణీయమైన పరిసరాల్లో



మల్లికార్జున దేవాలయం చుట్టూ ఎన్నో రకాల వన్యప్రాణులతో కూడిన సాంద్రమైన చిట్టడవులు యాత్రికులకు చక్కటి విహార స్థలాలు

విశాఖపట్టణానికి దగ్గరలోని సింహాచలం కొండమీద వెలసిన వరాహ నరసింహస్వామి వారి ఆలయం కలదు ఆ చుట్టు ప్రక్కల ఎన్నో విహార స్థలాలు భద్రాచల ప్రాంతాన్ని పావనం చేసిన శ్రీరామచంద్రుని ఆలయం తుంగభద్రా నదీ తీరానకల మంత్రాలయంలో కొలువైవున్న




శ్రీ రాఘవేంద్రస్వామి సకల జనారాధ్యుడు. అనంతమైనదీ ఆధ్యాత్మిక ప్రయాణం

అసలైన ఆధ్యాత్మిక అనుభవానికి ఆంధ్రప్రదేశ్‌కురండి

ఆంధ్రప్రదేశ్ - దేవాలయాల ప్రాంగణాలకే ఒక ప్రాకారం

ఆంధ్రప్రదేశ్ పర్యాటక విభాగం
మొదటి అంతస్తు, గగన్ విహార్,
యం జి రోడ్డు, హైదరాబాద్ - 500 001
టెలిఫోన్లు 556493, 42835, 77192, 70087, 233384, 233385



Akshara H/361/APT

ఒకటి ఒకటి మూడు

అందుకె రెండుసార్లు పెళ్ళి ఖర్చు పెట్టుపోతలు రాక పోకలూ కాకుండా ఒక్కసారే పెట్టించాను 'ముహూర్తం ముందురోజు మా చెల్లెలు పెళ్ళి మర్నాడు మన పెళ్ళి

సీతకు దుఃఖం ఒక పొంగులా వచ్చింది

అది ఆవేశంగామారి మాటల ప్రవాహం దాల్చింది

వరకట్నం ఒక దురాచారమని తెలుసన్నారు ఆ దురాచారాన్ని ఎప్పుడో ప్పుడు ఎవరో ఒకరు ఆపాలిగా

అక్క పేరో చెల్లెలు పేరో చెప్పి యిది యిలా యిలా కొనసాగిపోనిచ్చే బదులు ఎవరో ఒకరు ఆపడానికి ప్రయత్నించవచ్చుగా?"

అవి మాటలుగాలేవు ఒక అర్తనాదంలా వున్నాయి

ప్రసాద్ నిశ్శబ్దంగా వున్నాడు కాస్సేపు

సితా మనం ముళ్ళ చక్రంలో ముళ్ళలాంటి వాళ్ళం ఒక ముల్లు మనల్ని పొడుస్తుంది మనం యింకో ముల్లును పొడుస్తాం అంతే

సితా దీన్ని కాదనడానికి అర్థబలం వుండాలి అంగబలం వుండాలి మనో బలం వుండాలి

ఈ ఆచారం సంప్రదాయాలను కాదనగల తెగింపూ, చొరవా వుండాలి అది నాలాంటి సామాన్యుడికి కష్టం .

అతడు ఒక్క నిముషం ఆగాడు

సితా నీ కింకొక విషయం చెప్పాలి

నిన్ను చూశాక మరొక పిల్లను కూడా చూశాం ఆ పిల్ల యింటరుదాకా చదువుకుంది కట్నం కూడా ఎక్కువిస్తామన్నారుట

అమ్మ ఆ సంబంధం చేసుకొమన్నది

కానీ నేనే వద్దన్నాను ఎందుకో తెలుసా నాకు నువ్వు నచ్చావు స కళ్ళల్లో ముగ్ధత్వం వుంది అమాయకత్వం వుంది

భర్త కష్టసుఖాలను అర్థం చేసుకోగల మంచి మనసున్నదానివని అనిపించింది

అందుకే కట్నం తక్కువయినా నిన్నే చేసుకుంటానని పట్టుబట్టాను

సితా, నాకింకా యిద్దరు పెళ్ళికావల్సిన చెల్లెళ్ళున్నారు ఒక చదువుకుంటున్న తమ్ముడున్నాడు

నాకు మంచి చీరలు కొనిపెట్టమని సొమ్ములు చేయించి పెట్టమని అడగవుకదు సితా

సిత కళ్ళల్లోకి అభ్యర్థిస్తున్నట్లు చూస్తూ ఆ అమ్మాయి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు

సిత చప్పున తన చెయ్యి లాగేసుకుంది

ఆ అమ్మాయికి భోరున ఏడవాలనిపించింది

కట్నం తక్కువైనా యిష్టపడి చేసుకుంటున్నానన్నందుకు సంతోషించాలో, పుట్టిడి ఆశతో వచ్చిన తనకు ఎలాంటి సాయం చెయ్యలేని అతడి నిస్సహాయతకు దుఃఖపడాలో తెలియని పరిస్థితిలో ఒకే కన్నీటి చుక్క కంటి నుండి రాలిపడబోతుండగా ప్రసాద్ సున్నితంగా తన వేలుతో తుడుస్తూ సితా నీకు చీరలు యివ్వలేనేమోగాని కంట తడి పెట్టే అవకాశం లేకుండా చూసుకోగలను సితా అన్నాడు

ఈ లోపల మెట్ల మీద అడుగుల చప్పుడు వినబడ్డంతో, కళ్ళు తుడుచుకో రామూ వస్తున్నాడు' అన్నాడు

రామూ వస్తూనే ఇదో కూల్ డ్రింక్స్ అన్నాడు తెచ్చిన కుర్రాడ్ని వాళ్ళకు సర్వ్ చెయ్యమని చూపిస్తూ

అదేం కూల్ డ్రింక్ ఎందుకూ? అంటే-

మీ వైవాహిక జీవితం తియ్యగా చల్లగా సాగిపోవాలని నా ఆకాంక్ష' అన్నాడు

* * * * * * * *

"సితా, అతడెలా వున్నాడే?"

ఎవరూ? ప్రసాద్‌గారా!

ఆశ్చర్యంగా అడిగింది సీత

ఛా కాదు నీకేమో అతడి ధ్యాసే పట్టుకున్నట్టుంది గారాలు పోతూ అడిగింది విశాల

మరి ఎవరి విషయం నువ్వడగడం?

ఇందాక సినిమాహాల్లో నేను పరిచయం చేసిన మధూ విషయం నేనడుగుతున్నా

అతడా అతడెలా వుంటే నాకెందుకే '


ఛీ నీ మొహం నీకేం తెలియదు వుత్త పిచ్చి మొద్దువు మనకు సంబంధం లేకపోతే అతడ్ని అంత యిదిగా నీకెందుకు పరిచయం చేస్తాను!"

సీతకు అప్పటికి విషయం అర్థమైంది

అమ్మ దొంగా చెప్పవేం ' అంటూనే విశాల చెయ్యి పట్టుకు వూపేస్తూ చెప్పు అతడేం చేస్తుంటాడే, ఎవరబ్బాయి?

చెప్పడానికేగా చూపించాను నువ్వేమో వెర్రి మొహంలా పరపురుషుడ్ని చూడను పలుకరించను అని మరి మడికట్టుకుంటే నేనేం చెయ్యను

ఇక ఏమి. చేస్తున్నాడంటే ఎం. ఏ పాసయి ప్రస్తుతానికి నన్ను ప్రేమించడం తప్ప ఏమి చెయ్యటంలేదు



ఎవరబ్బాయి అంటావా వాళ్ళ అమ్మానాన్న అబ్బాయి' కొంటిగా అన్నది విశాల

'అంటే– వుద్యోగం ఏమి లేని వాడిని పెళ్ళి చేసుకుంటావా విశాలా?"

ప్రస్తుతానికి వుద్యోగం లేక పోతేనేం నాకుద్యోగం వుందిగా యికముందు ముందు అంటావా మా నాన్న తల్చుకుంటే వుద్యోగుల్ని నియమించే వుద్యోగమే చేపట్టచ్చు

"అంటే మీ నాన్నగారితో చెప్పి ఎక్కడైనా పెద్ద వుద్యోగం యిప్పించచ్చా విశాలా? అలా అయితే మరీ మంచిదిగా."

'వుద్యోగంకాదు మధుకి బిజినెస్ చెయ్యాలని వుంది

"అయితే నాన్నగారు ఏమంటారు?'

నాన్నగారు అవునంటే యీ పెళ్ళి ఎప్పుడో అయి వుండేదిగా! ఆయన వొప్పుకోవటంలేదు

విశాల చిన్న పిల్లలు ఫిర్యాదు చేసినట్టు అన్నది మొఖం చిన్నబుచ్చుకుని

"ఎందుకని విశాలా?

విశాల మాట్లాడలేదు

"వాళ్ళు కట్నమడిగారా?

అవునన్నట్టు తలూపింది విశాల

ఎంత?

యాభైవేలు

విశాలా! వులిక్కిపడి గట్టిగానే అన్నది సీత

ఏం? అంత కంగారు పడ్డావు?'

ఏంలేదు మీరిద్దరూ ప్రేమించుకున్నామంటున్నారు అయినా కట్నం అడిగారంటేనూ

"బాగుంది ప్రేమించుకుంటే ప్రేమ తిని జీవిస్తారా కలకాలం బతుకు తెరువు కావద్దా ఏమన్నా?"

విశాల గొంతులో విన్పించిన కటుత్వం చూసి సీత క్షణకాలం మాట్లాడలేదు

'బహుశా నాన్నగారు అంతకట్నం యివ్వలేక నసుగుతూ అన్నది


ఏం ఎందుకివ్వలేరు? ఆయన కొడుకులకందరికీ లక్షరూపాయలపైనే ఖరీదుచేసే యిళ్ళు యిచ్చుకోవటంలేదా, యింకా పొలాలూ పుట్రా పంచటంలేదా

కూతురు విషయం వచ్చేటప్పటికి బీదరుపులన్నీ వస్తాయి. బొట్టుకట్టించి యింట్లో నుంచి తరిమెయ్యాలని చూస్తారు ఆడపిల్ల తమకేమి కానట్టు '

విశాల తండ్రిమీద అంత కోపంగా ఎందుకుందో, ఎందుకంత కఠినంగా మాట్లాడుతున్నదో సీత కంతుబట్టటంలేదు

నిముషంసేపు మాట్లాడలేదు సీత

విశాలే అన్నది మళ్ళీ



యాభై వేలు యిస్తే వాళ్ళ వాళ్ళు పొలం అమ్మిన యాభైవేలు యిస్తామన్నారుట అది అది పెట్టి బిజినెస్ పెట్టుకోవచ్చుగదా అంటె మా నాన్నగారు విన్పించుకోరు ఎందుకు విన్పించుకుంటారు కొడుకులకు కట్టబెట్టాలిగా అంతా '

విశాలా మరి అంత కఠినంగా మాట్లాడకే

"ఎందుకు మాట్లాడకూడదు కొడుకులు తవ్విపెట్టిందేమిటి కూతుళ్ళు తక్కువ చేసిందేమిటి?

"కొడుకంటే తలకొరివి పెట్టేవాడు '

"ఆ ఎందుకు పెట్టడూ యీ ముసలి ప్రాణం ఎప్పుడెప్పుడు పోతుందా ఎప్పుడెప్పుడు ఆస్తులు పంచుకోవచ్చునా అని ఆ ముసిలాడి ప్రాణం సొంతం హరీ అనకముందే కొరివి పట్టుకు సిద్ధంగా కూర్చుంటాడు'


తలకొరివి పెట్టడమే ఘనకార్యమైతే దారిన పొయ్యే దానయ్యా పెడ్తాడే అయిదు రూపాయలిస్తే "

'విస్సూ నీతో మాట్లాడను పో నీ మనసేం బాగున్నట్టులేదు

మనసుకేం లక్షణంగా వుంది

ఆ మనసు యింకో మనసును తోడుకూడా కోరుతున్నది ఈ పెద్దవాళ్ళే అర్థం చేసుకోకుండా దూరం చేస్తున్నారు వీళ్ళకు కొడుకులపట్ల వున్న శ్రద్ధా అబిమానం కూతుళ్ళమీద వుండదు

ధర్మపథం



మూడు విధాల మానవులు

స్వబావాన్ని బట్టి మానవులలో అనేక విదాల వారు కానవస్తారు కాని సాదారణంగా మూడు తెగల వారిని చూపడం పరిపాటి ఒక రీతిని ఉత్తములు మధ్యములు అధములు అని మూడు విధాల మనుష్యులు వేరొక విదంగా ధీరులు మద్యములు అధీరులు అని మూడు విదాలూ సుప్రసిద్ధంగా ఉన్నవి బర్తృహరి తన నీతి శతకంలో ఈ బేదాలు వివరించారు తమ పనులు విడిచిపెట్టి అయినా, ఇతరుల కార్యాలు నెరవేర్చేవారు ఉత్తములనీ తమ పనులు చేసుకుంటూ ఇతరుల పనులు కూడా చేసే వారు మద్యములనీ తమ పని కోసం యితరుల పనులు పాడు చేసేవారు అదములనీ తెలుస్తున్నది ఆ విదంగానే ధైర్యం లేనివారు; పని జరగదేమో అనే బయంతో ఏపనినీ ప్రారంబించరనీ మద్యములు పని ప్రారంబించినా మద్య ఏమైనా అడ్డంకులు కలిగితే ఆ పనిని విడిచి పెడతారనీ ధీరులు, ఏదయినా పనిని తలపెట్టి ఎన్ని ఆటంకాలు కలిగినా విడిచి పెట్టక సాదించియే తీరుతారు

పయి రీతులనే కాకుండా మరొక విదంగా కూడా మానవులను మూడు తెగలుగా వేరు చెయ్యవచ్చును అవి వారి హృదయాలను బట్టి ఏర్పడినవి అవి కులానికి గాని మతానికి గాని సంబంధించినవి కావు

మనుష్యులందరూ ఒక్క మాదిరిగా ఉండరు కొందరు ఎప్పుడూ ఒకరికి ఉపకారం చెయ్యాలనే తలుస్తారు కొందరు అపకారాన్నే చెయ్యడానికి చూస్తారు కొందరు ఇతరులను గౌరవిస్తారు. కొందరు అహంకార పూరితులై ఎవ్వరినీ లక్ష్య పెట్టరు లోకం లోని వివిధ వ్యక్తులను గమనిస్తున్న బుద్ధి మంతుడు ప్రధానమైన భేదాలను గ్రహించగలడు కొందరు తనకంటె అన్ని విధాలా అధికులై ఉంటారు కొందరు తనతో సరిసమానంగా ఉంటారు కొందరు తక్కువ స్థితిలో ఉంటారు

ఈ మూడు రకాల వారి యెడలను ప్రవర్తించ వలసిన పద్ధతులివి–

మనకంటే అధికులైన వారిని గౌరవించడం ప్రధానమైనది వారిని గౌరవిస్తే మనకూ నలుగురిలోనూ గౌరవం ఉంటుంది మనతో సమానమైన వారి పట్ల సమ బావాన్నే చూపాలి ఏవిషయం లోనూ, అహంకారంతో ఆధిక్యతను చెప్పుకోకూడదు వారితో మిక్కిలి స్నేహంగా ఉండాలి ఇక – మనకంటె తక్కువ స్థితిలో ఉన్న వారిపట్ల కరుణను చూపి వారికి చేతనైన సహాయం చెయ్యడం ఎంతో ఉచిత మైనది

మానవత్వాన్ని నిలుపుకొనుటకు అవలంబించ వలసిన పద్ధతులు ఇవి

–బులుసు వేంకట రమణయ్య

ఒకటి ఒకటి మూడు

కొడుకులంటే పున్నామ నరకం నుండి తప్పించే వాళ్ళట మా నాన్న చెప్పేవారు తల్లి తండ్రులు కొడుకులు కావాలనుకుంటారు ఎందుకంటే

పిండోదక క్రియాహేతూ నామ సంకీర్తనాయచ అని అంటే తల్లిదండ్రులకు పుత్రక్రియలు చేసి ఎండోదకాలివ్వడానికి తర్వాత ఆ యింటి పేరు నిలబెట్టడానికినట

ఆ చాల్లే ఆపు ఇంట్లో కూర్చుని కూర్చుని నీకు బాగా ముసలమ్మ కబుర్లు వచ్చినయి

అదేమిటి

కాకపోతే ఏమిటి చెప్పు

ఈ రోజుల్లో స్వర్గం నరకం మాట దేముడెరుగు అసలు దేవుడున్నాడా! అని అనుమానిస్తున్న రోజుల్లో పున్నామ నరకం ఏమిటి దాన్ని తప్పించడం ఏమిటి చాదస్తంకాక

ఇక ఎండోదకాలంటావా ఎక్కడెక్కడో దేశాల్లో వెళ్ళి వుంటున్నారు ఈ రోజుల్లో తండ్రి పొయ్యాడని కేబులుఅంది వాళ్ళు వచ్చేసరికి జరగాల్సినవన్నీ జరిగిపోతుంటే యిక ఎండోదకాల మాటేమిటి

పైగా తండ్రి మంచంలో పడుంటే పట్టెడు మెతుకులు పడెయ్యడానికి మొహ మొహాలు చూసుకుంటున్నారు నువ్వంటే నువ్వని పంచుకుంటున్నారు వీళ్ళు పొయ్యాక నీళ్ళొదులుతారని ఆశతో ఆస్తులు కట్టబెట్టడం సబబంటావా

ఇక యింటిపేరు నిలబెట్టడమంటావా చివర అక్షరాల్లో రెండు తీసుకుని టుంగ్ టంగ్ అని పేర్లు పెట్టుకోడం ఫ్యాషను అయిన రోజుల్లో యింటిపేరు నిలబెడ్తాడనడం హాస్యాస్పదం

ఆ మాటకొస్తే కూతుళ్ళ యింటిపేరు మాత్రం ఎక్కడ మారుతోంది, నేనుద్యోగం చేస్తున్నానా పెళ్ళయినా నా పేరు అక్కడ పుట్టింటి పేరుతోనే వుంటుందిగ

విశాలా నువ్వు చదువుకున్నదానివి బాగా తెలిసినదానివి నీ అంత నాకు తెలియక పోవచ్చును

కానీ మా నాన్న చెప్పిందాని ప్రకారం పున్నామ నరకం అంటే మామూలుగా అనుకునే స్వర్గం కాదు అనేవారు తండ్రి అప్పు చేసి ఆ అప్పు తీరకుండా చనిపోతే పున్నామ నరకంలో పడేస్తారనుకునేవాళ్ళు

తండ్రి అప్పులు తీర్చడం కొడుకు బాధ్యత కనుక అప్పుతీరుస్తాడు ఆ విధంగా పున్నామ నరకం నుండి రక్షించడమంటారుట

మా నాన్న అనేవాడు స్వర్గం నరకం వున్నా లేకపోయినా అప్పుతీర్చకుండా చచ్చిపోతే చచ్చిపోయాక కూడా అప్పు యిచ్చిన వాళ్ళు తిట్టుకునే దౌర్భాగ్యం నిజంగా నరకంలాంటిదే అనేవారు ఆయన

విశాల కోపంగా లేచి కూర్చుంది మంచంమీద

'సీతా ఏంటి నువ్వనేది!'

అన్న పంచుకున్న కూతురు అప్పులు తీర్చదంటావా? చాలా విసురుగా అడిగింది

నిత తొణుకూ బెణుకూ లేకుండా అన్నది

ఏమో విశాలా నీలాంటి చదువుకుని వుద్యోగం చేస్తున్న అమ్మాయిలు తీర్చడానికి అవకాశం వుంటుందేమో నాకు తెలియదు కాని నాలాంటి వాళ్ళ మాటేమిటి?

నాన్న జబ్బుకు చాలా ఖర్చుపెట్టాల్సివచ్చింది చాలా అప్పయింది, అన్నయ్య తీర్చాల్సి వచ్చింది ఉద్యోగంచేసి తీర్చాడు

అదే నేనయితే తీర్చగలిగేదాన్నా?

పెళ్ళయితే అత్తగారి తరఫు వాళ్ళు తీరుస్తారా?

భార్యకు అన్నంపెట్టడమే దండుగ అనుకునే మహానుభావులుంటారు అలాంటి భార్య పుట్టింటివారి అప్పులు తీరుస్తారా?" సీత చాలా ఆవేశంగా అన్నది

(ఇంకా ఉంది)

హరమేఖలావిష్కరణ:

మా గురువు గారు ఆయుర్వేద భూషణ శ్రీ చింతలపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, మా సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు శ్రీ నేలం సుబ్బరావుగారు ప్రసంగవశాత్తు ఎన్నో వైద్యపు చిట్కాలు చెబుతుండేవారు వాటిని నా మిత్రుడు ఆయుర్వేద శిరోమణి, ఆయుర్వేద విశారద డాక్టర్ కాశీభట్ల రామనాధదత్త ఎప్పటికప్పుడు గుర్తు వ్రాసుకొని, వృత్తిలో దిగిన తర్వాత ఆచరణలో పెట్టి అపూర్వ విజయాలు సంపాదించాడు అలాటి గోసాయి చిట్కాల గ్రంథం హరమేఖల ఇది ప్రాకృతంలో రచితమైంది దీని ప్రాకృత నామం హెరమేహలా. దీనికి రచయిత ఇచ్చిన రెండవ పేరు వి-అడ్డాణురా అకఙ- విదగ్ధానురాగకృతిః అని. వ్యాఖ్యాత పెట్టిన మరొక పేరు ప్రయోగమాల దీనిని మాహుకుడనే వైద్యకవి రచించాడు. ఇతడు దేశమంతా తిరిగి సేకరించిన యోగాల చిట్కాలను- వాదాపు మూడు వందల యాభైని ఈ గ్రంథం ద్వారా ప్రపంచానికి అందించి మహోపకారం చేశాడు. హరమేఖలా అనగానే ఏదో కావ్యం లాగ స్ఫురిస్తుంది హరుడు వైద్యానికి దేవత ఆయన రొంటో- రొంటికి కట్టు కొన్నమేఖలలో గోసాయి చిట్కాలు దాచుకొని ప్రజలకు అందజేశాడనే భావనతో కవి తన గ్రంథానికి ఈ పేరు పెట్టాడని తోస్తుంది ఇతని పేరు మాహుకుడు తండ్రి పేరు మాధవుడు. తాత పేరు కవిమండనుడు చిత్రకూటంలో ధరణివరాహరాజ్యంలోని చిత్ర కూటంలో ఈ గ్రంథాన్ని విక్రమశకం 887-క్రీస్తుశకం 820లో - రచించానని గ్రంథాంతంలో చెప్పుకొన్నాడు గ్రామ వైద్యుల నుంచి, పెద్దల నుంచి సేకరించాడేమో- ప్రాకృతంలోనే రచించాడు- తన కాలపు ప్రజలకు సహజంగా తెలుస్తుందని ఈ గ్రంథంలో మొత్తం ఐదు పరిచ్ఛేదాలున్నాయి మొదటి నాలుగు పరిచ్ఛేదాలు ప్రథమ ఖండంగాను, ఐదవ పరిచ్ఛేదం మాత్రం ద్వితీయఖండంగాను విడదీశాడు రచయిత దురదృష్ట వశాత్తు ఈ గ్రంథం ప్రథమ పరిచ్ఛేదం లభించలేదు. దొరికిన నాల్గింటిని 1938లో తిరువాన్కూరు ప్రభుత్వం లిఖిత గ్రంథ ప్రచురణ శాఖ క్యురేటర్ శ్రీ కె. సాంబశివశాస్త్రి గారు శ్రీ చిత్రోదయ మంజరి 25వ కుసుమంగా ప్రచురించారు దీనిని నేను (తిరుమల రామచంద్ర) గోపాలాచార్లు లక్ష్మీపతి మెమోరియల్ ఆయుర్వేద శాస్త్ర పరిశోధక మండలి అధ్యక్షులు ఆయుర్వేద మహోపాధ్యాయ డాక్టర్ శంకర శాస్త్రి గారి ప్రోత్సాహంతో తెలుగులోకి సరళ వ్యవహార భాషలో అనువదించి, ఆయనతో పరిష్కరింప జేశారు గ్రంథం ఇద్దరు అనువాదకుల పేర ప్రచురిత మైంది అనువాదాన్ని నేను మా గురువుగారు శ్రీ చింతలపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గారి దివ్య వాత్సల్య మూర్తికి అంకితమిచ్చాను కవి కాలానికి వేశ్యల, కుట్టినుల రాయిడి ఎక్కువగా వుండి వుంటుంది కనుక

హైదరాబాద్ నోట్‌బుక్

ద్వితీయపరిచ్ఛేదంలో కవి వేశ్యకుట్టినులను హింస పెట్టి, వారి సౌందర్యాన్ని నాశం చేసే వివిధ యోగాలు, మత్కుణ మూషికారుల నాశన యోగాలు పాములను దూరంగా పెట్టే యోగాలు చెప్పాడు తృతీయ పరిచ్ఛేదంలో వివిధ వశీకరణ, వాజీకరణాది యోగాలున్నాయి చతుర్థ పరిచ్ఛేదం కడు పెద్దది పేలు కొరుకుడు, పేలు, తల నొప్పి, వివిధ నేత్ర రోగాలు, వివిధ రోగాలు, వివిధ విషాలు, శస్త్రాఘాతాలు, స్త్రీ వ్యాధులు, ప్రసూత్యనంతర వ్యాధులు, అంగశైథిల్యం, స్తన, లింగ, వరాంగ, శ్రవణ వృద్ధి, పశువ్యాధులు మున్నగు వాటికి చికిత్స లున్నాయి పంచమ పరిచ్ఛేదం చాల విశిష్టమైంది ఇది పూర్తిగా సుగంధ ద్రవ్యాల నిర్మాణానికి సంబంధించింది ఈ సుగంధద్రవ్యాలు నేటికీ ప్రజలకు నిత్య జీవనోపయోగకరమైనవి దీనిలోని కొన్ని యోగాలను పేర్కొనడం భావ్యం - నీటికి వాసన పట్టించడం, దంతధావన చూర్ణాలు, నోటి దుర్వాసన పోయి సౌరభ్య కలిగించే వటులు, పెదవులకు పూసుకొనే లిప్‌స్టిక్కుల వంటివి, కాటుకలు, సుగంధతైలాలు, ధూపాలు, నలుగు పిండ్లు, స్నాన చూర్ణాలు, గుడ్డలు కంపు కొట్టకుండా చేసే పటవాస చూర్ణాలు- బుక్కపిండ్లు, సుగంధ ధూపాలు, ధూప వర్తులు, వాసనమైపూతలు - వివిధ ఋతువులకు అనుగుణమైనవి, రకరకాల పూవుల వాసనలు కృత్రిమంగా కలిగించే మైపూతలు- గంధాలు, కొన్ని వస్తువుల శోధన ప్రక్రియలు, చందనం, కస్తూరి , కర్పూరం, కుంకుమ పూవు అగరు, సిల్హకం మున్నగు గంధద్రవ్యాలను కృత్రిమంగా తయారు చేయడం,' లవంగాలు, ఏలకులు మున్నగు వాటిని కృత్రిమంగా తయారు చేయడం, మామిడి పళ్ళు చెడిపోకుండా నిలువ చేసే పద్ధతి , పలుపూవుల అత్తర్లు తయారు చేయడం మున్నగు అపూర్వయోగాలున్నాయి చివరన గ్రంథకర్త ఈ గ్రంథంలో వాడిన ప్రాకృత పదాలకు సంస్కృతచ్ఛాయతో నిఘంటును ఇచ్చాడు 400 పుటల ఈ అపూర్వ గ్రంథం ఆవిష్కరణ అక్టోబర్ 31వ తేదీన చిక్కడ్ పల్లిలోని కోనసీమ ద్రావిడ సంఘం హాలులో జరిగింది తెలుగు విశ్వ విద్యాలయం కులపతి డాక్టర్ తూమాటి దొణప్ప ముఖ్య అతిథిగా విచ్చేసి హరమేఖలను ఆవిష్కరించారు రాష్ట్ర ప్రభుత్వం దేశీయ వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎన్ వి హెచ్ శాస్త్రి (ఐ ఏ ఎస్) సభకు అధ్యక్షత వహించారు ప్రారంభంలో (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ మెడిసన్, హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌చార్జ్) డాక్టర్ బి రామారావు స్వాగతం పలుకుతూ, హరమేఖలను గురించి క్లుప్తంగా తెలిపారు డాక్టర్ వి వరదాచార్యులు ఆరోగ్య గీతం పాడారు పిదప ఆచార్య డాక్టర్ దొణప్ప హరమేఖలను ఆవిష్కరిస్తూ, ప్రాకృత భాషకు తెలుగుకు గల సంబంధాలపై పరిశోధన జరగాలన్నారు తెలుగు విశ్వవిద్యాలయం ఆయుర్వేదాన్ని కూడ అభివృద్ధి పరచదలచింది గనుక గోపాలాచార్లు లక్ష్మీపతి మెమోరియల్ ఆయుర్వేద శాస్త్ర పరిశోధక మండలి వంటి సంస్థల సహాయ సహకారాలు అవసర మన్నారు పిదప ప్రాచ్యలిఖిత గ్రంథాలయ, పరిశోధనాలయాల డైరెక్టర్ డాక్టర్ వి వి ఎల్ నరసింహరావు తెలుగు వెజ్జు చిత్ర పటం ఆవిష్కరించారు ఈ తెలుగు వెజ్జు చిత్రం తాళ్ళపాక తిరువేంగళనాధుడు పరమయోగి విలాసంలో చిత్రించిన 16-17 శతాబ్దాలనాటి తెలుగు వైద్యుని వర్ణనలను బట్టించి చిత్రించ బడింది డాక్టర్ నరసింహరావు చిత్రాన్ని గీచిన చిత్రకారుని కొనియాడారు తర్వాత హరమేఖలను అనువదించిన నన్ను (తిరుమల రామచంద్రను) అధ్యక్షులు శ్రీ ఎన్ వి హెచ్ శాస్త్రి, నూతన ఖద్దరు వస్త్రాలతోను, 500 రూపాయలతోను పరిశోధక మండలి పక్షాన సత్కరించారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ వేటూరి ఆనందమూర్తి శ్రీ తిరుమల రామచంద్రను గురించి ప్రసంగించారు తిరుమల రామచంద్ర కృతజ్ఞత తెలుపుతూ, ఇలాటి అపూర్వ గ్రంథాన్ని అనువదించే అవకాశం కలిగినందుకు డాక్టర్ శంకరశాస్త్రికి వన్యవాదాలు సమర్పిస్తూ, అనువదించిన తీరును వివరించారు ప్రాకృత సాహిత్యమంతా తెలుగులోకి

అక్టోబర్ 31న కోనసీమ ద్రావిడ సంఘం హాలులో జరిగిన ధన్వంతరి జయంతిలో హరమేఖల అనువాదకులు శ్రీ తిరుమల రామచంద్రను సన్మానిస్తున్న దేశీయ వైద్య శాఖ డైరెక్టరు శ్రీ ఎన్ వి హెచ్ శాస్త్రి (ఐ ఎ ఎస్)



అవీ-ఇవీ-అన్నీ

వ్యాస రచన పోటీ

టెక్కలి రోటరాక్టు క్లబ్‌వారు "ప్రపంచశాంతి-సేవా సంస్థల పాత్ర" అన్న విషయంపై రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీ నిర్వహిస్తున్నారు. పోటీలో 35 ఏండ్ల వయస్సు లోపు వారయినను పాల్గొన వచ్చును. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులుంటాయి. అయిదు అరటావులకు మించని వ్యాసాలను, కాగితాలకు ఒక ప్రక్క మాత్రం వ్రాసి 1986 డిశంబరు 5వ తేదిలోగా "రోటరాక్టు వ్యాస రచన పోటీ", ఎ. ఎస్ ఎన్. మూర్తి, ప్రెస్ రిపోర్టర్, టెక్కలి-532 201 అనే చిరునామాకి పంపాలి.

పద్మశ్రీ ఘంటసాల అకాడెమి రాష్ట్రస్థాయి తెలుగు పాటల పోటీలు

డిశెంబరు 13వ తేదిన స్థానిక పద్మశ్రీ ఘంటసాల అకాడమివారు పద్మశ్రీ ఘంటసాల 64 వ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమములో రాష్ట్రస్థాయి తెలుగు పాటల పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలలో పురుషులకు, స్త్రీలకు, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వేరువేరుగా ఉంటాయి.

ఈ పాటల పోటీలు విజయవాడ శ్రీ వెలిదండ హనుమంతరాయ గ్రంథాలయ హాలులో ఉదయం 9 గంటల నుండి నిర్వహించబడతాయి. ఔత్సాహిక గాయనీ గాయకులు వివరాలకి 'కార్యదర్శి, పద్మశ్రీ ఘంటసాల అకాడమి, చిట్టినగర్, విజయవాడ-9కు డిశంబర్ 5వ తేదిలోగా రాయవచ్చునని సంస్థ అధ్యక్షులు తెలియజేశారు.

శ్రీ ఘంటసాల స్మారక అవార్డు ఈ సంవత్సరం ప్రముఖ రేడియో గాయకులు శ్రీ మల్లిక్‌కి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. □



మొటిమల నుంచి రక్షణకు కొత్త సబ్బు 'ఎక్నిల్'

మార్క్ ఎంటర్‌ప్రైసెస్ (బొంబాయి) వారు మొటిమల నుంచి రక్షణనిచ్చే సరిక్రొత్త సబ్బు 'ఎక్నిల్'ని ఇటీవల ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, గుజరాత్‌లలో విడుదల చేశారని దత్తారామ్ అడ్వర్‌టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌వారు తెలియ జేస్తున్నారు. మామూలు స్నానపు సబ్బుగా నిత్య వాడకానికి ఉపయోగపడే 'ఎక్నిల్' ఆయుర్వేద వనమూలికలతో తయారు చేయబడినది. చర్మరోగ నిపుణునిచే తయారుచేయబడిన ఈ సబ్బు చర్మ రంధ్రములలోని జిడ్డు తొలగించి, క్రిములని నాశనంచేసి చర్మ వ్యాధులనుంచి కాపాడడమే కాక మొటిమల వలన ఏర్పడిన గుంటలని, మచ్చలని తొలగిస్తుందని, మొటిమలు ఉన్నవారు రోజుకి కనీసం మూడుసార్లు 'ఎక్నిల్'తో మొహాన్ని శుభ్రం చేసుకుంటే ఫలితం కనిపిస్తుందని వారు అంటున్నారు.

హైదరాబాద్ నోట్‌బుక్

అనువాదం కావాలని, అలాటి కృషి చేయాలని తెలుగు విశ్వవిద్యాలయం కులపతిని కోరారు. శ్రీ ఎన్. వి. హెచ్. శాస్త్రి అయుర్వేదంలో పరిశోధనావశ్య కతను గురించి ప్రసంగించిన మీదట, హరమేఖలను కంపోస్ చేసిన శ్రీ కె. ఆనంద్‌ను నూతన వస్త్రాలతో సత్కరించడం ఈ ఉత్సవం విశేషం. సంస్కృతం కంపోజుచేసేవారే అరుదైన ఈ కాలంలో ప్రాకృతాన్ని నిర్దుష్టంగా కంపోస్ చేసిన శ్రీ ఆనంద్ కౌశలాన్ని శ్రీ తిరుమల రామచంద్ర వివరించారు. పరిశోధక మండలి గౌరవ కార్యదర్శి శ్రీ వేటూరి యోగానంద ధన్యవాదాలు సమర్పించిన మీదట సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. కుమారీమణులు వేటూరి చందన, అతినికే రాయ్, నీరజాసేన్ కవుతం, ధన్వంతరి ప్రాదుర్భావం, మహిషాసురమర్దని అభినయించారు. ఆదికొంద, ఆడాదు అశంగాదు, నటనమాడినార్, అదిగో అల్లదిగో, శ్రీ వేటూరి సుందర రామమూర్తి రచించిన ఎందరు మ్రొక్కిన పాదము గీతాలను అభినయించారు. నాట్యా చార్యులు శ్రీ వి. ఎస్. రామమూర్తిని సన్మానించిన పిదప ఆవిష్కరణోత్సవం సమాప్తమైంది. ఒకటి చెప్పడం మరచాను. ప్రాచీన ఆయుర్వేదాచార్యు లందరూ మహా కవులు. అలాగే మాహుకుడు కూడ మహాకవి. తన యోగాలు వివరించేటప్పుడు పెక్కు ఉపమానాలతో పాఠకుల మనస్సును ఆకట్టు కుంటాడు.

ఉపశ్రుతి:-

ప్రచురణకర్తలు, సంస్థలవారు ముద్రాపకులకు సరిగా డబ్బిస్తారు. బ్లాకుమేకరుకు ఇస్తారు. ప్రచారానికి ఇస్తారు. ఫొటోలకు, వీడియోలకు ఎంతో ఖర్చు పెడతారు. రచయితకు - అనువాదకునికి డబ్బివ్వడానికి ఎందుకు కష్టపడ తారు అని అడిగాడు? ఒక మోసపోయిన రచయిత నన్ను. రచయిత కాని, అనువాదకుడుగాని పెట్టు బడిపెట్టేదేముంది? తల్లో వున్నది వ్రాస్తాడు. ప్రచారానికి పెడితే పుస్తకం అమ్ముడుపోతుంది - అన్నాడు నా పక్కన ఉన్న పెద్దమనిషి. మూలాధారం రచన కదా! అన్నాడు మోసపోయిన రచయిత. వెర్రివాడా, నీ రచన ఎవరిక్కావాలి? నీవు లేకపోతే మరొక పుల్లయ్యతో వ్రాయిస్తారు. నిన్నొక మనిషిని చేద్దామని నీతో వ్రాయించారు. రచన బాగోగులు ఎవరిక్కావాలి? హంగుముఖ్యం - అన్నాడా పెద్ద మనిషి. రచయిత నోరు తెరుచుకొని నిలబడి పోయాడు.

—తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667


అతివల అందానికి...
అద్భుతమైన
రూపానికి...
'గాంధిటెక్స్'
కాటన్ చీరెలు!
GANDHITEX
లేటెస్ట్ వెరైటీలు
9999, 8888,
777, 666
తరంగిణి,
రజని, రేష్మా
సీమా, సరిత
కవిత, విజయ
ఆర్గండి డోరియా
పల్లవి డోరియా
స్పెషల్
గాంధిటెక్స్
కాటన్ శారీస్
ముంగా, కోటా